RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 314, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 17 - ఫిబ్రవరి - 2026 , వెల రూ.5/-



# "హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?"

- అమరావతి పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు ఆత్మీయ స్వాగతం
- ఆర్టీజీఎస్ కేంద్రాన్ని సందర్శించి టెక్నాలజీ వినియోగంపై గేట్స్ ప్రశంసలు

అమరావతి: "హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?" అంటూ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆత్మీయంగా పలకరించారు. ఇద్దరు పాత మిత్రుల కలయికతో అమరావతి సచివాలయంలో సోమవారం సందడి వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కీలక భాగస్వామ్యంపై చర్చించేందుకు రాష్ట్ర పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు, మిగతా..2లో

## ఉండవల్లిలో అరటితోటను సందర్శించిన బిల్ గేట్స్...



- ఏపీ వ్యవసాయంలో టెక్నాలజీని చూసి ఆశ్చర్యం
- సీఎం చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్ క్షేత్రస్థాయిలో పర్యటన
- వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పరిశీలన
- టెక్నాలజీ వాడుతున్న రైతులను అభినందించిన సీఎం
- ఏఐతో రైతులకు సలహాలు అందిస్తున్నామని వెల్లడి

అమరావతి: మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ ప్రఖ్యాత వ్యాపారవేత్త బిల్ గేట్స్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన ఉండవల్లిలోని అరటి తోటను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మిగతా..2లో



## పుర పీఠం

# ఎన్నిక వాయిదా

# ఏడింట 5 కార్పొరేషన్‌లు కాంగ్రెస్ కైవసం..

- ★ రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, నల్గొండలను దక్కించుకున్న కాంగ్రెస్
- ★ కరీంనగర్‌లో బీజేపీ, కొత్తగూడెంలో సీపీఐ విజయం
- ★ జనగాం, తొర్రూర్, క్యాతనపల్లి, జహీరాబాద్ మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా

హైదరాబాద్: తెలంగాణలో ఐదు కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. బీజేపీ, సీపీఐ పార్టీలు చెరో కార్పొరేషన్‌ను దక్కించుకున్నాయి. రామగుండం,



నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, నల్గొండ కార్పొరేషన్లను కాంగ్రెస్, కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ, కొత్తగూడెం కార్పొరేషన్‌ను

# చిన్న గెలుపే అయినా మార్పునకు బలమైన సంకేతం

## కార్యకర్తల కష్టాన్ని గుర్తించేవారే సంపూర్ణ నాయకులు

- జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పవన్ కల్యాణ్
- కార్యకర్తల బీమాకు రూ.2 కోట్ల విరాళం
- జనసేన తొలి సభ్యత్వం తీసుకొని, నమోదును ప్రారంభించిన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్

అమరావతి: క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తల కష్టాన్ని గుర్తించేవారు.. పార్టీ ఉన్నతి కోసం ఉద్యమి, సాధక్, ప్రదాతలుగా మారి పనిచేసేవారే సంపూర్ణ నాయకులుగా ఎదుగుతారని జనసేన అధ్యక్షుడు,




ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆ పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తొలి సభ్యత్వం తీసుకున్నారు. కార్యకర్తల బీమా కోసం రూ. 2 కోట్ల చెక్కును పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు అందజేశారు. ఈ నెల 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఐదోవిడత క్రియాశీలక సభ్యత్వ నమోదు మొదలవుతుందని.. పిఠాపురం నియోజకవర్గంలో మాత్రం వారం మిగతా..2లో

## నల్గొండను దేశం గర్వించేలా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

నల్గొండ మేయర్, డిప్యూటీ



మేయర్లకు కోమటిరెడ్డి అభినందనలు

- తన మనసు గర్వంతో నిండిపోయిందని వ్యాఖ్య
- ఓడిపోయిన డివిజన్లలో కూడా అభివృద్ధిని కొనసాగిస్తామన్న మంత్రి

హైదరాబాద్: నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లను ఈరోజు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు తన జీవిత కల అని భావోద్వేగంతో చెప్పుకొచ్చారు. మిగతా..2లో

## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు రేవంత్ సర్కార్ సై..?



- హంగ్ వచ్చిన స్థానాలపై ఫోకస్ పెట్టాలి
- అన్ని మున్సిపాలిటీలపై హస్తం జెండా ఎగురవేయాలి

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో కీలక సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలు వడిన నేపథ్యంలో తదుపరి రాజ కీయ వ్యూహాలపై మిగతా..2లో

## పదవులపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



- పదవులు శాశ్వతం కాదన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- తనకు నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమన్న రాజగోపాల్ రెడ్డి

2లో

## తిరుమల శ్రీవారి మే నెల దర్శన కోటా..

# తేదీల వారీగా పూర్తి షెడ్యూల్ ఇదే!



- మే నెల శ్రీవారి దర్శన టికెట్ల కోటా విడుదల షెడ్యూల్
- ఫిబ్రవరి 18న ఆర్జిత సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ ప్రారంభం
- ఫిబ్రవరి 24న ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల విడుదల

2లో

## బిల్ గేట్స్‌తో మళ్లీ సమావేశం కావడంపై

# సీఎం చంద్రబాబు స్పందన

- 1997లో తొలిసారి బిల్ గేట్స్‌ను కలిశానని వెల్లడి
- అప్పుడు ఐటీ విజన్.. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంపై చర్చించామని వివరణ
- అమరావతి సచివాలయంలో నా విజన్‌ను ఆయనకు వివరించానన్న చంద్రబాబు



అమరావతి: మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ ప్రఖ్యాత దాతృత్వవేత్త బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. అమరావతిలోని సచివాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌పై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. మిగతా..2లో

# తెలంగాణలోని 7 కార్పొరేషన్‌లలో...

## మేయర్, డిప్యూటీ మేయర్‌లు వీరే

- కరీంనగర్ మేయర్‌గా కొలగాని శ్రీనివాస్, నల్గొండ మేయర్‌గా బుర్రి చైతన్య రెడ్డి
- కొత్తగూడెం మేయర్‌గా మూడ్ గణేశ్.. రెండున్నరేళ్ల పాటు పదవిలో ఉండనున్న గణేశ్
- మజ్లిస్ సహకారంతో నిజామాబాద్‌ను దక్కించుకున్న కాంగ్రెస్




హైదరాబాద్: తెలంగాణలో ఏడు కార్పొరేషన్‌లలో మేయర్, డిప్యూటీ మేయర్‌ల ఎన్నిక ప్రక్రియ ముగిసింది.

## ఈ విషయంలో నాటి సింగపూర్ ప్రధాని మాత్రమే చంద్రబాబుకు కొంత చేరువలో ఉండేవారు: బిల్ గేట్స్




2లో

- అమరావతిలో సీఎం చంద్రబాబుతో బిల్ గేట్స్ సమావేశం
- చంద్రబాబు ముందుచూపు ఉన్న నేత అంటూ గేట్స్ ప్రశంస



## 18 నుంచి యాదగిరీశుడి

# బ్రహ్మోత్సవాలు

- 24న ఎదుర్కోలు, 25న తిరుకల్యాణం, 26న రథోత్సవం..
- అన్ని అలంకార సేవల్లో పాల్గొనేందుకు రూ.20 వేల టికెట్
- 11 రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు యాదగిరీశుడి క్షేత్రంలో కొనసాగుతాయి
- 24న రాత్రి 8 నుంచి 8.45 గంటల వరకు ఆలయ తూర్పు మాడ వీధిలో శ్రీస్వామి అమ్మవార్లకు ఎదు ర్కోలు ఉత్సవం

2లో

### "గ్రేట్ వర్క్"... ఏపీ ప్రభుత్వంపై

# బిల్ గేట్స్ ప్రశంసలు

అమరావతి: గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్ ను సీఎం చంద్రబాబుతో కలిసి సందర్శించారు. ఆర్టీజీఎస్ సెంటర్‌లో ప్రభుత్వ పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని దగ్గరుండి పరిశీలించారు. డేటా లేక్, అవేర్ 2.0, వాట్సాప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం వంటి అంశాల గురించి బిల్ గేట్స్ కు చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా బిల్ గేట్స్ మాట్లాడుతూ... డేటా లేక్ ద్వారా అన్ని శాఖలను అనుసంధానం చేయడం, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను సులభతరం చేయడం చాలా బాగుందని ప్రశంసించారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్ సమాచారం సేకరించి వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్న తీరు, కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్‌డీపీ పెరుగుదలను అంచనా వేస్తున్న విధానం కూడా గేట్స్‌ను ఆకట్టుకున్నాయి. ఆర్టీజీఎస్ లోని డిస్ ప్లే వాల్స్ పై ప్రెజెంటేషన్లను ఆయన పరిశీలించారు. ప్రాపర్టీ రికార్డుల భద్రత కోసం బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి విధానాలు అమలు చేస్తున్న తీరును గేట్స్ ప్రశంసించారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు సేకరించి ప్రజలకు సలహాలు ఇస్తున్న విధానాన్ని "గ్రేట్" అని కొనియాడారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్ లో సమాచారాన్ని సేకరించి, వేగంగా నిర్ణయాలను తీసుకుంటున్నట్టు బిల్ గేట్స్ కు చంద్రబాబు తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని బిల్ గేట్స్ ప్రశ్నించగా... బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో రికార్డులను భద్రపరుస్తున్నామని, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాలతో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ఆయనకు వివరించారు. అమరావతి నిర్మాణ వివరాలను కూడా ఆసక్తిగా తెలుసుకున్న బిల్ గేట్స్ "గ్రేట్ వర్క్" అంటూ చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

### ఏం మారినా టీమిండియా

## గెలుపు మాత్రం స్థిరం: అమిత్ షా

ఢిల్లీ: టీ20 ప్రపంచకప్‌లో భాగంగా కొలంబో వేదికగా జరిగిన హైవోల్టేజ్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ 61 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. టీమిండియా అద్భుతంగా ఆడిందంటూ కితాబిచ్చారు. ఫార్మాట్లు, వేదికలు, తేదీలు మారినా పాకిస్థాన్‌పై టీమిండియా గెలుపు మాత్రం స్థిరంగా ఉంటోందని పేర్కొన్నారు. టీమిండియాకు ఆయన అభినందనలు తెలియజేశారు. పాకిస్థాన్‌పై విజయం సాధించిన టీమిండియాకు బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ శుభాకాంక్షలు తెలిపారు. పాకిస్థాన్‌పై ప్రశాంతంగా, ధైర్యంగా భారత జట్టు 61 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించిందని అన్నారు. టీ20 మ్యాచ్‌లలో పాకిస్థాన్‌పై భారత్ విజయాలు 8-1కి చేరుకోవడం గొప్ప విషయమని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా అన్నారు. భారత జట్టు కలిసికట్టుగా అద్భుతమైన ప్రదర్శన కనబరిచిందని మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ అన్నాడు. వారి ప్రదర్శన గర్వకారణమని పేర్కొన్నాడు. టీమిండియాలోని ప్రతి ఆటగాడు ప్రశాంతంగా, బలంగా తమ పాత్రను పూర్తి చేశారని ప్రశంసించారు.

## మహిళలకు మరోసారి భారీ కానుక ఇచ్చిన నితీశ్ కుమార్

బీహార్ : బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మహిళలకు శివరాత్రి కానుకను అందించారు. రాష్ట్రంలోని అర్హత కలిగిన మహిళల ఖాతాల్లో రూ.10 వేల చొప్పున నేరుగా జమ చేశారు. తమ ఖాతాల్లో డబ్బు జమ కావడంతో మహిళలు ఖుషీగా ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా ఇలాగే మహిళల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేశారు. ఆ డబ్బు ప్రభావంతో మహిళలు పెద్ద ఎత్తున ఓటు వేసి బీజేపీ-జేడీయూ కూటమికి భారీ మద్దతు తెలిపారు. ఫలితంగా ఎన్డీయే కూటమి 202 స్థానాలు కైవసం చేసుంది. నితీశ్ మరోసారి సీఎం అయ్యారు. ఇప్పుడు శివరాత్రి పండుగ సమయంలో మళ్లీ ఖాతాల్లో రూ.10 వేలు జమ కావడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మహిళల సంక్షేమం విషయంలో నితీశ్ ఎప్పుడూ ముందుంటారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## బంగారం ధర రూ.లక్ష కంటే తక్కువకు..?

ఢిల్లీ: బంగారం కొనాలంటేనే భయపడుతున్న సమయంలో.. నిపుణులు పసిడి ప్రియులకు శుభవార్త చెప్పారు. తులం గోల్డ్ రేటు లక్ష రూపాయల కంటే తక్కువకు చేరుకుంటుందని పేర్కొన్నారు. గ్లోబల్ మార్కెట్లో కూడా ఔన్సు ధర 3000 డాలర్లకు చేరుకుంటుందని వెల్లడించారు. రష్యా అమెరికాతో వ్యాపారం చేయడం ప్రారంభిస్తే ఇది సాధ్యమవుతుందని అన్నారు. 2025లో భారీగా పెరిగిన గోల్డ్ రేటు.. 2026 జనవరిలో కూడా అదే రీతిగా ముందుకు సాగింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో 10 గ్రాముల ధర రూ.1.80 లక్షల స్థాయికి చేరింది. కాగా గత వారంలో ఎంసీఎక్స్ బంగారం ధర రూ. 1.56 లక్షల (10 గ్రామ్స్) వద్ద నిలిచింది. దీన్నిబట్టి చూస్తే.. ఇప్పుడు పరిస్థితులు కొంత చక్కబడ్డాయని, బంగారం ధరలు స్వల్ప తగ్గుదలను నమోదు చేశాయని తెలుస్తోంది. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రష్యా అమెరికాతో డాలర్లలో (ఖూణ) వ్యాపారం చేయడానికి తిరిగి వస్తున్నట్లు సమాచారం. అంతే కాకుండా.. రష్యన్ అంతర్జాతీయ డాక్యుమెంట్ క్రెమ్లిన్.. అమెరికాతో ఆర్థిక భాగస్వామ్యాన్ని అన్వేషిస్తోందని సూచిస్తోంది. ఈ పరిణామంలో అత్యంత ఆసక్తికరమైన భాగం మాస్కో యుఎస్ డాలర్ ఆధారిత వాణిజ్య ఒప్పందానికి తిరిగి రావడం. ఇది రష్యాతో సహా బ్రిక్స్ దేశాల డీ-డాలరైజేషన్ ప్రయత్నాలకు పెద్ద దెబ్బ అవుతుంది.

రష్యా అంతర్జాతీయ వాణిజ్యాన్ని డాలర్లతో నిర్వహిస్తే.. డాలర్ విలువ భారీగా పెరిగే అవకాశం ఉంటుంది. ఈ సమయంలో కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలు చేయడం కొంత తగ్గిస్తాయి. ఇవన్నీ బంగారం రేటును గణనీయంగా తగ్గించడంలో దోహదపడతాయి.

భారతదేశంలో నేటి బంగారం ధరలు

ఇండియన్ మార్కెట్లో ఈ రోజు (ఫిబ్రవరి 16) బంగారం ధరలు రూ. 1000 కంటే ఎక్కువ తగ్గాయి. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లోని పసిడి ధరల్లో మార్పులు జరిగాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1.56 లక్షల వద్ద, 22 క్యారెట్స్ తులం బంగారం ధర రూ. 1.43 లక్షల వద్ద ఉన్నాయి.

# ఏడింట 5 కార్పొరేషన్‌లు కాంగ్రెస్ కైవసం..

మొదటి పేజి తరువాయి

రామగుండం, మంచిర్యాల, మహబూబ్ నగర్, నల్గొండలలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చింది. నిజామాబాద్ కార్పొరేషన్ బీజేపీకి అవకాశాలు ఉన్నప్పటికీ, మజ్లిస్ పార్టీ మద్దతుతో దీనిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్‌గా 49వ వార్డు కార్పొరేటర్ ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా మజ్లిస్ పార్టీ 54వ వార్డు కార్పొరేటర్ సల్మా తహసీన్ ఎన్నికయ్యారు.

### 11 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా

కోరం లేకపోవడం వల్ల 11 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా పడింది. జనగాం, తొర్రూరు, ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్ నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్ మున్సిపాలిటీలలో ఎన్నిక వాయిదా పడినట్లు అధికారులు ప్రకటించారు.

## చిన్న గెలుపే అయినా మార్పునకు బలమైన సంకేతం

మొదటి పేజి తరువాయి

మహాశివరాత్రి సందర్భంగా ఆ పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తొలి సభ్యత్వం తీసుకున్నారు. కార్యకర్తల బీమా కోసం రూ.2 కోట్ల చెక్కును పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు అందజేశారు. ఈ నెల 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఐదోవిడత క్రియాశీలక సభ్యత్వ నమోదు మొదలవుతుందని.. పిఠాపురం నియోజకవర్గంలో మాత్రం వారం ముందే ప్రారంభమవుతుందని పవన్ కల్యాణ్ తెలిపారు. 'తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రెండు స్థానాల్లో జనసేన అభ్యర్థులు గెలిచారు. ఇది చిన్న గెలుపే అయినా మార్పునకు బలమైన సంకేతం. ఏపీకి చెందిన పార్టీ తెలంగాణలో పోటీ చేయడమేంటని కొందరు విమర్శించినా.. జనసైనికులే వారి మాటల్ని తిప్పికొట్టారు. బాధ్యతాయుతమైన యువతను నాయకత్వం దిశగా తీసుకెళ్లడమే మా లక్ష్యం. అందులోభాగంగానే మున్సిపల్ ఎన్నికల్లో దివ్యాంగురాలైన నీత, చెప్పులు కుట్టుకునే సత్యనగేశ్, అంధుడైన కల్యాణ్ వెంకటేశ్‌కు పోటీచేసే అవకాశం లభించింది' అని వివరించారు.

ఉద్యమి.. సాధక్.. ప్రదాత: 'క్రియాశీలక సభ్యుడు, వాలంటీర్ అనే పదాలు పెద్దగా నచ్చలేదు. దృఢచిత్తంతో, కార్యసాధనలో ఎదురయ్యే ఒడుదొడుకుల్ని తట్టుకుని పట్టు వదలకుండా ముందుకు కదిలేవారిని ఉద్యమి అంటారు. ఇకనుంచి సభ్యత్వం తీసుకునే వారిని 'ఉద్యమి' అనే గౌరవప్రదమైన పేరుతో పిలుద్దాం. క్షేత్రస్థాయిలో తన పరిధిలోని సమూహంలో ప్రేరణ కలిగించి.. పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాల పట్ల ఆకర్షితుల్ని చేసి ఉద్యమిలుగా తయారుచేసే బాధ్యత తీసుకునే వారికి 'సాధక్' అనే పేరు నిర్ణయించాం' అని పవన్ కల్యాణ్ చెప్పారు. 'జనసేన అంటే అంతులేని అభిమానం, పార్టీ సిద్ధాంతాలపై విశ్వాసం, నాయకత్వంపై నమ్మకం ఉన్నా.. ఎంతోమంది తమకున్న పరిమితుల వల్ల రాజకీయాల్లోకి క్రియాశీలకంగా రాలేకపోవచ్చు. పదవి ఆశించకుండానే... పార్టీకి అండగా నిలుస్తూ, సభ్యులకు తోడ్పాటు అందిస్తారు. ఇలాంటివారికి 'ప్రదాత' అనే పేరుతో సముచిత గౌరవం, గుర్తింపు ఇస్తున్నాం' అని వివరించారు. క్రియాశీలక సభ్యత్వాన్ని ఉద్యమి మెంబర్‌షిప్‌గా ప్రకటిస్తున్నామన్నారు.

13 లక్షలకు చేరిన సభ్యత్వం: '2020 సంవత్సరంలో క్రియాశీలక సభ్యత్వం ప్రారంభించినప్పుడు 90వేలు నమోదు చేశాం. ఎన్నికలకు ముందు ఆ సంఖ్య ఆరు లక్షలకు చేరింది. ఎన్నికల తర్వాత 12.98 లక్షల సభ్యత్వాలు నమోదు చేశాం. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పడుతున్న కష్టాన్ని గుర్తించేలా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశాలు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కూటమిలో ప్రధాన భాగస్వామ్య పక్షంగా.. ప్రభుత్వ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీశ్రేణులు కృషిచేయాలి' అని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత సభ్యత్వ నమోదులో అత్యధిక సభ్యత్వాలు చేర్చినవారితో పవన్ కల్యాణ్ కొద్దిసేపు మాట్లాడారు. పేరుపేరునా పలకరిస్తూ స్వయంగా అల్పాహారం వడ్డించారు. కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పి.హరిప్రసాద్, జనసేన ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కల్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## "హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?"

మొదటి పేజి తరువాయి

బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన స్వాగతం పలికారు. సచివాలయం మొదటి బ్లాకు వద్ద చంద్రబాబును చూడగానే బిల్ గేట్స్ స్నేహపూర్వకంగా ముందుకు వచ్చి ఆయన్ను పలకరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. అంతకుముందు, గన్నవరం విమానాశ్రయం చేరుకున్న బిల్ గేట్స్‌కు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్‌లతో పాటు కృష్ణా జిల్లా కలెక్టర్, ఎస్పీ ఘనంగా స్వాగతం పలికారు. సచివాలయానికి చేరుకున్న అనంతరం చంద్రబాబు తన మంత్రివర్గ సహచరులను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు పరిచయం చేశారు.

టెక్నాలజీతో పాలనపై బిల్ గేట్స్ ప్రశంసలు

సమావేశానికి ముందు సీఎం చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్ సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించారు. పాలనలో టెక్నాలజీని వినియోగిస్తున్న తీరును చూసి ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. డేటా లేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్ వంటి వినూత్న విధానాల ద్వారా పౌర సేవలను వేగంగా అందిస్తున్న తీరును చంద్రబాబు ఆయనకు వివరించారు. ముఖ్యంగా, బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భూ రికార్డులను భద్రపరచడం, ట్యాక్స్ కలెక్షన్ ప్రక్రియ అద్భుతంగా ఉన్నాయని బిల్ గేట్స్ ప్రశంసించారు. తమ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లా కుప్పంలో నడుస్తున్న 'సంజీవని' ప్రాజెక్టు పనితీరును అడిగి తెలుసుకుని, "దట్స్ నైస్" అంటూ అభినందించారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మెరుగుపరుస్తున్నామని సీఎం చెప్పగా, "గ్రేట్" అంటూ కితాబిచ్చారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ ప్రణాళికలో 30 శాతం పచ్చదనం, జల వనరులకు కేటాయించడం బాగుందని, ఇది "గ్రేట్ వర్క్" అని కొనియాడారు.

స్వర్ణాంధ్ర విజన్ 2047.. వ్యూహాత్మక భాగస్వామ్యం

అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'స్వర్ణాంధ్ర విజన్ 2047'పై బిల్ గేట్స్‌కు ప్రజెంటేషన్ ఇచ్చారు. 1997లో తాను తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసినప్పటి నుంచి తమ మధ్య ఉన్న అనుబంధాన్ని, ఆయన సహకారంతో హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు జరిగిన విధానాన్ని గుర్తు చేసుకున్నారు. "నాడు మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ ఐటీ రంగంలో మేటిగా నిలిచింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లో సంపద సృష్టి జరగాల్సి ఉంది. బిల్ గేట్స్ సహకారంతో వ్యవసాయం, ప్రజారోగ్యం, టెక్నాలజీ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తాం" అని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. డేటా-ఏఐ సిటీగా విశాఖ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా కాకినాడ, డ్రోన్ సిటీగా ఓర్వకల్లు వంటి నగరాలను అభివృద్ధి చేసే ప్రణాళికలను వివరించారు. విద్య, వైద్య రంగాల్లో సాంకేతికతను జోడించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. బిల్ గేట్స్ పర్యటన చారిత్రాత్మకమని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని సీఎం అన్నారు.

### బిల్ గేట్స్‌తో మళ్లీ సమావేశం కావడంపై

## సీఎం చంద్రబాబు స్పందన

మొదటి పేజి తరువాయి

అమరావతిలోని సచివాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌పై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ భేటీలో పాల్గొని, రాష్ట్ర ప్రాధాన్యతా రంగాలపై బిల్ గేట్స్‌కు వివరించారు. ఈ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 1997లో తాను తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసి ఐటీ రంగానికి సంబంధించిన తన విజన్‌ను పంచుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. "1997లో నేను తొలిసారి మిస్టర్ బిల్ గేట్స్‌ను కలిశాను. అప్పుడు ఆయనకు నా ఐటీ విజన్‌ను వివరించాను. ఆ రోజు ఒక టెక్నాలజీ ఎకోసిస్టమ్‌ను నిర్మించడంపై మా మధ్య మొదలైన సంభాషణ, ఇప్పుడు ఒక విస్తృత లక్ష్యంగా రూపాంతరం చెందింది. వినూత్న ఆవిష్కరణలను ఉపయోగించి పాలనలో మార్పులు తీసుకురావడం, ప్రజల జీవితాలను పెద్ద ఎత్తున మెరుగుపరచడమే ఆ లక్ష్యం. అమరావతి సచివాలయంలో ఆయనతో మరోసారి భేటీ అయ్యాను. ఈ సందర్భంగా, నా స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను ఆయన ముందు ఉంచాను. ఈ సమావేశంలో మా మంత్రులు, కార్యదర్శులు కూడా పాలుపంచుకుని ఆయనతో సంభాషించారు. మా ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించాం. రాష్ట్ర ప్రజలకు సాధికారత కల్పించి, వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ఏయే మార్గాల్లో పనిచేయవచ్చో అన్వేషించాం. ఆనాటి మా సంభాషణ నేటి మా విస్తృత లక్ష్యాలకు పునాది వేయడం సంతోషంగా ఉంది" అని చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.

### ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు

# రేవంత్ సర్కార్ సై..?

మొదటి పేజి తరువాయి

రాజకీయ వ్యూహాలపై ముఖ్యమంత్రి మంత్రులతో సుదీర్ఘంగా చర్చించారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన రేవంత్.. హంగ్ వచ్చిన స్థానాలపై ఫోకస్ పెట్టాలని మంత్రులకు సూచించారు. మేయర్, ఛైర్మన్ ఎన్నికల నాటికి ఎక్స్ అఫిషియో ఓట్ల వినియోగం ద్వారా అన్ని మున్సిపాలిటీలపై హస్తం జెండా ఎగురవేయాలని మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. కొన్ని చోట్ల ఆశించిన ఫలితాలు రాకపోవడానికి గల కారణాలను విశ్లేషించారు. అంతేకాకుండా ఈ సమావేశంలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, రైతులకు ఇచ్చే ఆర్థిక సాయంపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం.

### స్థానిక పోరుకు సై?

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో అదే ఊపును కొనసాగించాలని సీఎం భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను తక్షణమే నిర్వహిస్తే ఎలా ఉంటుందనే అంశంపై మంత్రుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పార్టీ పట్టును మరింత బలోపేతం చేసేందుకు ఇదే సరైన సమయమని సీఎం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో రాజకీయ పరిస్థితులు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని, ఏమాత్రం ఆలస్యం చేయకుండా నోటిఫికేషన్ ఇచ్చే దిశగా అడుగులు వేయాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం.

రైతులకు తీపి కబురు

ఈ సమావేశంలో రైతు భరోసాపై మంత్రులతో రేవంత్ చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసా నిధులను ఈనెల 17న విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన నిధుల సర్దుబాటు, లబ్ధిదారుల ఎంపికపై సీఎం అధికారులకు, మంత్రులకు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత రైతులకు ఈ ఆర్థిక సాయం అందించడం ద్వారా గ్రామీణ ఓటర్లలో మరింత విశ్వాసం నింపవచ్చని ప్రభుత్వం యోచిస్తోంది.

## ఉండవల్లిలో అరటితోటను సందర్శించిన బిల్ గేట్స్...

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో ఏపీ ప్రభుత్వం వినియోగిస్తున్న ఆధునిక టెక్నాలజీని, దాని పనితీరును సీఎం చంద్రబాబు ఆయనకు వివరించారు. ఉండవల్లికి విచ్చేసిన బిల్ గేట్స్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం, వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రదర్శించి చూపించారు. అరటి తోటలో డ్రోన్ల సహాయంతో మందులు పిచికారీ చేసే విధానాన్ని బిల్ గేట్స్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, తమ రైతులు సంప్రదాయాలను గౌరవిస్తూనే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముందున్నారని, ఇది తనకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. "ఈ విషయాన్నే ఇవాళ ఉండవల్లిలో మిస్టర్ గేట్స్‌తో పంచుకున్నాం. పంటలు, మార్కెట్ ధరలు, నేల స్వభావం ఆధారంగా కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా రైతులకు కచ్చితమైన సలహాలు అందిస్తున్నాం. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని, సుస్థిర వ్యవసాయ పద్ధతులను కూడా చురుకుగా ప్రోత్సహిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు అక్కడి రైతులను అభినందించారు.

## నల్గొండను దేశం గర్వించేలా తీర్చిదిద్దడమే నా లక్ష్యం: కోమటిరెడ్డి

మొదటి పేజి తరువాయి

నూతన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు ఆయన అభినందనలు తెలిపారు. నల్గొండ తన జన్మభూమి అని కోమటిరెడ్డి అన్నారు. నల్గొండలోని ప్రతి గల్లీ తన గుండెచప్పుడు అని చెప్పారు. ఈరోజు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ప్రమాణస్వీకారం చేస్తుంటే... తన మనసు ఎంతో గర్వంతో నిండిపోయిందని అన్నారు. నల్గొండను దేశం గర్వించేలా క్లీన్ అండ్ గ్రీన్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. "రాజకీయాలకు తావు లేకుండా, మేము ఓడిపోయిన డివిజన్లలో కూడా అభివృద్ధిని కొనసాగిస్తాం. ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమం, ప్రతి వీధికి ఆధునిక వసతులు చేరేలా చూడడమే నా బాధ్యత" అని మంత్రి ప్రకటించారు. "నాటి ఫ్లోరోసిస్ వ్యతిరేక పోరాటం నుంచి నేటి స్మార్ట్ సిటీ నిర్మాణం వరకు... మీ కోమటిరెడ్డి ఎప్పుడూ మీ తోడుగానే ఉంటాడు. మనందరం కలిసి నవ నల్గొండను నిర్మిద్దాం" అని పిలుపునిచ్చారు.

### తిరుమల శ్రీవారి మే నెల దర్శన కోటా..

## తేదీల వారీగా పూర్తి షెడ్యూల్ ఇదే!

తిరుపతి: తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక ప్రకటన చేసింది. 2026 మే నెలకు సంబంధించిన వివిధ దర్శనాలు, ఆర్జిత సేవలు, గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేసేందుకు తేదీల వారీగా షెడ్యూల్‌ను ప్రకటించింది. భక్తులు ఈ తేదీలను గమనించి టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించింది.

తేదీల వారీగా కోటా విడుదల వివరాలు:

ఫిబ్రవరి 18: సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన ఎలక్ట్రానిక్ డిప్ ప్రక్రియ ఫిబ్రవరి 18న ఉదయం 10 గంటలకు మొదలవుతుంది. భక్తులు ఫిబ్రవరి 20 ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. డిప్‌లో టికెట్లు పొందిన వారు ఫిబ్రవరి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు డబ్బులు చెల్లించి, టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.

ఫిబ్రవరి 21: కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్ల కోటాను అందుబాటులోకి తేనున్నారు.

ఫిబ్రవరి 23: ఈ రోజున మూడు వేర్వేరు కోటాలను విడుదల చేయనున్నారు. ఉదయం 10 గంటలకు అంగ ప్రదక్షిణ టోకెన్లు, ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లు, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దివ్యాంగుల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

ఫిబ్రవరి 24: భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోటాను ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలలో గదుల బుకింగ్ కోటాను అందుబాటులో ఉంచుతారు.

ఫిబ్రవరి 27: ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ తెలిపింది. భక్తులు తమకు కావాల్సిన సేవలు, దర్శన టికెట్లను టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ttdevasthanams.ap.gov.in ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

### తెలంగాణలోని 7 కార్పొరేషన్‌లలో...

## మేయర్, డిప్యూటీ మేయర్‌లు వీరే

హైదరాబాద్: తెలంగాణలో ఏడు కార్పొరేషన్‌లలో మేయర్, డిప్యూటీ మేయర్‌ల ఎన్నిక ప్రక్రియ ముగిసింది. కాంగ్రెస్ పార్టీ ఐదు స్థానాలను గెలుచుకోగా, బీజేపీ కరీంనగర్ మేయర్ పదవిని కైవసం చేసుకుంది. కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ పార్టీలకు సమానంగా సీట్లు రావడంతో రెండు పార్టీలు అవగాహన కుదుర్చుకున్నాయి. మొదటి రెండున్నరేళ్లు మేయర్ పదవి సీపీఐకి, డిప్యూటీ మేయర్ పదవి కాంగ్రెస్‌కు ఇవ్వాలని నిర్ణయించాయి. కాంగ్రెస్ పార్టీ మజ్లిస్ పార్టీ సహకారంతో నిజామాబాద్ మేయర్ పదవిని దక్కించుకుంది. మొదటి నుంచి ఉత్కంఠ రేపిన కరీంనగర్ మేయర్ పదవి బీజేపీకి దక్కింది. కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ పార్టీలు 22 స్థానాల చొప్పున గెలిచాయి. ఇక్కడ బీఆర్ఎస్ 8 సీట్లు గెలుచుకుంది. సీపీఐకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బేషరతుగా మద్దతు ప్రకటించినప్పటికీ, సీపీఐ మాత్రం రొటేషన్ పద్ధతిలో మిత్రపక్షం కాంగ్రెస్ పార్టీతో నడిచేందుకు మొగ్గు చూపింది.

కార్పొరేషన్‌లలో మేయర్, డిప్యూటీ మేయర్‌లు వీరే

1. కరీంనగర్ కార్పొరేషన్ - మేయర్: కొలగాని శ్రీనివాస్ (బీజేపీ), డిప్యూటీ మేయర్: సునీల్ రావు (బీజేపీ). 2. నిజామాబాద్ కార్పొరేషన్ - మేయర్: ఉమారాణి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్మా తహసీన్ (మజ్లిస్) 3. రామగుండం కార్పొరేషన్ - మేయర్: మహంకాళి స్వామి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: పాతిపెల్లి ఎల్లయ్య (కాంగ్రెస్) 4. కొత్తగూడెం కార్పొరేషన్ - మేయర్: మూడ్ గణేశ్ (సీపీఐ), డిప్యూటీ మేయర్: సిరిపురపు లలిత కుమారి (కాంగ్రెస్) 5. నల్గొండ కార్పొరేషన్ - మేయర్: బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: మహమ్మద్ అష్రఫ్ అలీ అమర్ 6. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ - మేయర్: గుమల్ మమత (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సురేందర్ రెడ్డి (కాంగ్రెస్), 7. మంచిర్యాల కార్పొరేషన్ - మేయర్: మధుకర్ (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: రమ్య మహేశ్ (కాంగ్రెస్).

### పదవులపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

మునుగోడు: మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పదవులు శాశ్వతం కాదని, తన నియోజకవర్గం అభివృద్ధి తనకు ముఖ్యమని ఆయన అన్నారు. తనకు పదవులు ఇవ్వకపోయినా పర్వాలేదని మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తే చాలని అన్నారు. కాగా, రాజగోపాల్ రెడ్డి ఇటీవలి వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. తనకు మంత్రి పదవి ఇవ్వాలని, ఆ హామీతోనే తాను పార్టీలోకి వచ్చానని ఆయన ఇటీవల వెల్లడించారు. తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని లేదంటే ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నిస్తానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మళ్లీ అడగబోనని, కానీ తనకూ ఒకరోజు వస్తుందని, ఆ రోజు లాక్కుంటానని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి ఒక్కరే కష్టపడితే కాంగ్రెస్ అధికారంలోకి రాలేదని, పార్టీలోని వారంతా శ్రమించారని అన్నారు. అయితే, మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

## 18 నుంచి యాదగిరీశుడి బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట: ఈ నెల 18వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో భవానీ శంకర్ వెల్లడించారు. యాదగిరికొండపైన ప్రధాన కార్యా లయంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నర్సింహమూర్తి, ప్రధా నార్చకులు కాందూరి వెంకటాచార్యు లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 11 రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు యాదగిరీశుడి క్షేత్రంలో కొనసాగుతా యన్నారు. 18న ఉదయం విష్వక్సేన ఆరాధన, స్వస్తి వాచనం, రాత్రి అంకురార్పణతో ఉత్సవాలను అర్చకులు పాంచ రాత్ర ఆగ మశాస్త్రా నుసారంగా ప్రారంభిస్తారని పేర్కొన్నారు. 20న ఉద యం 9గంటలకు మత్స్యాలంకారంతో అలంకార సేవలు ప్రారంభం అవుతాయని తెలిపారు. 24న రాత్రి 8 నుంచి 8.45 గంటల వరకు ఆలయ తూర్పు మాడ వీధిలో శ్రీస్వామి అమ్మవార్లకు ఎదు ర్కోలు ఉత్సవం జరుగుతుందన్నారు. 25న రాత్రి శ్రీస్వామి అమ్మ వార్ల తిరుకల్యాణ మహోత్సవం ఆలయ ఉత్తర మాడ వీధిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 26న దివ్య విమాన రథోత్సవం రాత్రి 7.30 గంటలకు ప్రారంభమవు తుందన్నారు. 27న విష్ణు పుష్కరిణిలో చక్రతీర్థ స్నానం, 28న ఉదయం 10గంటలకు అష్టో త్తర శత ఘటాభిషేకం, రాత్రి శృంగార డోలోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని చెప్పారు. 100 మంది యజ్ఞాచార్యులు, పారాయ ణీకులు, రుత్వికులు ఉత్సవాల్లో పాల్గొంటారన్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు ఆలయ సంప్రోక్షణ నేపథ్యంలో దర్శనాలు కొంత సమయం నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. భక్త దంపతులు పాల్గొనేందుకు రూ. 20వేల రుసుము చెల్లిస్తే అన్ని సేవల్లో పాల్గొనే అవకాశంతో పాటు అంతరాలయ దర్శనం, అభిషేకం లడ్డూ, కనుమ, శ్రీస్వా మి శెల్లా ఇస్తామన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, దేవస్థానం ఆధ్వర్యంలో సంగీత, సాహిత్య కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సుమారు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో బ్రహ్మోత్సవాల నిర్వహణకు ముందుకు వెళ్తున్నామని ఈవో వెల్లడించారు.

### ప్రజల జీవితాల్లో ఆర్టీజీఎస్ మార్పు తీసుకొస్తోంది

ఉండవల్లి: మానవజీవనాన్ని మెరుగుపరిచేందుకు సేవ చేయాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. పరిపాలనలో వేగాన్ని, వ్యాపార సౌలభ్యాన్ని ఆర్టీజీఎస్ అందిస్తోందని చెప్పారు. ప్రత్యక్షంగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తోందని చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. " 1990లో బిల్ గేట్స్‌ను కలిసినప్పుడు సాంకేతికత ద్వారా పౌరసాధికారత సాధ్యమనే స్ఫూర్తి వచ్చింది. నాటి ఆలోచనలే ఇవాళ టెక్నాలజీ ఆధారిత పరిపాలనకు బాటలు వేశాయి. ఆర్టీజీఎస్ ద్వారా పలు కార్యక్రమాల ప్రదర్శన సంతోషంగా ఉంది" అని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యానికి గేట్స్ ఫౌండేషన్ చూపుతున్న నిబద్ధతకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాల బలోపేతానికి గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం సంతోషంగా ఉందన్నారు. సమగ్ర స్థిర అభివృద్ధి కోసం ఫౌండేషన్ సహకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎదురు చూస్తోందని పవన్ తెలిపారు. సీఎం చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చిన గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్‌గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సచివాలయంలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్‌ను సోమవారం సందర్శించిన సంగతి తెలిసిందే. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని ఆయన పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు.

### ఈ విషయంలో నాటి సింగపూర్ ప్రధాని మాత్రమే చంద్రబాబుకు కొంత చేరువలో ఉండేవారు: బిల్ గేట్స్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో సరికొత్త అధ్యాయానికి తెరలేచింది. రాష్ట్ర ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో నవ్యాంధ్రకు కొత్త దశ-దిశ లభిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా సాధికారత, సంపద సృష్టి లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ సోమవారం అమరావతిలో పర్యటించారు. ఈ సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. బిల్ గేట్స్ రాకను చారిత్రాత్మకమని అభివర్ణించిన సీఎం, ఈ భాగస్వామ్యం రాష్ట్ర ప్రజల సాధికారతకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. 1997లో తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటు ఆవశ్యకతను వివరించిన నాటి నుంచి తమ మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా నిలుపుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాట్లాడిన బిల్ గేట్స్, భారత డిజిటల్ విప్లవంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. తాను తొలిసారి చంద్రబాబును కలిసినప్పుడే ఆయన ఆలోచనల్లోని ముందుచూపును గ్రహించానని వెల్లడించారు. ఆ రోజుల్లో ఈ విషయంలో నాటి సింగపూర్ ప్రధాని మాత్రమే చంద్రబాబుకు కొంత సమీపంలో ఉండేవారని వ్యాఖ్యానించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా వ్యవసాయంలో ఏఐని ఈ స్థాయిలో వినియోగించడం లేదని, కానీ ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ముందుండటం గొప్ప పరిణామమని అభినందించారు.

# టీమిండియా శివతాండవం అభిమానుల సంబురాలు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: టీ20 వరల్డ్ కప్‌లో దాయాది దేశం పాకిస్తాన్‌పై భారత్ మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. కోట్లాది మంది అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన హై-వోల్టేజ్ పోరులో టీమిండియా ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ప్రదర్శన కనబర్చి పాక్‌ను 61 పరుగుల భారీ తేడాతో మట్టి కరిపించింది. ఈ విజయంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత క్రికెట్ అభిమానులు పండుగ చేసుకుంటున్నారు. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత ఓవర్లలో పాక్ ముందు 176 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. అయితే, 176 పరుగుల ఛేదనలో పాక్ బ్యాటర్లు భారత బౌలర్ల ధాటికి విలవిలలాడారు. ఆరంభం నుంచే తడబడిన పాకిస్తాన్, ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. చివరికి 18 ఓవర్లలో కేవలం 114 పరుగులకే పాక్ చిత్తు అయింది.

### అభిమానులకు 'శివరాత్రి' కానుక

ఈ అద్భుత విజయం మహా శివరాత్రి రోజే దక్కడంతో అభిమానుల ఆనందం రెట్టింపైంది. 'శివరాత్రి పర్వదినాన టీమిండియా ప్లేయర్లు మాకు వెలకట్టలేని కానుక ఇచ్చారు' అంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. మైదానంలో టీమిండియా శివతాండవం చేసిందని, దాయాదిని చిత్తుగా ఓడించి అసలైన పండుగ తెచ్చిందని సంబరాలు చేసుకుంటున్నారు. టీమ్ ఇండియా సాధించిన ఈ ఘన విజయంపై దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది. సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు సోషల్ మీడియా వేదికగా టీమిండియాను అభినందిస్తున్నారు.

# పాపం పాకిస్తాన్, గుక్క పెట్టి ఏడవడమే

హైదరాబాద్ , నేటి శుభోదయ ::: టి20 వరల్డ్ కప్ లో భాగంగా కొలంబో వేదికగా జరిగిన మ్యాచ్లో పాకిస్తాన్ జట్టుపై భారత్ అద్భుతమైన విజయాన్ని సాధించింది. బ్యాటింగ్లో అదరగొట్టింది. బౌలింగ్లో సత్తా చూపించింది. ఫీల్డింగ్లో మెరుపులు మెరిపించింది. తద్వారా అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి, సూపర్ 8 దశకు సగర్వంగా వెళ్ళింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 175 పరుగులు చేసింది. పాకిస్తాన్ జట్టు కెప్టెన్ టాస్ గెలిచి, బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ నుంచి అంతగా సహకారం లేకపోయినప్పటికీ టీమిండియా బ్యాటర్లు సత్తా చూపించారు. ఓపెనర్ అభిషేక్ శర్మ 0 పరుగులకు అవుట్ అయినప్పటికీ, మరో ఓపెన్ ఇషాన్ కిషన్ (77) అదరగొట్టాడు. 40 బంతులలో 10 ఫోర్లు, మూడు సిక్సర్లతో సత్తా చూపించాడు. సూర్య కుమార్ యాదవ్ (32), తిలక్ వర్మ(25), శివం దుబే (27) తమ స్థాయి ఆట తీరు ప్రదర్శించడంతో టీమిండియా 175 పరుగులు చేసింది. సయీం ఆయుబ్ మూడు వికెట్లు పడగొట్టాడు. 176 పరుగుల విజయ లక్ష్యంతో రంగంలోకి దిగిన పాకిస్తాన్ జట్టు ఏ దశలో కూడా విజయానికి చేరువుగా ఉన్నట్టు కనిపించలేదు. ఓపెనర్లు ఫర్హాన్ (0), ఆయుబ్ (6), కెప్టెన్ సల్మాన్ ఆఘా(4), బాబర్ అజాం(5) ఇలా కీలక ఆటగాళ్లు దారుణమైన ఆట తీరు ప్రదర్శించడంతో పాకిస్తాన్ జట్టు ఏ దశలో కూడా కోలుకోలేకపోయింది . ఈ క్రమంలో ఉస్మాన్ ఖాన్ (44), షాహిన్ అఫ్రిది (23) భారత బౌలర్లను కాస్త ప్రతిఘటించడంతో పాకిస్తాన్ 114 పరుగులు చేయగలిగింది. లేకపోతే ఆ జట్టు పరిస్థితి మరింత దారుణంగా ఉండేది. పాకిస్తాన్ జట్టులో ఏకంగా ముగ్గురు ప్లేయర్లు 0 పరుగులకు అవుట్ అయ్యారు. పిచ్ నుంచి లభిస్తున్న సహకారాన్ని భారత బౌలర్లు సద్వినియోగం చేసుకున్నారు. హార్దిక్ పాండ్యా, బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలా రెండు వికెట్లు సాధించారు. కులదీప్ యాదవ్, తిలక్ వర్మ చెరో వికెట్ అందుకున్నారు. ఈ మ్యాచ్ కంటే ముందు అనేక నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. భారత జట్టుతో ఆడబోమని పాకిస్తాన్ ప్రకటించింది. ఆ తర్వాత రకరకాల ఒత్తిళ్లు ఎదురు కావడంతో పాకిస్తాన్ జట్టు వెనక్కి తగ్గక తప్పలేదు. చివరికి భారత జట్టుతో మ్యాచ్ ఆడాల్సి వచ్చింది. మ్యాచ్ ఆడినప్పటికీ పాకిస్తాన్ జట్టుకు ఓటమి తప్పలేదు. ఈ మ్యాచ్లో పాకిస్తాన్ ఏకంగా 61 పరుగుల తేడాతో ఓటమిపాలైందంటే, ఆ జట్టు ఆట తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. గత కొన్ని సంవత్సరాలుగా ఐసీసీ నిర్వహిస్తున్న మేజర్ టోర్నీలలో మాత్రమే టీమిండియా, పాకిస్తాన్ తలపడుతున్నాయి. అయినప్పటికీ ఆ టోర్నీలలో టీమ్ ఇండియాదే పై చేయి సాగుతూ ఉండటం విశేషం.

# సూర్య సేన దుమ్మురేపింది




# మహా శివరాత్రి సందర్భంగా అన్నదానము

## 101 దీపాల ప్రతిమను శివాలయానికి విరాళము



యాడికి ఫిబ్రవరి 16 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములపాడు గ్రామంలోని శివాలయం లో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. భక్తులందరూ ఉదయము ఆకు పూజ, అభిషేకములు, మరియు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి భక్తులందరూ తమ తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.. కుల మత భేదాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొన్నారు..



### 101 దీపాల ప్రతిమ వితరణ :-

వేములపాడు గ్రామ సర్పంచ్ మైల ఓంకారమ్మ సాంబశివుడు భక్తుల సౌకర్యార్థం శివాలయానికి 101దీపాల ప్రతిమను అందజేసి కుటుంబ సభ్యులతో తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.....

# ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం

## ఈ వారం దాత స్వర్గీయ రామకుర్తి అప్పారావు లక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి మనవడు రామకుర్తి నరసింహా ఆర్థిక సహాయంతో



కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 16 నేటి శుభోదయ: జగ్గంపేట లో స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాత గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ రామకుర్తి అప్పారావు లక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి మనవడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామ్స్ కమిటీ కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహ ఆర్థిక సహాయంతో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో ధాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం మాకు అవకాశం కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని ప్రతి వారం దాతల ఆర్థిక సహాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తొందరలోనే గోకవరం రోడ్డులోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ వద్ద ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు మండల టిడిపి అధ్యక్షులుజీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, దాపర్తిసీతారామయ్య, రాయి సాయి,మల్లేపల్లి సొసైటీ చైర్మన్ దిడ్డి చిన్న శ్రీను, కాటేపల్లి భద్రం, మల్లేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు తెలగ రెడ్డి భద్రం, మల్లేపల్లి మాజీ సొసైటీ చైర్మన్ గ్రంధి నాగబాబు, కాపుగంటి బాబులు, గండేపల్లి మండల జనసేన కార్యదర్శి వెలిది చిన్నోడు, రామకుర్తి సత్యనారాయణ, బిట్ర జీవరత్నం, ఇంటి సత్యనారాయణ, పోతుల శివరామకృష్ణ, పీలమహేష్, కోడూరి రమేష్, వాన శెట్టి శ్రీను, చంద్రమౌళి వెంకట శాస్త్రి,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ ఎస్ కార్పొరేటర్ల తో సమావేశం అయిన ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి వనమా, పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా, మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ తదితర ప్రముఖులతో కలిసి కార్పోరేటర్లతో సమావేశమయ్యారు. బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ లో సోమవారం రవిచంద్ర,వెంకటేశ్వర రావు, కాంతారావు, సీతామహాలక్ష్మీలు కొత్తగా గెలిచిన కార్పోరేటర్లతో కలిసి తెలంగాణ తల్లికి పూలమాలలు వేశారు. ఆ తర్వాత ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు కాంతారావు, మాజీ ఛైర్ పర్సన్ సీతామహాలక్ష్మీలు నాయకులు,కార్పోరేటర్లతో సమావేశమై బీఆర్ఎస్ ను మరింత బలోపేతం చేసేందుకు ముందుకు సాగాలని నిర్ణయించారు.







# చైర్మెన్, వైస్ చైర్మన్ గా జూపల్లి దంపతులు ఏకగ్రీవంగా ఎన్నిక



అశ్వారావుపేట, నేటి శుభోదయ ::: అశ్వారావుపేట మున్సిపాలిటీ చైర్మెన్, వైస్ చైర్మన్ లుగా జూపల్లి దంపతులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గిరిజన నియోజక వర్గం లో తొలి మున్సిపాలిటీ గా ఏర్పడి, తొలి సారి ఎన్నికలు జరిగిన అశ్వారావుపేట మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ 22 వార్డులకు గాను 17 వార్డులను కైవసం చేసుకొన్న సంగతి పాఠకులకు విధితమే. సోమవారం మున్సిపల్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమం లో 17 మంది కౌన్సిలర్ లు 6 వార్డులో గెలుపొందిన జూపల్లి శశికళ ను మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకున్నారు. అదే విధంగా 13 వ వార్డు లో గెలుపొందిన జూపల్లి రమేష్ ను వైస్ ఛైర్మన్ గా ఎన్నుకున్నారు. ప్రజల చే ఎన్నుకోబడిన కాంగ్రెస్ 17, బి ఆర్ ఎస్ 2, బి జె పి 1, స్వతంత్ర 2, కౌన్సలర్ ల చే కమిషనర్ ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ లో తొలి చైర్మెన్, వైస్ చైర్మన్ లు గా జూపల్లి దంపతులు ఎన్నిక కావటం విశేషం. దంపతులకు ఎన్నిక కాబడిన కౌన్సిలర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అభినందనలు తెలియజేశారు.





# కాలనీ సమస్యలపై లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయి పర్యటన

## బడంగ్ పేట 119 సర్వేనంబర్ పేదలకు కేఎల్ఆర్ భరోసా

## ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడితో మిఠాయిల పంపిణీ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 16:): కాంగ్రెస్ హయాంలో పేదలకు ఇచ్చిన జాగాల్లోనే ఇందిరమ్మ ఇళ్లు సైతం కట్టించి ఇస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. కాలనీ సమస్యలు, బడంగ్ పేటలో 119 సర్వేనంబర్ లో స్థలాలు ఉన్న లబ్ధిదారులతో బస్తీబాట నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ సమస్యలు, పేదల ఇళ్లపై వచ్చిన సమస్యలను స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లారు కేఎల్ఆర్ విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతీ కాలనీలను పరిశీలించాలని స్థానిక కాంగ్రెస్ నాయకులకు కిచ్చెన్నగారు సూచించారు. నాదర్ గుల్ డివిజన్ లో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని జిహెచ్ఎంసి అధికారులను లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నాదర్ గుల్, బడంగ్ పేట, బాలాపూర్ డివిజన్ నాయకులు సహా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వినోభా నగర్‌లో శివకేశవుల దివ్య కల్యాణ మహోత్సవం

## మహాశివరాత్రి సందర్భంగా వేంకటేశ్వరాలయంలో భక్తి తరంగాలు.....



నేరేడ్ మెట్, ఫిబ్రవరి 16:**(నేటి శుభోదయ):** వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించబడింది. శివకేశవుల ఏకత్వాన్ని ప్రతిబింబించే శివపర్వతుల కల్యాణం, శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుకల్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిగింది. ప్రభాత వేళల నుంచే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శాస్త్రోక్త విధానంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం శివపర్వతుల దివ్య కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు శివకేశవుల కల్యాణ మహిమను, దాని ఆధ్యాత్మిక ప్రాధాన్యతను భక్తులకు వివరించారు. హరిహర తత్వాన్ని చాటిచెప్పే ఈ ఉత్సవం ఆలయ ప్రాంగణాన్ని భక్తి పరవశంతో నింపింది. కార్యక్రమంలో పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 500 మందికి పైగా భక్తులు కళ్యాణాన్ని దర్శించి శివకేశవుల అనుగ్రహం పొందారు. తీర్థప్రసాదాల పంపిణీతో పాటు అన్నప్రసాదాన్ని కూడా సమృద్ధిగా అందించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు చెరుకు రసం, రత్నపురి గడ్డ, పండ్లు, తీర్థప్రసాదాలు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇమ్మడి లక్ష్మీ నారాయణ చెరుకు రసం పంపిణీకి, ఇల్లెందుల సంతోష్ కజ్జూర్ పండ్లకు ఆర్థిక సహాయం అందించారు. వారి సేవలను ఆలయ వర్గాలు అభినందించాయి. శివకేశవుల కల్యాణ మహోత్సవం అనంతరం అన్నప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ ఉత్సవం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించిందని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.



# చైర్మన్ గా మునిపల్లి అంజమ్మ,వైస్ చైర్మన్ గా రేణుక చిరంజీవి

## ప్రమాణం చేయించిన ఆర్డిఓ గున్నాల రాజేందర్





సదాశివపేట ఫిబ్రవరి 16 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట పురపాలక సంఘం ఎన్నికలు ఫిబ్రవరి 13 న ముగిశాయి.సోమవారం ప్రమాణ స్వీకారానికి కౌన్సిలర్ల గా 26 మంది గెలుపొందిన అభ్యర్థులు కాంగ్రెస్ 16, బిజెపి 1, ఇండిపెండెంట్ 1పురపాలక సంఘం ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం చేశారు బిఆర్ఎస్ కు సంబంధించిన అభ్యర్థులు ఎవ్వరు ప్రమాణ స్వీకారానికి హాజరు కాలేదు మున్సిపల్ ఆర్డిఓ గున్నాల రాజేందర్ కౌన్సిలర్ ల తో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సదాశివపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా మునిపల్లి అంజమ్మ ను 23 వ వార్డు శంకర్ గౌడ్ ప్రాతిపదించిగ, బ్యాగరి అరుణ్ కుమార్ బలపరిచారు.వైస్ చైర్మన్ గా రేణుక చిరంజీవి ను మొహమ్మద్ సజ్జి ప్రాతిపదించగా, నర్సింలు బలపరిచారు.బరిలో ఎవరు లేకపోవడంతో చైర్మన్,వైస్ చైర్మన్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# ఖేడ్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ప్రమాణ స్వీకార వేడుకల్లో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ ఫిబ్రవరి 16 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్ లు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గా నగేష్ కుమార్ షేట్కార్,వైస్ చైర్ పర్సన్ గా దారం శంకర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి.సంజీవరెడ్డి సమక్షంలో అధికారికంగా జరిగింది. ఈ వేడుకల లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి ఘనమైన మెజారిటీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నారాయణఖేడ్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన,మౌలిక వసతుల అభివృద్ధి,పారిశుధ్యం, తాగునీరు,రహదారులు, విద్యుత్ వంటి అన్ని రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి సాధిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి విజయం సాధించిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.గజమాలతో అలంకరించి ఆనందోత్సాహాలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో సత్తా చాటాలి.. సిబ్బందికి ట్రాక్ సూట్స్, టీ-షర్ట్స్ అందజేత..

## క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, విజయంతో తిరిగిరావాలని క్రీడాకారులకు బెస్ట్ విషెస్ తెలిపిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్..



సంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 16 నేటి శుభోదయ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్ పోటీల్లో సంగారెడ్డి జిల్లా పోలీసులు ప్రతిభ కనబరిచి సత్తా చాటాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆకాంక్షించారు. రేపటి నుండి సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో (తేది: 16-21 ఫిబ్రవరి వరకు) జరగనున్న తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ట్రాక్ సూట్స్, టీ-షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని, సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ విజయ పతాకం ఎగురవేయాలని అన్నారు. పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించగలరని నిరూపించాలని సూచించారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి శాఖాపరమైన గుర్తింపు మరియు ప్రోత్సాహం అందిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావు, ఆర్.ఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్.ఎస్.ఐ అశోక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి అండగా సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలంలోని పోమాల్ పల్లి గ్రామ పంచాయతీకి చెందిన పారిశుధ్య కార్మికుడు బ్యాగరి జంగయ్య అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న పోమాల్ పల్లి సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి బాధిత కుటుంబాన్ని స్వయంగా సందర్శించి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.5000 నగదు అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన రవిశర్మ రూ.3000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు కలిసి జంగయ్య కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో వార్డు సభ్యులు నిదురం జంగయ్య యాదవ్, చాకలి అనిత కృష్ణ, హనుమగళ్ల రాములమ్మ బాలయ్య, దాసరి యాదమ్మ నర్సింలు, రామచంద్రయ్య, పెబ్బే చెంద్రయ్య, జంగయ్య యాదవ్, దాసరి హనుమంత్, బావండ్ల రాజు, చింతగూడెం శేఖర్, పెబ్బే సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. పారిశుధ్య సేవల్లో ఎప్పుడూ ముందుండే జంగయ్య మృతి గ్రామ ప్రజలను కలచివేసిందని తెలిపారు. కుటుంబానికి ప్రభుత్వం, గ్రామపంచాయతీ నుంచి మరింత సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

## 12వ పి. ఆర్. సి. గడువు పూర్తయినా కమిషన్ వేయకపోవడం దురదృష్టకరం

### ఐక్యవేదిక చైర్మన్ కె. ఆర్. సూర్యనారాయణ
### విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో
### త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలి

విజయవాడ, ఫిబ్రవరి 16 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): 12వ పి.ఆర్.సి గడువు పూర్తి అయ్యి 30 నెలలు దాటినా ఇప్పటి వరకు కమిషన్ వేయకపోవడం పట్ల ఐక్యవేదిక చైర్మన్ కేఆర్ సూర్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాదరపురంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఐక్య వేదిక సభ్య సంఘాల సమావేశంలో అయన పాల్గొని





మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో త్రిసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలపై నిర్ణయాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించాలని, ప్రభుత్వ బకాయిలకు ప్రత్యామ్నాయంగా భూమిని కేటాయించాలని దీని వలన అటు ప్రభుత్వానికి ఇటు ఉద్యోగులకు మంచి జరుగుతుందని సూచించారు. ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం ద్వారా గృహ నిర్మాణ కార్మికులకు పూర్తిస్థాయిలో పని దొరుకుతుందని తద్వారా అటు కార్మికులకు ఇటు ఉద్యోగస్తులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. రివైజ్డ్ పెన్షన్ డ్రాఫ్ట్ రూల్స్ 2026 ప్రధానంగా దీనిలో ఉన్నటువంటి సమస్యలను గురించి వివరంగా చర్చించారు. ఈ రూల్స్ గురించి ఉద్యోగుల ఆందోళన అర్థం చేసుకుని ప్రభుత్వం ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ప్రయోజనకరంగా ఉండేలా తాము ప్రాతినిధ్యం వహిస్తామని హామీ ఇచ్చారు. ఓ పి ఎస్ అమలుపరిచేలా ప్రభుత్వాన్ని కోరుతామని, డిఏల చెల్లింపులో పెన్షనర్లకు ఎడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ అమలు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఉపాధ్యాయులకు పనిభారం కలిగించే చర్యలను తొలగించేలా సమస్యలకు సరైన పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. పని ఒత్తిడికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు గురికాకుండా పని భారాన్ని తగ్గించాలని కోరారు. తగు మార్గదర్శకాలు ప్రభుత్వం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పని భారంతో చనిపోవడంపై సభ్య సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఐక్యవేదిక సమావేశం మార్చి రెండవ వారంలో ఏర్పాటు చేస్థామని ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చించి కార్యాచరణను ప్రకటిస్థామని సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా మార్చి 7న రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉద్యోగులతో నిర్వహించబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కరపత్రాలను ప్రతి జిల్లా నుండి వచ్చిన ప్రతినిధులకు అందజేసి విస్తృతంగా ప్రచారం చేపట్టాలని అత్యధిక సంఖ్యలో మహిళలు, మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర మహిళ విభాగ అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి కోరారు. సమర్థుడైన నాయకుని ఆధ్వర్యంలో ఈ ఐక్యవేదిక తలపెట్టిన కార్యక్రమాలకు సైనికులవలె క్రమశిక్షణతో పనిచెయ్యాలని కోరారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు అలసత్వం వహించకుండా సరైన మార్గదర్శకత్వం, రూల్స్ దానికి సంబంధించిన సరైన సమాచారంతో విద్యావంతులైన ఉద్యోగులు ప్రజాస్వామ్య పద్ధతిలో కృషి చేద్దామని తెలిపారు.



ఉద్యోగుల సమక్షంలో సీ. పీ. ఎస్. కు వ్యతిరేకంగా మార్చి 1 న విశాఖపట్నం లో చేపట్టబోయే 'సీ. పీ. ఎస్. తుఫాన్ ' పోస్టర్లను అధ్యక్షులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ బాజీ పటాన్, మాగంటి శ్రీనివాసరావు, ఏపీజీఏ ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు కేదారేశ్వర రావు, వెంకటేశ్వర రెడ్డి, కరిమి రాజేశ్వరరావు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి రామచంద్రారెడ్డి కె.వి.రమణ మహిళా నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు డి. మంజుల దేవి, రేణుక, సుధా శ్రీనివాస్, సంపూర్ణ సభ్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బస్వంఅప్ప, అందే మోహన్ కు
## అభినందనలు తెలిపిన తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలానికి చెందిన మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, షాద్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అగ్గునూరు బస్వంఅప్ప గారికి, వైస్ చైర్మన్‌గా ఎంపికైన అందే మోహన్ గారికి మరియు కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందించాలని, పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, శుభ్రత, నీటి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల సహకారంతో షాద్ నగర్‌ను అభివృద్ధి మార్గంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన పదవిదారుల నాయకత్వంలో పట్టణం మరింత పురోగతి సాధించాలని కోరుకుంటూ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

## హరహర మహాదేవ నినాదాలతో మార్మోగిన గ్రామం





కేశంపేట, నేటి శుభోదయ: చింతకుంటపల్లి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు, పెద్దలు, యువత కలిసి భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్--ప్రవళిక దంపతులు, అనేమోని మల్లేష్ యాదవ్--లక్ష్మమ్మ దంపతులు కళ్యాణాన్ని నిర్వహించి దేవదంపతుల ఆశీస్సులు పొందారు. పంతులు వీరుపక్షాయ్య వేదమంత్రాల నడుమ సంప్రదాయబద్ధంగా శివపార్వతుల కళ్యాణాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిన్నారం సంధ్య, వార్డ్ సభ్యులు కళమ్మ, మనీషా, జంగయ్య, మల్లేష్, శివ తదితరులు పాల్గొన్నారు. మాజీ ఉపసర్పంచ్ పద్మతో పాటు మాజీ వార్డ్ సభ్యులు, గ్రామ యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని మరింత భక్తిశ్రద్ధలతో నింపారు. హరహర మహాదేవ నినాదాలతో గ్రామం మార్మోగగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ వేడుక ద్వారా గ్రామస్తుల ఐక్యత, భక్తి భావం మరింత బలపడిందని పెద్దలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

## వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా గడ్డం అనన్య

### రాజకీయ చాణక్యం సఫలం
### అనుకున్నది అనుకున్నట్టు జరిగింది
### కుమార్తెకు చైర్ పర్సన్ పదవి బహుమానం
### మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు కైవసం
### తన బలాన్ని నిరూపించుకున్న గడ్డం ప్రసాద్ కుమార్



నేటి శుభోదయ వికారాబాద్ 16 ఫిబ్రవరి : వికారాబాద్ మున్సిపాలిటీలో 17వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన గడ్డం అనన్య ఏకగ్రీవంగా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నుకొన్నారు. వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడు, తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కుమార్తెగా రాజకీయ వాతావరణం లో పెరిగిన గడ్డం అనన్య, ప్రజల విశ్వాసంతో ఈ కీలక బాధ్యతలను స్వీకరించడం



స్థానిక రాజకీయాల్లో ఒక ముఖ్యమైన ఘట్టంగా భావిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంచార్జి ఎన్నికల అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ ముందుగా నూతనంగా ఎన్నికైన 34 మంది వార్డు కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పదవికి గడ్డం అనన్య ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆమెను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు. తరువాత ఎన్నికల అధికారి సుదీర్ ఆమెతో చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేయించగా సభలో హర్షధ్వానాలు మార్మోగాయి. పదవీ బాధ్యతలు స్వీకరించే ముందు తన మాతృమూర్తి స్వర్గీయ గడ్డం శైలజ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించించారు తదుపరి వైస్ చైర్మన్‌గా 10వ వార్డు కౌన్సిలర్ అర్ధ సుధాకర్ రెడ్డి ఎన్నిక కావడంతో మున్సిపల్ పాలనకు కొత్త బృందం సిద్ధమైంది. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా సమావేశానికి హాజరైన గడ్డం ప్రసాద్ కుమార్ నూతన చైర్మన్ గడ్డం అనన్యకు, వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డికి మరియు అన్ని వార్డు సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సన్నిహితులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో, సమష్టి సహకారంతో వికారాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమం ముగిసింది.

## అక్రమ డీజిల్ తరలింపు అడ్డుకున్న అధికారులు



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-: సోమవారం ఆంధ్ర ప్రాంతంలోని వేగవరంనుంచి దమ్మపేట వైపు సరైన ధ్రువపత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 600 లీటర్ల డీజిల్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మందలపల్లి క్రాస్ రోడ్ వద్ద తనిఖీలు నిర్వహించిన అధికారులు, ఒక ఎర్టిగా కారుతో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న డీజిల్, వాహనం మరియు నిందితులను తదుపరి చర్యల నిమిత్తం సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్కు అప్పగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అనుమతి లేకుండా ఇంధనాన్ని అక్రమంగా నిల్వ చేయడం లేదా తరలించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ వ్యాపారాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అండర్--19 వరల్డ్‌కప్ విజేతకు భవన్స్ ఘన సన్మానం

### భారత్‌కు కీర్తి తెచ్చిన ఆరోన్ జార్జ్ వర్గీస్‌కు విద్యార్థుల అభినందనలు...





నేరేడ్ మెట్,ఫిబ్రవరి 16: **(నేటి శుభోదయ):** భారత్ అండర్--19 జట్టు వరల్డ్‌కప్ విజయానికి కీలక పాత్ర పోషించిన యువ క్రికెటర్ ఆరోన్ జార్జ్ వర్గీస్‌ను సైనిక్‌పురిలోని భవన్స్ వివేకానంద కళాశాల ఘనంగా సన్మానించింది. బి.కాం మొదటి సంవత్సరం విద్యార్థిగా చదువుతున్న ఆరోన్ సోమవారం కళాశాలకు విచ్చేసి అధ్యాపకులు, విద్యార్థుల అభినందనలు అందుకున్నాడు. సెమీఫైనల్లో ఆఫ్ఘనిస్తాన్‌పై మోచేతి గాయం ఉన్నప్పటికీ అజేయంగా 115 పరుగులు సాధించి జట్టును రికార్డు స్థాయి 311 పరుగుల ఛేజ్ వైపు నడిపిన ఆరోన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కించుకున్నాడు. ఫైనల్లో ఇంగ్లాండ్‌పై భారత్ 100 పరుగుల తేడాతో విజయం సాధించి కప్‌ను కైవసం చేసుకుంది. ప్రిన్సిపాల్ డా. జి.ఎస్.వి.ఆర్.కె. చౌదరి మాట్లాడుతూ, అండర్--19 వరల్డ్‌కప్ గెలిచిన ఆరోన్‌పై గర్వంగా ఉందన్నారు. మరింత కృషి చేసి సీనియర్ జాతీయ జట్టులో స్థానం సంపాదించాలని ఆకాంక్షించారు. ఉపప్రిన్సిపాల్ ప్రసన్న, విభాగాధిపతులు కలిసి ఆరోన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు అతని ఆసియా కప్ ప్రదర్శనలు, దేశీయ స్థాయి విజయాలను ప్రస్తావించి అభినందించారు. యువ క్రీడాకారుడి విజయంతో కళాశాలలో ఉత్సాహ వాతావరణం నెలకొంది.



## దహన సంస్కారానికి ఆర్థిక సహాయం అందించిన
## అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి



ముదినేపల్లి, ఫిబ్రవరి 16 ( అజయ్ నారగాని - నేటి శుభోదయం) దహన సంస్కారానికి ఆర్థిక సహాయాన్ని ప్రముఖ వైద్యుడు అంబుల మనోజ్ కుమార్తె,అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవిఅందచేశారు. ముదినేపల్లి మండలం వణుదూరు శివారు కొత్తపల్లి గ్రామంలో నివసిస్తున్న మాస్టారు నందిగామ వెంకట రమణ భార్య వెంకట రమణ మరణించినారని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి,ఆమె తండ్రి మనోజ్ లకు తెలిసి రమణ మాస్టారు నిరుపేదగా జీవిస్తూ వృద్ధాప్యం చేత ప్రభుత్వం వారిచ్చే వృద్ధాప్య ఫింక్షన్ తో జీవిస్తున్నారని అన్నారు. అనారోగ్యం సమస్యతో గత కొంతకాలంగా రమణ మాస్టారు భార్య మంచంలోనే వున్నారని,ఆమె మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి, 5000వేల రూపాయలు ఆర్థిక సహాయము అందించారు. వెంకటరమణ మాస్టారుకి, వారి కుమార్తె,అల్లునకు అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తరపున, మనోజ్ తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కొండపాక రుద్రేశ్వర ఆలయంలో శివరాత్రి వేడుకలు



గజ్వేల్ నియోజకవర్గం 16 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : కొండపాక మండల కేంద్రంలోని పురాతన దేవాలయం శ్రీ రుద్రేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఆలయంలో రుద్రేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, సర్పంచ్ నవీన శ్రీనివాస్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. రుద్రేశ్వర స్వామి దేవాలయం కాకతీయుల కాలంనాటిదని, రుద్రేశ్వరస్వామీ ఎంతో మహిమాన్వితుడని తెలిపారు. శిథిలావస్థలో ఉన్నా దేవాలయాన్ని గ్రామస్తుల సహకారంతో, దాతల సహకారంతో పునర్నిర్మాణం చెప్పట్టామని, రుద్రేశ్వరస్వామి వారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమని, శివరాత్రి సందర్భంగా మూడు రోజులు విశేష పూజలు, వేడుకలు, నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నటరాజ శర్మ, ఉమేష్ మిశ్రా, ఆలయ కమిటీ చైర్మన్ అనంతుల శ్యామ్ మోహన్, కనక రాములు, బాలయ్య, ఆలయ కమిటీ సభ్యులు, రుద్రేశ్వర ట్రస్ట్ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే
## బీర్ల ఐలయ్యను కలిసిన వంగపల్లి అంజయ్య స్వామి

### మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు



గజ్వేల్ నియోజకవర్గం 16 జనవరి 2026 : నేటి శుభోదయ: యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాచారం శ్రీ గౌరీ రేణుకా వాసవి బసవ లింగేశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆదివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పురస్కరించుకొని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వంకంగా కలిసి వారికి శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అలాగే ఇటీవల కాచారం శ్రీ గౌరీ రేణుక వాసవి బసవలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ఆలయ వార్షికోత్సవ వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక మాత కళ్యాణం ప్రసాదం అందజేయడం జరిగిందని అన్నారు,

## భీంగల్ మున్సిపల్ చైర్ పర్సన్ గా
## బోదిరె నాగమణిస్వామి ప్రమాణ స్వీకరం..



నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)ఫిబ్రవరి16.: భీంగల్ పట్టణంలో నూతన చైర్మన్‌గా బోదిరే నాగమణి, వైస్ చైర్మన్‌గా సంటిలతనర్సయ్య సోమవారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోజరిగిన కార్యక్రమంలో అధికారులు, ప్రజ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ బోదిరే నాగమణి మాట్లాడుతు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజల సమస్యలను ప్రాధన్యతతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ సంటిలతనర్సయ్య కూడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సమష్టిగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ విశ్వనాథ ఆలయంలో కూచిపూడి నృత్య కళా వైభవం

### శిష్య బృందంతో మెప్పించిన గురువు కల్పన



మంచిర్యాల ఫిబ్రవరి 16, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో : మంచిర్యాల పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల శ్రీ విశ్వనాథ ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ నందిని నృత్యాలయం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన ఘనంగా జరిగింది. ఫౌండర్ మరియు గురువు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత, అన్నం కల్పన తన శిష్య బృందంతో శివతాండవం, భక్తి భావాలను ప్రతిబింబించే నృత్య రూపకాలను అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఈవో, అర్చకులు సమన్వయంతో నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తిలకించారు.



నృత్య ప్రదర్శన అనంతరం కళాకారుల ప్రతిభను గుర్తించి వారికి అవార్డులు ప్రదానం చేయగా, గురువు కల్పనను ఘనంగా సన్మానించి సత్కరించారు. ప్రతి మహాశివరాత్రికి శ్రీ నందిని నృత్యాలయం శివభక్తితో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కూచిపూడి నృత్య వైభవం మహాశివరాత్రి వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చిందని భక్తులు, కళాభిమానులు ప్రశంసలు కురిపించారు.

# వైరా మున్సిపల్ చైర్ పర్సన్ గా లయన్ డాక్టర్ కాపా చంద్రకళ

## కలిసి వచ్చిన సామాజిక వర్గశీ అందరికీ రుణపడి ఉంటా వైరా మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తా నూతన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపల్ చైర్ పర్సన్ గా డాక్టర్ కాపా చంద్రకళ ఉత్కంఠ భరితమైన రీతిలో ఎన్నికయ్యారు. తొలుత బొర్రా రాజశేఖర్ సతీమణి ఈ పదవికి అన్ని రకాలుగా ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. చివరికి డాక్టర్ కాపా చంద్రకళకే వైరా మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు అన్ని విధాలుగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని నన్ను అధిష్టానం చైర్పర్సన్ గా ఎంపిక చేయటం నా జీవితంలో మర్చిపోలేని సంఘటనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వైరా మునిసిపాలిటీని అన్ని రంగాల అభివృద్ధి చేసి చూపిస్తానని, అవినీతి రహిత పరిపాలన అందించటమే నా ముఖ్య ఉద్దేశమని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. వివరాల్లోకి వెళితే ... వైరా మున్సిపల్ చైర్పర్సన్ పదవి ఎవరిని వరిస్తుందో అనే విషయంపై సర్వత్రా చర్చ జరిగింది. చైర్మన్ పీఠం జనరల్ మహిళకు కేటాయించడంతో ముగ్గురు పేర్లు తెరపై నిలిచాయి. అందులో ముఖ్యంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంపుడి రోశయ్య కోడలు రాంపుడి రాజ్యలక్ష్మి పేరు ప్రతిపాదనలో ఉన్నట్లు కూడా వార్తలు వినిపించాయి . 15వ వార్డులో బరిలో నిలిచిన ఆమె కొద్ది ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి పొందారు. మరో ఇద్దరు ప్రముఖ వైద్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ కాపా చంద్రకళ, మరొకరు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ ప్రస్తుత వైరా సొసైటీ అధ్యక్షులు బొర్రా రాజశేఖర్ సతీమణి బొర్రా ఉమాదేవి



పేర్లు ప్రస్తుతం హాట్ టాపిక్ గా నిలుస్తున్నాయి. వీరిద్దరిలో అదృష్టవంతులు ఎవరా అనే విషయంపై ఉత్కంఠ తిరదీశారు. అయితే వైరా మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక పై అధిష్టానం ఒక ఖచ్చితమైన ప్రమాణాలను పాటిస్తూ ఆ ప్రామాణాలకు అనుగుణంగా ఉన్న వ్యక్తికి, కాపా చంద్రకళను చైర్మన్ పదవికి ఎంపిక చేశారు.సామాజిక వర్గం,రాజకీయనేపథ్యం,సామాజిక సేవ, తదితర అంశాలను అధిష్టానం పరిగణలోకి తీసుకొని పరిశీలించిన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు వైరాకు చెందిన స్థానికులైన వ్యక్తులకు సామాజిక అంశాలను బేరీజు చేసుకుని పదవులకు ఎంపిక చేసింది. వైరాకు చెందిన బీసీ గౌడ సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ ను, అదేవిధంగా రాష్ట్ర హస్త కళల చైర్మన్ గా నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, అంతే కాకుండా వైరా సొసైటీ అధ్యక్షులు బొర్రా రాజశేఖర్ గౌడ్ ను అధిష్టానం నియమించింది. ప్రస్తుతం సామాజిక వర్గానికి సంబంధించి ఓసి కమ్మ సామాజిక వర్గానికి అవకాశం కల్పించింది. సమ న్యాయం ప్రాతిపదికన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ప్రస్తుతం అదే సామాజిక వర్గానికి చెందిన వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో పోటీ చేసి 286 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ కాపా కు అధిష్టానం చైర్మన్ పదవికి నియమించింది. డాక్టర్ కాపా మురళీకృష్ణ కుటుంబం పుట్టు కాంగ్రెస్ గా ఉండటం, కాపా మురళీకృష్ణ పెద్దనాన్న కాపా అప్పయ్య కరుడుగట్టిన కాంగ్రెస్ వాది గా,క్రియాశీల రాజకీయాల్లో ఉంటూ వైరా మండల పరిధిలోని స్టేజి పినపాక లో కొంతకాలం, అనంతరం తల్లాడ మండలంలో గొల్లగూడెం గ్రామంలో పరిసర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో ఆయనది క్రియాశీలక పాత్ర. కాపా అప్పయ్య తమ్ముడు మండలంలో అందరికీ సుపరిచితుడు కాపా రామారావు తనయుడు కాపా మురళీకృష్ణ, అన్నయ్య ఐనా కాపా సుధాకర్ ప్రస్తుతం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. అంతేకాక ఆయన వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా కూడా పనిచేస్తున్నారు. ఆయన కూడా తండ్రి బాటలో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. తొలినాటి నుండి కాపా కుటుంబం కాంగ్రెస్ కుటుంబంగా పేరొందింది. అంతే కాకుండా డాక్టర్ కాపా మురళీకృష్ణ మేనమామ శుభోదయం ఉదార విద్యాసంస్థ అధినేత పూనాటి అప్పారావు ఎంతోమంది విద్యార్థులకు అపన్న హస్తంగా నిలుస్తూ ఉన్నత చదువులకు ఆర్థికంగా చేయూతనందిస్తూ సంఘసంస్కర్తగా పేరుందిన ఆయనకు తన క్లాస్మేట్ అయిన ప్రస్తుత నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి కి ఆయనకు అత్యంత విడదీయరాని స్నేహ సంబంధాలు ఉన్నాయి. డాక్టర్ మురళీకృష్ణ కు చెందిన తల్లిదండ్రుల ఇరువురు కుటుంబీకులు కాంగ్రెస్ పార్టీలో క్రియా శీలకంగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా డాక్టర్ కాపా మురళీకృష్ణ 2007 సంవత్సరం నుండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెంబర్ స్థాయి నుండి ఆయన సేవానిరతితో సేవ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ సామాజిక సేవలో తోటి వారికి సేవ చేసే విషయంలోచేతికి వెముక లేని చందంగాఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ లయన్స్ క్లబ్ లో అత్యున్నత అత్యుత్తమైన స్థానం గవర్నర్ గా ఎన్నికయ్యారు. మూడు జిల్లాల్లో గవర్నరుగా ఉత్తమ సేవలందించారు. ఖమ్మం నల్లగొండ జిల్లాలో అనేక పర్మినెంట్ ప్రాజెక్టులు ఆరు కోట్ల రూపాయలతో నిర్మించారు. విద్యా ఆరోగ్య సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు తలలో నాలుక గా మెలుగుతూ సామాజిక సేవ తత్పురుడిగా ఖ్యాతి గణించారు. ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తూ ఎన్నోవేల మంది పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కంటిచూపులు ప్రసాదిస్తూ వారి కళ్ళల్లో కాంతి కిరణాలు నింపడంలో ఆయన విశేష పాత్ర పోషించారు.

### భర్త ఆశయంతో జత కలసి, సామాజిక సేవలో తాను సైతం

డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి ప్రస్తుతం ఆరో వార్డు కౌన్సిలర్ గా గెలుపొందారు. డాక్టర్ కాపా చంద్రకళ పేద కుటుంబంలో జన్మించి పేద ప్రజలకు సేవ చేయాలనే మహా సంకల్పంతో. ప్రతిభావంతురాలిగా డాక్టర్ విద్యను అభ్యసించి కష్టపడి చదివి డాక్టర్ వృత్తిలో స్థిరపడ్డారు. స్త్రీల విభాగంలో వైరా పరిసర ప్రాంతంలో మొట్టమొదటి ఎండి గా పేరుందారు. 2006 లో ఇరువురు డాక్టర్ దంపతులు మురళీకృష్ణ హాస్పిటల్ పేరుతో హాస్పటల్ స్థాపించి నాటినుండి 18 వేల పైన కాన్పులు చేసిన ఏకైక మహిళ స్త్రీల ప్రసూతి నిపుణురాలుగా డాక్టర్ కాపా చంద్రకళ అనిరోచనీయమైన పేరు ప్రఖ్యాతులు ప్రజల నుంచి సొంతం చేసుకున్నారు. భర్త డాక్టర్ కాపా మురళీకృష్ణ చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు, ప్రజాసేవ తో తాను కూడా భర్త ఆశయంతో జత కలిసి వైద్య వృత్తి తో పాటు ప్రజాసేవ చేసుకునేందుకు రాజకీయ ఆరం గ్రేటం చేసి భర్త అడుగుజాడలో నడుస్తూ సేవ చేసుకునే మహాభాగ్యం కోసం ఎదురుచూస్తున్నారు.



సామాజిక వర్గం, సామాజిక సేవ తదితర అంశాలను అధిష్టానం ప్రామాణికంగా తీసుకుంది. డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ కాపా చంద్రకళ వైరా మున్సిపల్ చైర్మన్ గా అవకాశం వచ్చింది . సీల్డ్ కవర్లో కూడా ఆమె పేరు అధిష్టానం సమన్యాయం ప్రాతిపదికన నిర్ణయం తీసుకుంది. నిరంతరం ప్రజాసేవలో సామాజిక సేవ కార్యక్రమాల్లో అవిశ్రాతంగా పాల్గొంటూ సమాజాభివృద్ధిలో పేద బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు నిత్య అందిస్తూ కపటం లేని మనసుతో, నిస్వార్థంగా పనిచేస్తున్న డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ కాపా చంద్రకళ చైర్మన్ గా ఆమెకు అవకాశం ఇస్తే వైరా మున్సిపాలిటీ మెరుగ్గా అభివృద్ధి చెందుతుందని, అవినీతి లేని మున్సిపాలిటీ అభివృద్ధి కోసం డాక్టర్ కే అవకాశం ఇవ్వాలంటూ వైరా స్థానికుల నుంచి పెద్ద ఎత్తున, వారికి మద్దతు వ్యక్తం చేశారు. ఆ క్రమంలోనే చైర్మన్ పదవి ఆమెను స్వాగతించింది.

## మానవత్వం చాటుకున్న మిత్రులు, మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



గజ్వేల్ నియోజకవర్గం 16 జనవరి 2026 : నేటి శుభోదయ సిద్దిపేట జిల్లా : గజ్వేల్ మండలం అక్కారం గ్రామానికి చెందిన వెంకటాయపల్లి నవీన్ ఆకాల మరణం చెందాడు, విషయం తెలుసుకున్న తోటి హమాలి మిత్రులు ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి మేమున్నామంటూ తోటి మిత్రులు అండగా నిలిచి తమ ఉదారతను చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే శనివారం రాత్రి నవీన్ అకాల మరణం చెందడంతో అతని కుటుంబం ఆర్థికంగా దిక్కుతోచని స్థితిలో పడింది, విషయం తెలుసుకున్నా నవీన్ తోటి హమాలి కార్మిక మిత్రులు అందరూ కలిసి తమ వంతుగా విరాళాలు సేకరించి, మొత్తం 13,000 రూపాయలను నగదుగా ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ తమ స్నేహితుడిని కోల్పోవడం పూడ్చలేని లోటని, అతని కుటుంబానికి భవిష్యత్తులోనూ తమవంతు సహకారం అందిస్తామని, కష్టకాలంలో ఆదుకోవడానికి ముందుకు వచ్చిన మిత్రులపై గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడిగే కనకయ్య, చంద్రం, యాదగిరి, రాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## "చంద్రయ్య, సుశీలమ్మ" గార్ల మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన సబితా ఇంద్రారెడ్డి..



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 16:): మహేశ్వరం మండలం పరిదిలోని సిరిగిరి పురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు సబ్యులు బండ నరసింహ తండ్రి "కీర్తిశేషులు" బండ చంద్రయ్య మరియు గంగారం గ్రామ వాస్తవ్యురాలు "కీర్తిశేషులు" కల్వకోలు సుశీల గార్ల మరణ వార్త తెలుసుకున్న డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి సిరిగిరి పురం మరియు గంగారం గ్రామాలు చేరుకొని "చంద్రయ్య, సుశీలమ్మ" గార్ల పార్థివదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..అలాగే ఇటీవల మరణించిన సిరిగిరి పురం గ్రామ వాసి "కీర్తిశేషులు" కాసుల యాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శీను మరియు ఉప సర్పంచ్ నాగరాణి మహేష్ మరియు వార్డు సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు..



## దళిత యువకులపై దాడి చేసిన పోలీసులపై ఫిర్యాదు..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);: మట్టి మాఫియాకు అండగా నిలిచి దళిత యువకులపై దాడి చేసిన పోలీసులపై బాధితులు సోమవారం కోరుకొండ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హైకోర్ట్ న్యాయవాది బర్రె ఆనందకుమార్ బాధితులతో కలిసి మాట్లాడారు. కోరుకొండ మండలం నరసాపురం గ్రామం నుంచి జంబుపట్నం గ్రామం మీదుగా మట్టి తవ్వకాలు చేసిన లోడు లారీలు వందల సంఖ్యలో పగలు రాత్రి తేడా లేకుండా మితిమీరిన వేగంతో తిరుగుతుండడంతో గ్రామ యువకులు శనివారం రాత్రి లారీలను అడ్డుకున్నారని తెలిపారు. ఈ విషయంపై గతంలో అనేకసార్లు ఆ యొక్క లారీలను ఆపి తక్కువ వేగంతో వెళ్లవలసిందిగా గ్రామస్తులు హెచ్చరించారని, ఐనా వారిలో మార్పు రాకపోవడంతో లారీలను పండా రాధాకృష్ణ, బయ్యే రాజీవ్, నాంబత్తుల రాజేష్, మోతా చందు తదితరులు అడ్డుకున్నారని తెలిపారు. వెళుతున్న లారీని ఆపి, లోడు లారీ ను ఇంత వేగంగా గ్రామాల మధ్యలోంచి తీసుకువెళ్తే యాక్సిడెంట్లు జరిగి, ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తుందని లారీని ఆపడంతో లారీ డ్రైవర్ ఎవరికో ఫోన్ చేసి విషయాన్ని తెలియజేశాదని అన్నారు. వెంటనే మోటర్ సైకిల్ పై ఒక వ్యక్తి ( ప్రకాష్ రెడ్డి) వచ్చి డ్రైవర్ తో మాట్లాడుతున్న పండా రాధాకృష్ణను తల పైన చెవి భాగం పైన విపరీతంగా, ఆగకుండా పిడి గుద్దులు గుద్దుతూ చంపే ప్రయత్నం చేశాడని పిర్యాదు చేసారు. అడ్డుపడడంతో వారి పైన కూడా లారీ డ్రైవర్ మరియు ప్రకాష్ లు విచక్షణారహితంగా దాడి చేస్తుండడంతో యువకులు ప్రాణ రక్షణ కోసం వారిపై తిరగబడ్డారనీ పేర్కొన్నారు. ఆ గలాటాలో ప్రకాష్ తలకి కూడా గాయం జరిగిందని, ఆ తర్వాత కానిస్టేబుల్ ని కొడతారా అంటూ ప్రకాష్ అరవడంతో, అతను కానిస్టేబుల్ అని మాకు అప్పుడే తెలిసిందని అన్నారు. పోలీసు బట్టలు లేకుండా మామూలు దుస్తులతో రావడం వల్ల, అక్రమ మట్టి తవ్వకాలు చేసే వ్యక్తులు తమపై దాడి చేసి చంపడానికి వచ్చిన వ్యక్తి అని మేము అప్పటివరకు భావించామని తెలిపారు. పోలీసులు, లారీ డ్రైవర్, అక్రమ మట్టి మాఫియా వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## నిజామాబాద్‌లో సెంచరీ మ్యాట్రెస్సెస్ అండ్ సోఫాస్ కొత్త ఎక్స్‌పీరియన్స్ స్టోర్ ప్రారంభం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 16 నేటి శుభోదయ : దక్షిణ భారతదేశంలో తన ఉనికిని మరింత బలోపేతం చేస్తూ,మూడు దశాబ్దాల చరిత్ర కలిగిన ప్రముఖ స్లీప్ స్పెషలిస్ట్ బ్రాండ్ సెంచరీ మ్యాట్రెస్సెస్ అండ్ సోఫాస్ నిజామాబాద్‌లోని వినాయక నగర్‌లో తన కొత్త ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను ఘనంగా ప్రారంభించింది.తెలంగాణ వ్యాప్తంగా తన రిటైల్ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరించాలనే లక్ష్యంలో భాగంగా ఈ స్టోర్‌ను ఏర్పాటు చేశారు.ఈ కొత్త స్టోర్ ద్వారా నిజామాబాద్‌లోని వినియోగదారులకు అత్యాధునికమైన నిద్ర,సౌకర్యవంతమైన సోఫా పరిష్కారాలు మరింత చేరువయ్యాయి.గ్రాండ్ లాంచ్ వేడుకల్లో భాగంగా ఈ ప్రారంభోత్సవ సమయంలో వినియోగదారులు మ్యాట్రెస్ కొనుగోలుపై 20 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు.వీటితో పాటు అర్హత కలిగిన కొనుగోళ్లపై పిల్లోస్,బెడ్ షీట్లు,మ్యాట్రెస్ ప్రొటెక్టర్లను ఉచితంగా అందిస్తున్నారు.అంతేకాకుండా ఎంచుకున్న యాక్సెసరీలపై ఒకటి కొంటే మరొకటి ఉచితం ఆఫర్ అందుబాటులో ఉంది.దీనివల్ల వినియోగదారులు తమ బెడ్రూమ్ సౌకర్యాలను మరింత సులభంగా మెరుగుపరుచుకోవచ్చు.దీనికి అదనంగా మ్యాట్రెస్ కొనుగోలు చేసే వారికి సోఫాలపై 40 శాతం వరకు భారీ తగ్గింపు లభిస్తుంది.తద్వారా తమ బెడ్రూమ్,లివింగ్ రూమ్ రెండింటినీ ఒకేసారి సరికొత్త సౌకర్యాలతో ఆధునీకరించుకునే అవకాశం కలుగుతుంది.ఈ స్టోర్ బజాజ్ ఫిన్ సర్వ్ ద్వారా సులభమైన ఫైనాన్స్ సౌకర్యాలను కూడా కల్పిస్తున్నారు.కొన్ని ఎంపిక చేసిన ఆర్డర్లపై వేగవంతమైన,ఉచిత డెలివరీ సౌకర్యం అందుబాటులో ఉంది.అంతేకాకుండా ప్రారంభంలో కొనుగోలు చేసే కస్టమర్ల కోసం ప్రత్యేకమైన గిఫ్ట్ హ్యాంపర్లు కూడా సిద్ధంగా ఉన్నాయి.వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా షాపింగ్ అనుభవాన్ని అందించేందుకు ఈ అవుట్‌లెట్‌లో విశాలమైన పార్కింగ్ సదుపాయం,కస్టమర్లకు ప్రాధాన్యతనిచ్చే ప్రత్యేక రిటైల్ లేఅవుట్ ఏర్పాటు చేశారు.బిల్డింగ్ నంబర్ 1-13-4052,రుక్మిణి ఛాంబర్స్ పక్కన,వినాయక్ నగర్,హైదరాబాద్ రోడ్డులో వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ కొత్త ఎక్స్‌పీరియన్స్ స్టోర్ వినియోగదారులకు ప్రత్యక్షంగా,లోతైన షాపింగ్ అనుభూతిని అందించేలా రూపొందించారు.ఈ అవుట్‌లెట్‌లో వివిధ రకాల మ్యాట్రెస్సెస్,సోఫాలు,స్లీప్ యాక్సెసరీలను ప్రదర్శిస్తున్నారు.ఇవి విభిన్నమైన సౌకర్యాలు,ఆరోగ్యం,జీవనశైలి అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్నాయి.ఈ స్టోర్‌ను సెంచరీ మ్యాట్రెస్సెస్ అండ్ సోఫాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్ మలానీ,స్థానిక భాగస్వాములు,వినియోగదారులు,పరిశ్రమ ప్రముఖుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రాంతంలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన ప్రీమియం స్లీప్ సొల్యూషన్స్‌కు ఉన్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తూ,ఈ ప్రారంభోత్సవానికి స్థానికుల నుండి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా ఉత్తమ్ మలానీ మాట్లాడుతూ.. "నిరంతర ఆవిష్కరణలు,వినియోగదారుల అవసరాలకు అనుగుణమైన డిజైన్ల ద్వారా సౌకర్యాన్ని సరికొత్తగా నిర్వచించడానికి మేం కట్టుబడి ఉన్నాం.నిజామాబాద్‌లో మా ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను ప్రారంభించడం తెలంగాణలో మా ఉనికిని బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగు.వినియోగదారులు తమ దీర్ఘకాలిక ఆరోగ్యం కోసం సరైన నిద్ర పరిష్కారాలను ఎంచుకునేలా,వారికి పర్సనలైజ్డ్,అవగాహనతో కూడిన కొనుగోలు అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు.ఈ కొత్త ఎక్స్‌పీరియన్స్‌స్టోర్ ఆర్థోపెడిక్ మ్యాట్రెస్సెస్, మెమరీ ఫోమ్ సొల్యూషన్స్, అడ్వాన్స్‌డ్ స్ప్రింగ్ సిస్టమ్స్, ఎర్గోనామిక్ సోఫాలతో కూడిన విస్తృత శ్రేణి ఉత్పత్తులను అందిస్తోంది. ఈ ఉత్పత్తులు హై-డెన్సిటీ ఫోమ్ టెక్నాలజీ,కూలింగ్ కంఫర్ట్ లేయర్స్, యాంటీ మైక్రోబియల్ ప్రొటెక్షన్ సొల్యూషన్స్‌తో తయారు చేశారు.ఇవి మన్నిక,పరిశుభ్రత,మెరుగైన నిద్ర నాణ్యతను నిర్ధారిస్తాయి. సౌకర్యవంతమైన పరిష్కారాల కోసం ఒకే చోట అన్ని లభించేలా(వన్-స్టాప్ డెస్టినేషన్) రూపొందించిన ఈ స్టోర్,వినియోగదారులు కొనుగోలు చేయడానికి ముందు ఉత్పత్తులను స్వయంగా అనుభూతి చెందే అవకాశాన్ని కల్పిస్తుంది.ఇక్కడ ఉన్న శిక్షణ పొందిన స్లీప్ అడ్వైజర్లు వినియోగదారుల వ్యక్తిగత సౌకర్యం,ఆరోగ్య అవసరాల ఆధారంగా సరైన వాటిని ఎంచుకోవడంలో మార్గనిర్దేశం చేస్తారు. భారత్ అంతటా 4 వేల 500 కంటే ఎక్కువ డీలర్ అవుట్‌లెట్లు,450కి పైగా ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ స్టోర్ల బలమైన నెట్‌వర్క్‌తో సెంచరీ తన రిటైల్ ఉనికిని విస్తరిస్తూనే ఉంది.వినియోగదారులు మెరుగైన నిద్రను, మెరుగుపర్చిన జీవనశైలి సౌకర్యాన్ని పొందేలా చేయాలనే తన ప్రధాన లక్ష్యానికి కట్టుబడి ఈ విస్తరణను కొనసాగిస్తోంది.






## తెలుగు భాషా ప్రేమికుడు సేవా నిరతుడు డి ఆర్ బి ప్రసాద్ కి ఘనసత్కారం



గుడివాడ, ఫిబ్రవరి 16 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) తెలుగు భాషా ప్రేమికుడు, స్నేహశీలి ప్రతి ఒక్కరికి మంచి తనాన్ని పంచె వ్యక్తి, సీనియర్ పాత్రికేయులు,ఎఫ్ పి ఎఫ్ ఫౌండర్ డి ఆర్ బి ప్రసాద్ పుట్టినరోజు వేడుకలను మిత్రమండలి ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక బైపాస్ రోడ్డులోనిస్వగృహంలో పలు స్వచ్ఛంద సంస్థలు, సాహితీ సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డి ఆర్ బి సీతామహాలక్ష్మీ దంపతులు పుట్టినరోజు సందర్భంగా కేక్ ను కట్ చేశారు. పలు స్వచ్ఛంద సంస్థలు శ్రీ స్వామి వివేకానందా సేవా సమితి,గుడివాడ వాకర్స్, ఎంటీఆర్ వాకర్స్, తెలుగు మహిళా వాకర్స్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, రోటరీ క్లబ్, జేసిస్ క్లబ్, వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి, తెలుగు మహిళా వాకర్స్, తారకరామ వాకర్స్, సాహితీ స్రవంతి, లైన్స్ క్లబ్ ప్రగతి, పట్టణ రమణ భక్త మండలి,సాహితీ మిత్రులు, అమ్మా చారిటబుల్ ట్రస్ట్ తదితర సంస్థలు ఘనంగా సత్కరించాయి. ఈ కార్యక్రమంలో భీమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ పట్టపు చిన్న,కడియాల గణేష్, ఈవో కందుల వేణుగోపాలరావు, వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ లింగం చిట్టిబాబు, సయ్యద్ గఫార్, పల్లపు అనిల్,మామిళ్ళపల్లి చిన్న నారాయణ రెడ్డి, సనకా సుబ్బారావు, పొన్నూరు రామకృష్ణ, టి ఎన్ వి సాంబశివరావు, గాదె మోహన్ బాబు,ఉరిటి రామారావు,శింగవరపు ప్రభాకర్, గుళిపల్లి ప్రభాకరరావు, కొడాలి సోమసుందరరావు, బొగ్గవరపు తిరుపతయ్య,యార్లగడ్డ సుధారాణి తదితరులు పాల్గొన్నారు. ముందుగా డి ఆర్ బి దంపతులను అర్చక స్వామి శ్రీనివాసాచారి, ఖాజీ ఖలీల్ రెహ్మాన్, పాస్టర్ రత్నబాబు లు ఆశీస్సులు అందించారు.



## కొలువుదీరిన పురపాలక 'పాలకులు'

### నూతన మేయర్, చైర్మన్లకు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు నూతనంగా ఎన్నికైన మేయర్, చైర్మన్లతో పాటు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్లు , నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిశుభాకాంక్షలుతెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఈ నూతన సారథులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణాల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన మూడ్ గణేష్ (సీపీఐ), డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సిరిపురపు లలిత (కాంగ్రెస్)లకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వీరితో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఆయన అభినందించారు. మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోట ధనమూర్తి, సత్తుపల్లి చైర్మన్ రెహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, వైరా చైర్మన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, అశ్వారావుపేట చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఏదులాపురం చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరిలకు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు తెలుపుతూ వారంతా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆదర్శవంతమైన పాలన అందించాలని సూచించారు. పట్టణాల్లోని ప్రతి వార్డు, డివిజన్ అభివృద్ధి చెందాలంటే కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో కూడిన పూర్తి పాలకవర్గం పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డులు, డివిజన్లలోని మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన పాలకవర్గాలు పనిచేయాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# 27 నుంచి కరుణగిరి ఉత్సవాలు

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి హాజరుకానున్న భక్తులు

## ఆర్.సి.యం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్

## కరుణగిరి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన బిషప్, మత గురువులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈనెల 27 నుంచి మార్చి 2 వ తేదీ వరకు కరుణగిరి పుణ్యక్షేత్రంలో కరుణగిరి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు. సోమవారం నాయుడుపేటలోని బిషప్ హౌస్ లో కరుణగిరి పుణ్యక్షేత్రం ఉత్సవాల పోస్టర్ను మత గురువులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా జరిగే కరుణగిరి ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని తెలియజేశారు. ఈనెల 21 సాయంత్రం ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయన్నారు. ఈనెల 21 నుంచి మార్చి 1వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం ఐదున్నర నుంచి వివిధ విచారణ మందిరాలకు చెందిన మత గురువులచే ప్రత్యేక ప్రార్ధనలు ఉంటాయన్నారు. ఈనెల 27, 28, మార్చి ఒకటి తేదీలలో ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు మంగళగిరి వి సి డివైన్ మెర్సీ రిట్రీట్ సెంటర్ ముఖ్య ప్రసంగీకులు రెవరెండ్ ఫాదర్ జైసన్ చే స్వస్థత ప్రార్ధనలు , చివరి రోజు మార్చి 2 వ తేదీన ఉదయం 10 గంటలకు మహోత్సవ దివ్య బలి పూజ, హైదరాబాద్ అగ్ర పీఠాధిపతులు కార్డినల్ పూల ఆంతోని , ఉమ్మడి ఖమ్మం జిల్లా పీఠాధిపతులు బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ లచే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారు. పుణ్యక్షేత్ర మహోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తో పాటు కరుణగిరి డైరెక్టర్ జ్యానేస్, వి జి ఫాదర్ టి శౌరీ, మేత్రాసనం ప్రోక్రేటర్ ఫాదర్ సూరేపల్లి ఐజక్, ఫాదర్ తుడుం విజయకుమార్, మత గురువులు, సిస్టర్స్, వివిధ నిర్వహణ కమిటీల బాధ్యులు పాల్గొన్నారు.

# పాడిపశువులకు గర్భకోశ వ్యాధులకు గోపాలమిత్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలం గొల్లనపహాడ్ గ్రామంలోని పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువుల గర్భకోష వ్యాధుల ఉచిత వైద్య శిబిరం సర్పంచ్ ఆళ్ల వెంకట్రావు ఉప సర్పంచ్ వెంపటి రాధా , నాగేశ్వరావు అమరనేని మాధవరావు, చెరుకూరి రాజేంద్రప్రసాద్ వైరా మండలంలో వీరి ఆధ్వర్యంలో సోమవారం పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు సందర్భంగా మండల పశువైద్యాధికారి ఎం రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో సకాలంలో పశువులకు కృత్రిమ గర్భధారణ చేయించడం వలన కలిగే లాభదాయక ఆదాయం, ఎక్కువ పాలు దిగుబడి, వాటికి వచ్చు గర్భకోశ వ్యాధుల గురించి సీజనల్ వచ్చు గాలికుంటు వ్యాధుల గురించి గ్రామంలోరైతులకు తగు జాగ్రత్తలు అవగాహన కల్పించడం, గ్రామంలో 25పశువులకు,10చూడి పరీక్షలు,20 దూడలకు మరియు120 గొర్రెలకు నత్తల నివారణ మందులు గర్భకోశ వ్యాధులకు నివారణకు మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వెటర్నరీ పేరాస్ట్ ఆఫ్ డాక్టర్ సురేష్,రాము గోపాల మిత్ర సూపర్వైజర్ ఎస్.కె అబ్దుల్ మీరా, గోపాల మిత్రులు ఎస్.కె కాసిం, ఈ ప్రభాకర్, డి శేషగిరి, ఎస్.కె సుభాని, వెంకయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో బీఆర్ఎస్, మిత్రపక్షాల పార్టీల కౌన్సిలర్లకు శుభాకాంక్షలు



వైరా, నేటి శుభోదయ ::: నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మున్సిపాలిటీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలి. బీఆర్ఎస్ మిత్రపక్షాలుపార్టీబలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషిచేసిన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు.రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో పార్టీ కేటాయించిన అభ్యర్థులను భారీ మెజారిటీతోగెలిపించుకోవాలిరాజకీయాల్లో గెలుపోటములు సహజం. ఎన్నికల్లో ఓడిన వారికి పార్టీ మద్దతు ఉంటుంది.ఈ కార్యక్రమంలో వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు అప్పం సురేష్ బీఆర్ఎస్ మిత్రపక్షాల నూతన కౌన్సిలర్లు కట్ట స్వరూప రాణి, మాదినేని సునీత, తిరుపతి శివకుమారి, నల్లమోతు శైలజ, చిలక చిన్న కోటయ్య దొంతెబోయిన వెంకటేశ్వర్లు, కిన్నెర కృష్ణ, బీఆర్ఎస్, సీపీఎం పార్టీ నాయకులు బొంతు రాంబాబు, కట్ట కృష్ణార్జున్ రావు, వనమా విశ్వేశ్వరరావు, కారుకొండ బోసు, ఎర్ర బాబు, వైరా పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి తదితరులు నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు, యువజన నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖేడ్ మున్సిపల్ చైర్మన్ గా నాగేష్ కూమార్ షేట్కార్ ప్రమాణ స్వీకారం




నారాయణఖేడ్ ఫిబ్రవరి 16 నేటి శుభోదయ ప్రతినిధి:: ఖేడ్ మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలనే సంకల్పంతో కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు.ఈ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి మరియు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జాతీయ గీతంతో కార్యక్రమం ప్రారంభమై, అనంతరం ఎన్నికైన కౌన్సిలర్ అభ్యర్థులకు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ప్రతి కౌన్సిలర్ పట్టణ ప్రజలకు నిష్పక్షపాతంగా సేవ చేయాలని, పారదర్శక పాలన అందించాలని ప్రతిజ్ఞ చేశారు.మున్సిపల్ చైర్మన్గా నాగేష్ కుమార్ షేట్కార్ మున్సిపల్ అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు... నారాయణఖేడ్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని వర్గాల ప్రజల సహకారం అవసరమని తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, పార్కులు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి మాట్లాడుతు.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కొత్త పాలకవర్గం పనిచేయాలని ఉన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పట్టణ ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో మున్సిపల్ పాలకవర్గం కీలక పాత్ర పోషించాలన్నారు.పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్ కుటుంబ సభ్యులు, ఖేడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# రామకృష్ణ సేవా సమితి నిత్యాన్నదానానికి కూరగాయలు వితరణ



**(నేటి శుభోదయ):** నూజివీడు పట్టణ పరిధిలోని శ్రీ రామకృష్ణ సేవాసమితిలో తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరివీధి కృష్ణ సోమవారం కూరగాయలను వితరణగా అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ సేవా సమితి చైర్మన్, రిటైర్డ్ విఆర్వో పంద్రంగి సత్యనారాయణమూర్తి, బ్రహ్మచారి భాస్కరన్ స్వామీజీ లు మాట్లాడుతూ తిరి వీధి లక్ష్మీరామారావు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు యువ న్యాయవాది తిరివీధి కృష్ణ దాతృత్వంతో కూరగాయలు, న్యూట్రిషన్ ఫుడ్ అందించడం అభినందనీయమన్నారు. సేవాసమితిలో నిత్యం వయోవృద్ధులు, వికలాంగులు 40 మందికి నిత్యం అన్నదానం నిర్వహించటం జరుగుతుందన్నారు. సాయంత్రం వేళ మరో 40 మంది చిన్నారి విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ చెప్పడంతో పాటు భోజనం అందించడం జరుగుతుందన్నారు. చిన్నారులకు శక్తిసామర్థ్యాలు పెంపొందించేందుకు న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్స్ అందించటం జరుగుతుందన్నారు. యువ న్యాయవాది తిరివీధి కృష్ణ అనేక పర్యాయాలు కూరగాయలు వితరణగా అందించినట్లు తెలిపారు. యువ న్యాయవాది తిరివీధి కృష్ణ ఆధ్వర్యంలో అనేక సందర్భాలలో సొంత నిధులు, మరికొన్ని విధాలుగా స్నేహితులు, సన్నిహితులు, దాతల సహకారంతో కూరగాయలు, బియ్యం, న్యూట్రిషన్ ఫుడ్ వితరణగా అందించడం అభినందనీయమన్నారు. యువ న్యాయవాది తిరివీధి కృష్ణ ఆధ్వర్యంలో అనేకమంది మిత్రులు, ఆత్మీయులు, పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులచే కూరగాయలు వితరణగా అందించిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు రామకృష్ణ సేవా సమితి లో అన్నదాన వితరణ అందుకుంటున్న పేదలకు అవకాశం మేరకు వాస్తురూపమైన వితరణ అందించి దాతృత్వం చాటుకోవాలని కోరారు. సేవా ట్రస్ట్ వ్యవస్థాపక చైర్ పర్సన్, యువ న్యాయవాది తిరివీధి కృష్ణ మాట్లాడుతూ తనవంతుగా సామాజిక బాధ్యతను గుర్తించి తల్లిదండ్రుల సమానులైన నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన పెద్దలకు నిత్య అన్నదానం, సాయంత్రం వేళ పేద కుటుంబాలలోని చిన్నారులకు ఉచితంగా ట్యూషన్ చెబుతూ, న్యూట్రిషన్ ఫుడ్, భోజనం పెట్టడం రామకృష్ణ సేవా సమితి నిర్వాహకుల సేవ అనిర్వచనీయమన్నారు. తన అవకాశం మేరకు కూరగాయలు, న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తున్నట్లు చెప్పారు. మైలవరానికి చెందిన అనురాధ దాతృత్వాన్ని చాటి కూరగాయలను అందించినట్లు వివరించారు. సమాజంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు స్పందించి రామకృష్ణ సేవా సమితి నిర్వహిస్తున్న ఈ బృహత్తర సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని యువ న్యాయవాది తిరివీధి కృష్ణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యువ న్యాయవాది తిరివీధి కృష్ణ, సభ్యులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం , 7 ఓట్ల తేడాతో గెలుపు



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ చైర్మన్ గా 6వ వార్డు కౌన్సిలర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ గా 9వ వార్డు కౌన్సిలర్ కట్ల సంతోష్ ఎన్నికయ్యారు. వైరాలోనిమున్సిపాలిటీకార్యాలయం లో ఉన్న సమావేశ మందిరంలో సోమవారం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను నిర్వహించారు. ముందుగా ఎన్నికల అధికారి అయిన ఖమ్మం ఆర్డీవో గరిడే నరసింహారావు కౌన్సిలర్లు ఉంద్రు వరలక్ష్మి, కట్ల సంతోష్, కట్టా స్వరూపరాణి, కాపా చంద్రకళ, కిన్నెర కృష్ణ, గోరింట్ల శ్రీదేవి, చింతనప్పు సులోచన, చిలక చిన్న కోటయ్య, తిరుపతి శివకుమారి, దొంతబోయిన వెంకటేశ్వర్లు, దీరావత్ వెంకటేశ్వర్లు, నల్లమోతు శైలజ, నిమ్మతోట శ్రావణి, పణితి సైదులు, బత్తుల సుమతి, బొర్రా ఉమాదేవి, మాదినేని సునీత, మోరు శ్రీకాంత్, రాచబంటి బలరామయ్య, ముళ్ళపాటి విజయలక్ష్మి వరుస క్రమంలో 20 మంది వార్డు సభ్యులను ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ప్రమాణ స్వీకారం అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు. వైరా మున్సిపాలిటీ చైర్మన్ గా ప్రముఖ గైనకాలజిస్ట్, 6వ వార్డు కౌన్సిలర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ గా కట్ల సంతోష్ 7 ఓట్ల మెజార్ట విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చైర్మన్ అభ్యర్థిగా కాపా చంద్రకళను 4వ వార్డు కౌన్సిలర్ నిమ్మతోట శ్రావణి ప్రతిపాదించగా, 20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి బలపరిచారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా కట్టా స్వరూపరాణిని 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రతిపాదించగా, 11వ వార్డు కౌన్సిలర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు బలపరిచారు. అనంతరం ముందుగా చైర్మన్ ఎన్నికను ఎన్నికల అధికారి నరసింహారావు నిర్వహించారు. అక్షరమాల క్రమంలో నిర్వహించిన ఎన్నికల్లో కట్టా స్వరూపారాణికి 2, 5, 8, 11, 12 వార్డుల బిఆర్ఎస్ కౌన్సిలర్లు తిరుపతి శివకుమారి, కట్టాస్వరూపరాణి, చిలక చిన్న కోటయ్య, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మాదినేని సునీత తో పాటు 10వ వార్డ్ సిపిఎం కౌన్సిలర్ కిన్నెర కృష్ణ, 15వ వార్డ్ సిపిఐ కౌన్సిలర్ నల్లమోతు శైలజ చేతులెత్తి ఓట్లు వేశారు. దీంతో స్వరూపారానికి 7 ఓట్లు లభించాయి. అనంతరం చంద్రకళకు 1, 3, 4, 6, 7, 9, 13, 14, 16, 17, 18, 20 వార్డుల కాంగ్రెస్ కౌన్సిలర్లు మోరు శ్రీకాంత్, బొర్రా ఉమాదేవి, నిమ్మతోట శ్రావణి, కాపా చంద్రకళ, పణితి సైదులు, కట్ల సంతోష్, ముళ్ళపాటి విజయలక్ష్మి, ధీరావత్ వెంకటేశ్వర్లు, రాచబంటి బలరామయ్య, బత్తుల సుమతి, గోరింట్ల శ్రీదేవి, ఉంద్రు వరలక్ష్మి తో పాటు 19వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ చింతనిపు సులోచన తమ ఓట్లు వేశారు. అదేవిధంగా ఎక్స్ అఫీషియో సభ్యుడిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తన ఓటును చంద్రకళకు వేశారు.దీంతో కట్టా స్వరూపరాణిపై కాపా చంద్రకళ 7 ఓట్ల మెజార్టీతో గెలుపొందిందని ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం కాంగ్రెస్ నుంచి వైస్ చైర్మన్ అభ్యర్థిగా కట్ల సంతోష్ ను 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి ప్రతిపాదించగా, 16వ వార్డు కౌన్సిలర్ గా రాచ బంటిబలరామయ్య బలపరిచారు. బీఆర్ఎస్ నుంచి వైస్ చైర్మన్ అభ్యర్థిగా కిన్నెర కృష్ణ పేరును 8వ వార్డు కౌన్సిలర్ చిలక చిన్నకోటయ్య ప్రతిపాదించగా 15 వార్డ్ కౌన్సిలర్ నల్లమోతు శైలజ బలపరిచారు. అయితే వైస్ చైర్మన్ ఎన్నికల్లో కూడా చైర్మన్ ఎన్నిక మాదిరిగానే ఓట్లు రావటంతో కట్ల సంతోష్ 7 ఓట్లతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం చైర్మన్ గా కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ గా కట్ల సంతోష్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆర్డీవో గరిడే నరసింహారావు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిలర్గా ప్రమాణ స్వీకారం చేసిన గోలి మమత సంతోష్





గజ్వేల్ నియోజకవర్గం 16 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 2వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్గా గోలి మమత సంతోష్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం గోలి మమత సంతోష్ మాట్లాడుతూ తన గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన 2వ వార్డు ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వార్డులోని సమస్యల పరిష్కారమే తన మొదటి ప్రాధాన్యత అని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆమె హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూస్తానని, తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కొలువుతీరిన మంథని మున్సిపాలిటీ పాలక వర్గం

## చైర్మన్ గా వోడ్నాల శ్రీనివాస్ - వైస్ చైర్మన్ గా సహేశీదర్ రెడ్డి





మంథని, ఫిబ్రవరి-16 నేటి శుభోదయ: మంథని మున్సిపల్ చైర్మన్ గా ఓడ్నాల శ్రీనువాస్, వైస్ చైర్మన్ గా ముసుకుల సయేందర్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మంథని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ లతో మంథని ఆర్డీఓ సురేష్, కమిషనర్ మనోహర్ లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో తమను చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా ఎన్నుకున్న కౌన్సిలర్లకు, సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు యువ నాయకుడు శ్రీను బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రాబోయే రోజుల్లో మంథని పట్టణాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మంథని పట్టణ ప్రజలు 13 కౌన్సిలర్ లకు గాను 11 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లను గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



# నేరడ లో రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, చింతకాని మండలం లో గల నేరడ గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా జరుగుతున్న రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు రెండవ రోజు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 26 టీమ్స్ పాల్గొనగా 8 టీమ్స్ లీగ్ మ్యాచ్ లో కి అర్హత సాధించాయి. కాకినాడ ,కృష్ణ విజయవాడ,కొత్తగూడెం, ఖమ్మం,బారఖత్ గూడెం కల్లూరు ,నేతాజీ యూత్ నేరడ బయ్యారం టీమ్స్ హోరాహోరీగా మొదటి ప్రైజ్ కోసం తలపడు తున్నారు .క్రీడలు ను నేతాజీ యూత్ నిర్వాహకులు సర్పంచ్ నేతాజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను తిలకించేందుకు వివిధ రాష్ట్రాలు, వివిధ జిల్లాలు, మండలాలు, గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వచ్చిన క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ నేతాజీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

# వైరాను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా బాధ్యత నాదే

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీని రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో మోడల్ మున్సిపాలిటీగా తీర్చే బాధ్యత తనదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు వైరా మున్సిపాలిటీలో మొదటి మహిళా చైర్మన్ గా కాపా చంద్రకళ ఎన్నికైన వెంటనే వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , మాజీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ తో కలిసి ఆమె మధిర వెళ్లారు అక్కడ ఉపముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క చంద్రకళకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు అందుకు ప్రతిగా ఆమె ఉపముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత తనదైనని స్పష్టం చేశారు మున్సిపాలిటీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని తన నెరవేరుస్తానని చెప్పారు వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఓటర్లకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఖమ్మం జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా సేవలందిస్తున్న డాక్టర్ కాపముల్లో కృష్ణ చంద్రకళ దంపతులను రాజకీయంగా కూడా రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ 20వ వార్డు కౌన్సిలర్ వుంద్రుషి వరలక్ష్మి శ్యాంబాబు నాలుగో వార్డ్ కౌన్సిలర్ నిమ్మతోట శ్రావణి లగడపాటి ప్రభాకర్ రావు లగడపాటి లక్ష్మీ రాజ్యం శీలం చంద్రశేఖర్ రెడ్డి వీరశెట్టి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెంలో “కోనేరు చిన్ని” హావా

## డిప్యూటీ మేయర్ పీఠం లలిత కుమారి కే



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం లో జరిగిన కొత్తగూడెం--పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కోనేరు చిన్ని ప్రభావం స్పష్టంగా కనిపించింది. మొత్తం 60 డివిజన్లలో 12 స్థానాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వారి అనుచరులకు కేటాయించడంలో కీలక పాత్ర పోషించిన కోనేరు చిన్ని, అందులో 10 స్థానాల్లో అత్యధిక మెజారిటీతో విజయాన్ని సాధింపజేసి తన రాజకీయ దిట్టతను చాటుకున్నారు. ప్రత్యేకంగా 8వ డివిజన్లో బీఆర్ఎస్కు అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డిలను ఒప్పించి, కాంగ్రెస్ అభ్యర్థిగా సిరిపురపు లలిత కుమారికి బి-ఫారం ఇప్పించడంలో కీలకంగా వ్యవహరించారు. గెలుపు బాధ్యతలను స్వయంగా తీసుకుని విజయాన్ని అందించారు. ఈ విజయంతో కొత్తగూడెం--పాల్వంచ కార్పొరేషన్ తొలి డిప్యూటీ మేయర్గా బాధ్యతలు స్వీకరించడం కోనేరు చిన్ని రాజకీయ ప్రస్థానంలో మరో ముఖ్య ఘట్టంగా నిలిచింది.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి
### కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 16 నేటి శుభోదయ: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ,ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలిక విరామం అనంతరం తిరిగి సోమవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి,జెడ్పీ డిప్యూటీ సీ.ఈ.ఓ సాయన్నలతో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు.34 వినతులు అందగా,వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు.ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని సూచించారు.కాగా,మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ,ఆయా కార్యాలయాల పనితీరును,ప్రభుత్వ పథకాలు,సంక్షేమ కార్యక్రమాల అమలును నిశితంగా పర్యవేక్షించాలని,ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని ఆదేశించారు.ముఖ్యంగా పాఠశాలలు,వసతి గృహాలు,రెసిడెన్షియల్ స్కూళ్ళను సందర్శించి,నాణ్యమైన విద్య,పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ జరపాలన్నారు.బాలికల విద్యాలయాలు,హాస్టళ్ళలో విద్యార్థినుల భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించేలా తగు జాగ్రత్తలు సూచించాలన్నారు.ఎక్కడ కూడా భోజనం కలుషితం కాకుండా చూడాలని,విద్యార్థులు ఆరోగ్యాల పరిరక్షణకు అంకితభావంతో కృషి చేయాలన్నారు.ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు కోసం ఉద్దేశించిన భవిత కేంద్రాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కమిషనర్ కుమార్తె వేడుకల్లో పాల్గొన్న
### ఎం.ఎల్.ఏ నక్కా ఆనంద్ బాబు



నేటి శుభోదయ గుంటూరు : కేంద్ర జి.ఎస్.టి, కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ జిట్టా వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ రిసెప్షన్ లో మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద్ బాబు పాల్గొన్నారు. గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు లోని వి.ఎ.ఆర్ గార్డెన్స్ లో సోమవారం జరిగిన కళ్యాణ వేడుకలో నూతన వధూవరులు హ్రితిక్, నిశ్చల ను నక్కా ఆనంద్ బాబు ఆశీర్వదించారు. వరుడు తండ్రి గూడపాటి రవి ప్రసాదరావు రాష్ట్ర జి.ఎస్.టి అధికారి కావడంతో..వేడుక ప్రాంగణమంతా స్టేట్, సెంట్రల్ జీఎస్టి అధికారులతో కళ కళ లాడింది. ఈ సందర్భంగా పలువురు ఐ.ఎ.ఎస్, ఐ.ఆర్.ఎస్ ఉన్నతాధికారులు, విశ్రాంత అధికారులు కొత్త జంట ను దీవించారు.

## ప్రత్యేక పూజ, అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న
### మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. : శివరాత్రి పర్వదినం సందర్భం పురస్కరించుకొని, కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాకు, ప్రేమ్ నగర్ కాలనీ ఏ బ్లాకులలో నెలకొన్న గుడిలలో సోమవారం రోజు జరుగుతున్న ప్రత్యేక పూజ, అన్నదాన కార్యక్రమాలలో కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొన్నారు. శివ లింగానికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులతో కలసి పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి ఆ దేవాధీ దేవుడు శివయ్య ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సీనియర్ నాయకులు జే. బలరాం యాదవ్, ఎల్లారెడ్డి, అశోక్, చెంగయ్య, ఉజ్జిని శ్రీనివాస్, చలపతి, నర్సింహా రెడ్డి, రమేష్ యాదవ్, శారద, ఉజ్జిని శ్రీరామ్, నరేందర్ రెడ్డి, నాగరాజు యాదవ్, రంగారెడ్డి, వెంకటేష్, అభి అక్షయ్, మొహ్మద్ వసీం తదితరులు పాల్గొన్నారు.

## పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ చే శివలింగాష్టకం ఆడియో విడుదల..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ..: భక్తి, భావం, బాలప్రతిభల సమ్మేళనంగా స్వరమహతి సంగీతాలయ సంస్థ వారి లిటిల్ చాంప్స్ గ్రూప్ రూపొందించిన తొలి ఆధ్యాత్మిక సంగీత ప్రాజెక్ట్ "శివ లింగాష్టకం" ఆడియోను పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా వారి నివాసంలో ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అతి పిన్న వయసులో బాలలు అద్భుత భక్తి పరవశంతో కూడిన ఆల్బమ్ ను రూపొందించడం చాలా గొప్ప విషయం అని , వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని



పిల్లలను ఆశీర్వదించడం జరిగినది. నిర్వాహకులు మాట్లాడుతూ పిఎ సి చైర్మన్ గాంధీ ఆశీర్వచనాలు, ప్రోత్సాహక మాటలు మా చిన్నారులకు ఎంతో ప్రేరణనిచ్చాయి. కార్యక్రమంలో కళాకారులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.ఈ పవిత్ర భక్తి గీతాన్ని మా లిటిల్ చాంప్స్ వివిక్త, మైరా, రియాన్ష్, లూషా, కాత్యాయనీ, దివిషా, పునర్వి ఎంతో భక్తి, శ్రద్ధలతో ఆలపించారు. వారి కృషి, క్రమశిక్షణ, అంకితభావం ఈ ప్రాజెక్ట్ విజయానికి కారణమయ్యాయి. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులతో పాటు శ్రీ నటరాజ్ గుప్తా మరియు స్వరమహతి కళాపరిషత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ గీతం ప్రముఖ డిజిటల్ సంగీత వేదికలైన స్పటిఫై, జియో శవాన్, ఆపిల్ మ్యూజిక్ , అమెజాన్ మ్యూజిక్ లలో వినడానికి అందుబాటులో ఉంది. మా సంస్థకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. మా చిన్నారుల భవిష్యత్ సంగీత ప్రయాణానికి మీ అందరి ఆశీస్సులు, ప్రోత్సాహం కోరుకుంటున్నాము అని డా. బందనపూడి ఆదిత్య కిరణ్ స్వరమహతి సంగీతాలయ నిర్వాహకులు కోరారు.

## గందరగోల పరిస్థితిలో ఇబ్రహీంపట్నం చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్ 100% మేమే దక్కించుకుంటాం.
బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి.
కాంగ్రెస్ ఎన్ని ఎత్తులు వేసినా కుదరనీయం.





ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 16: ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో నెలకొన్న హై టెన్షన్ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్ ల ఎన్నికల పట్ల జరిగిన ఈ గందరగోళాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజాస్వామ్యం అకాస్యం అయ్యిందనిఆయన అన్నారు. ఇబ్రహీంపట్నం పట్టణ ప్రజలు, ప్రజాస్వామ్యంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి స్పష్టంగా పట్టం కట్టబెట్టిన, అధికార పార్టీ కాంగ్రెస్ కావాలనే ఆలోచనతో కుట్ర వల్ల ఈరోజు చైర్మన్, వైస్ చైర్మన్,ఎన్నిక వాయిదా వేయడం అనేది జరిగింది, కానీ కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నంలో ఎన్ని కుట్ర చేసినా ఎన్ని కుతంత్రాలు చేసినా మాకు ప్రజల మద్దతు ఉంది,ప్రజాబలం ఉంది, ప్రజల మధ్యలో ఉంటాం పనిచేస్తాం, అధికార హారంకారంతో ఇలాంటి ప్రజా స్వామ్య వ్యతిరేక పద్ధతిలో చర్యలకు పాటుపడితే నేను ఊరుకునేది లేదు,కలెక్టర్ దగ్గరికి వెళ్తాం రకరకాలుగా రాజ్యాంగ పద్ధతిలోనే ప్రజాస్వామ్య పద్ధతిలోనే రాజ్యాంగానికి లోబడి సంబంధిత కలెక్టర్ అండ్ అధికారులను అందర్నీ కలిసి ఈరోజు వాయిదా పడితే నెక్స్ట్ రోజే వెంటనే ఎన్నికను నిర్వర్తించాలి. అనేటువంటి చట్టం ఉంది. లేనియెడల అనేక పద్ధతిలో కోర్టు కోర్టుకైన వెళ్తాం,ఎన్నిక మాత్రం జరగాలి అని ఆయన రసవతంగా అన్నారు.



## గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఏపీకి కొత్త దశ-దిశ

- ప్రజా సాధికారత, సంపద సృష్టి లక్ష్యంగా పనిచేస్తున్నాం
- బిల్ గేట్స్‌తో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- స్వర్ణాంధ్ర లక్ష్యాలు, పాలనా విధానాలపై సీఎం ప్రజెంటేషన్
- కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలుపై బిల్ గేట్స్ ప్రశంసలు
- డిజిటల్ విప్లవంలో చంద్రబాబుది కీలక పాత్రగా గేట్స్ కితాబు



అమరావతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి ," నేటి శుభోదయ " ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధికి కొత్త దశ-దిశ ఏర్పడుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ అమరావతి రాక చారిత్రాత్మకంగా నిలుస్తుందని, ఆంధ్రప్రదేశ్ ప్రజల సాధికారతకు ఇది దోహదపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. సోమవారం బిల్ గేట్స్ అమరావతి పర్యటనలో భాగంగా సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి ముందుగా గేట్స్, ఆయన బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిల్ గేట్స్‌తో తన అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. 1997లో మొదటిసారి తాను బిల్ గేట్స్‌ను కలిశానని హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించానని మైక్రోసాఫ్ట్ రాకతో ఇప్పుడు హైదరాబాద్ ఐటీ రంగంలో మేటిగా నిలబడిందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం తాను ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు. ఏపీలో వనరులకు లోటు లేదని, సంపద సృష్టి జరగాల్సి ఉందన్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 2047 నాటికి రాష్ట్రాన్ని నెంబర్‌వన్ చేస్తామనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

### చంద్రబాబు విజనరీ అని ఆనాడే తెలిసింది

సమావేశంలో మాట్లాడిన బిల్ గేట్స్ డిజిటల్ విప్లవానికి భారత్‌లో బలమైన పునాదులు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. భారతదేశ డిజిటల్ విప్లవంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషిస్తున్నారని కితాబిచ్చారు. తాను



మొదటిసారి చంద్రబాబును కలిసినప్పుడు ఆయన ఆలోచనల్లో ముందుచూపు ఉందనే విషయాన్ని ఆనాడే గ్రహించినట్టు వెల్లడించారు. ఈ విషయంలో నాటి సింగపూర్ ప్రధాని మాత్రమే చంద్రబాబుకు కొంత దగ్గరగా ఉన్నారని చెప్పారు. గేట్స్ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాల్లో ఆరోగ్య రంగానికి చెందిన ప్రాజెక్టులే మెజార్టీ ప్రాజెక్టులని తెలిపారు. ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నది తన ఆశయమన్నారు. కుప్పంలో అమలు చేస్తున్న సంజీవని కార్యక్రమం అద్భుతంగా ఉందని అభినందించారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకోవడానికి, వారికి సరైన రీతిలో తగిన స్థాయిలో విద్యా బోధన చేయడానికి ఏఐ సహాయపడుతుందన్నారు. విద్యారంగంలో మార్పు తీసుకురావడానికి ఏఐ-టెక్నాలజీ ఉపయోగపడుతుందని చెప్పిన బిల్ గేట్స్, వ్యవసాయం రంగం చాలా ముఖ్యమైనదిగా అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ సాయంతో ఏపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం టెక్నాలజీని రైతులకు అందించేందుకు ఏఐను వ్యవసాయంతో ఇంటిగ్రేట్ చేస్తూ కృషి చేయడాన్ని అభినందించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా వ్యవసాయంలో ఏఐని ఇంతలా వినియోగించడం లేదని కానీ ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ముందుండటం మంచి పరిణామమని చెప్పారు. విపత్తుల నిర్వహణ కోసం టెక్నాలజీతో ముందస్తు అంచనాలు వేసి ప్రాణ నష్టం జరగ్గకుండా జాగ్రత్తలు తీసుకునే వ్యవస్థ ఏర్పాటు చేయడం బాగుందన్నారు. చంద్రబాబు తనకు గుడ్ ఓల్డ్ ఫ్రెండ్ అని సమావేశంలో బిల్ గేట్స్ సరదాగా వ్యాఖ్యానించారు.

### పది సూత్రాలతో స్వర్ణాంధ్ర-2047 సాకారం

స్వర్ణాంధ్ర 2047 విజన్, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పాలసీలు, లక్ష్యాలు, కార్యక్రమాలపై బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి ప్రజెంటేషన్ ఇచ్చారు. జీరో పావర్టీ, సంపూర్ణ ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, నీటి భద్రత, రైతు-అగ్రి టెక్, ప్రపంచ స్థాయి లాజిస్టిక్స్, ఎనర్జీ-ఫ్యూయల్, ప్రోడక్ట్ పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్... ఈ 10 సూత్రాలతో స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది ఏపీ ప్రభుత్వ విధానమని దీనికి ఆధార్ ధృవీకరణ, వ్యక్తిగత, కుటుంబ డేటా లేక్, కుటుంబ సమాచారం, రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వ సమగ్ర డేటా, అవేర్ ద్వారా రియల్ టైమ్ డేటా సేకరణ, వాట్సాప్ గవర్నెన్స్, డిజి వెరిఫై వంటి అప్లికేషన్ల వినియోగం ద్వారా భవిష్యత్ కోసం పూర్తి సన్నద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. టెక్నాలజీ ఆధారిత థీమాటిక్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే క్వాంటం వ్యాలీ-డిజైన్ - ఫౌండ్రీగా అమరావతి, డేటా-ఏఐ సిటీగా విశాఖ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా కాకినాడ, డ్రోన్ సిటీగా ఓర్వకల్లు, ఎలక్ట్రానిక్స్-ఏరో సిటీగా లేపాక్షి, ఎలక్ట్రానిక్స్-స్పేస్ సిటీగా తిరుపతిని అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 10 రంగాలు, 30 ప్రభుత్వ విభాగాల్లో ఏఐని వినియోగిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. 98 ఏఐ యూజ్ కేసులు, 43 హ్యాకథాన్లు ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నాయన్నారు. మొత్తం 7 డేటా లెక్ ప్రాజెక్టులు ప్రారంభించినట్టు తెలిపారు.

2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్డీపీగా రాష్ట్రం

స్వర్ణాంధ్ర-2047 నాటికి ముఖ్య లక్ష్యాలు నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 'ప్రస్తుతం 180 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఎకానమీని 2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్డీపీగా తీర్చిదిద్దడం, తలసరి ఆదాయం ప్రస్తుతం 3,400 డాలర్లు ఉండగా 2047 నాటికి దీనిని 42,000 డాలర్లకు పెంచడం, ఎగుమతులు 20.7 బిలియన్ డాలర్ల నుంచి 450 బిలియన్ డాలర్లకు పెంచడం, నిరుద్యోగితను 4.1 శాతం నుంచి 2 శాతం కన్నా తగ్గించడం, మహిళా కార్మికుల సంఖ్యను 45.8 శాతం 80 శాతానికి పెంచడం, ప్రస్తుతం 72 శాతంగా ఉన్న అక్షరాస్యతను 100 శాతానికి తీసుకువెళ్లడం, 95 శాతం నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉండేలా చూడటం, సగటు ఆయుర్ధాయం 85 ఏళ్లు, ఎంఎంఆర్ ప్రతీ లక్ష జననాలకు 5, ఐఎంఆర్ ప్రతీ వెయ్యి జననాలకు 2 కన్నా తగ్గించగలగడం, గర్భిణులలో రక్తహీనత సమస్య, వైద్యంపై వ్యక్తిగత ఖర్చు 5 శాతానికి తగ్గించడమే లక్ష్యం'గా సీఎం చెప్పారు.

### విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రాధాన్యం

విద్యారంగంలో అనుసరిస్తున్న ఆధునిక విధానాల గురించి కూడా ముఖ్యమంత్రి స్పష్టంగా తెలియజేశారు. ఇందుకు గేట్స్ ఫౌండేషన్ అందిస్తున్న సహకారంపైనా సంతోషం వ్యక్తం చేశారు. లిటరసీ-న్యూమరసీపై రాష్ట్ర ప్రభుత్వ దృష్టి పెట్టిందని, 35,000 పాఠశాలల్లో చదువుతున్న 13.4 లక్షల విద్యార్థులకు ఉపకరించేలా ఓఆర్ఎఫ్ టూల్ వినియోగిస్తున్నామని సీఎం చెప్పారు. వ్యవసాయం, అనుబంధ రంగాలను బలోపేతం చేస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి రైతు సంక్షేమం కోసం సాంకేతిక సాయం తీసుకుంటున్నామని వివరించారు. ఏఐ ద్వారా సాగుకు సలహాలు అందించడమే కాకుండా, డ్రోన్లు సహా వ్యవసాయ యంత్రాలను అద్దెప్రాతిపదికన వినియోగించుకునేలా అందుబాటులో ఉంచామన్నారు. తెగుళ్లు, చీడపీడలపై ముందస్తు హెచ్చరికలు చేయడం ద్వారా రైతులు నష్టపోకుండా కాపాడటం సాధ్యమవుతోందని పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను తెలిపారు. గోధార్ ద్వారా పశువుల ఆరోగ్య సంరక్షణ చేపట్టామన్నారు. విద్యుత్-పశుగ్రాసం వినియోగంలో వృధాను తగ్గించగలిగామని చెప్పారు. భూసార పరీక్షలు, మార్కెట్ సలహాలు, సమర్ధ నీటి నిర్వహణ సాగులో పెనుమార్పులు తీసుకువస్తున్నామని వివరించారు.

### జూలై కల్లా రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'

వైద్యరంగంలో తెచ్చిన మార్పులు-సాధించిన ఫలితాలను బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. హై లెవెల్ ఎక్స్‌పర్ట్ అడ్వైజరీ గ్రూప్ ఏర్పాటు చేశామన్నారు. డబ్ల్యుహెచ్‌వో, అశోకా యూనివర్సిటీ సహకారంతో నేషనల్ హెల్త్ ఏఐ స్ట్రాటజీ వర్క్‌షాప్ నిర్వహించామన్నారు. యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్, ఏబీడీఎం (ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్) అమలు సహా తక్కువ ఖర్చుకే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 71 లక్షల మందికి 41 పరీక్షల ద్వారా స్క్రీనింగ్ పూర్తి చేశామని చెప్పారు. 'సంజీవని' కార్యక్రమాన్ని సమగ్ర ఆరోగ్య వేదికగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కుప్పంలో ఇప్పటికే సంజీవని పైలట్ ప్రాజెక్టు చేపట్టగా, విజయవంతమైందన్నారు. 2.9 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేయగా, 109 ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 5.2 కోట్ల ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా జూలై 2026 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' అమలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికి ఏఐ డాక్టర్‌ను ఇవ్వాలనేది రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. టీబీ రోగులకు పోషకాహారం అందిస్తున్నామని, ఎన్టీఆర్ హెల్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో డీఎంఐడీసీ స్థాపించామన్నారు. ఫ్లాగ్ షిప్ ప్రాజెక్టుగా 'అమరావతి స్కూల్ ఆఫ్ బయోడిజైన్' చేపట్టామన్నారు.

### బిల్‌గేట్స్‌తో మంత్రుల ఇంటరాక్షన్

సమావేశంలో పలు అంశాలపై ప్రశ్నలు వేసి మంత్రులు పయ్యావుల, సత్యకుమార్ యాదవ్ గేట్స్ అభిప్రాయాలు తెలుసుకున్నారు. హైదరాబాద్‌లో మైక్రో సాఫ్ట్ సెంటర్ ఏర్పాటు చేయాలనే ఆలోచనకు కారణమేంటని మంత్రి పయ్యావుల అడగ్గా దీనికి బిల్ గేట్స్ ఆసక్తికర సమాధానం చెప్పారు. నాడు చంద్రబాబు ఐటీని ప్రమోట్ చేయడం వల్ల టెక్ నిపుణులు చాలా మంది హైదరాబాద్ నుంచే వచ్చేవారని అన్నారు. అదే సమయంలో చంద్రబాబు మైక్రో సాఫ్ట్ కార్యాలయాన్ని హైదరాబాద్ లో పెట్టాలనే ప్రతిపాదన పెట్టారని బిల్ గేట్స్ తెలిపారు. దీనిపై తమ వద్ద పని చేసే వారి అభిప్రాయం కోరితే హైదరాబాద్ సెంటర్ ఏర్పాటు చేస్తే తాము వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారని బిల్ గేట్స్ సమావేశంలో వివరించారు. ఇప్పుడు కూడా భారతదేశంలో మైక్రో సాఫ్ట్ కంపెనీల్లో పని చేసే చాలా మంది ఉద్యోగుల్లో హైదరాబాద్ వారే ఎక్కువగా ఉన్నారని బిల్ గేట్స్ అన్నారు. ఇక ఏఐ ద్వారా ఆరోగ్య సేవలు ఏ విధంగా అందించవచ్చని బిల్ గేట్స్‌ను మంత్రి సత్యకుమార్ అడిగారు. ఏఐ టెక్నాలజీతో ఆరోగ్య రంగంలో మెరుగైన సేవలు అందించవచ్చని నాణ్యమైన, నిపుణుల వైద్య సేవలను మారుమూల ప్రాంతాలకు కూడా



అందించే అవకాశం ఉంటుందని గేట్స్ వెల్లడించారు. సీనియర్ ఐఏఎస్ అధికారి బాబు ఏ అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా ఏఐ రాకతో ఉద్యోగాలను పునర్నిర్వచించాల్సిన అవసరం ఉందని బిల్ గేట్స్ అభిప్రాయపడ్డారు. అలాగే ఈ వారం ఢిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో కూడా ఏఐ వల్ల వచ్చే అవకాశాలు, ఎదురయ్యే సవాళ్ల గురించి ప్రపంచంలోని ఏఐ నిపుణులంతా చర్చిస్తారని గేట్స్ వివరించారు.

## గోదావరి తీరాన శ్రీ మహాకాళేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకొన్న రాజమహేంద్రవరం ఎం.పి. పురందేశ్వరి...



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); రాజమండ్రి గోదావరి నదీ తీరాన గౌతమి ఘాట్ వద్ద శ్రీ మహాకాళేశ్వర స్వామి వారిని రాజమహేంద్రవరం ఎం.పి. దగ్గుపాటి పురందేశ్వరి సోమవారం దర్శనం చేసుకొన్నారు. ఈ



సందర్భంగా స్వామి వారికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు, వేద



పండితులు ఆశీస్సులు అందుకున్నారు. ఉజ్జయినిలో వలే మహాకాళేశ్వర స్వామి వారికి భస్మాభిషేకం జరగడం ఈ ఆలయం ప్రత్యేకత గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజానగరం నియోజకవర్గంలో మాజీ ఇంచార్జి నీరుకొండ వీరన్న చౌదరి, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు

## చైర్మన్, వైస్ చైర్మన్ ను సన్మానించిన ఎమ్మెల్యే
### ఆమన్గల్ నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ను సన్మానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



తలకొండపల్లి :నేటిశుభోదయ: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమన్గల్ మున్సిపాలిటీ చైర్మన్ పదవిని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ. నూతన మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ పత్యా నాయక్ ని,వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి నీ,కౌన్సిలర్లను శాలువాతో సన్మానించిన శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక శాసన సభ్యులు కసి రెడ్డి నారాయణ రెడ్డి,ఎమ్మెల్యే మాట్లాడుతూ చైర్మన్ పత్యా నాయక్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ గిరిజన బిడ్డకు ఆమల్గల్ చైర్మన్ పదవి రావడం సంతోషంగా ఉందని ఆమన్గల్ అభివృద్ధి కి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని,తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శంకర్ నాయక్, నూతన కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతే ముఖ్యం - వన్‌నెస్ ట్రైనర్ అంజనీ మిశ్రా



మంథని , ఫిబ్రవరి -16, నేటి శుభోదయ: మంథని పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 9వ, 10వ తరగతుల విద్యార్థులకు "మానసిక ఉత్తేజాన్ని జయించడం" అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వన్ నెస్ ట్రైనర్ అంజనీ మిశ్రా మాట్లాడుతూ... విద్యార్థులు పరీక్షల సమయంలో అధిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన మనసుతో చదివితే మంచి ర్యాంకులు సాధించవచ్చని పేర్కొన్నారు. ఒత్తిడిని జయించే అలవాట్లు పెంపొందించుకుంటే పాఠశాల స్థాయిలోనే కాకుండా మండల స్థాయిలోనూ మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. జీవితంలో తీసుకునే నిర్ణయాల్లో గందరగోళం లేకుండా ముందుకు సాగేందుకు ఇలాంటి మోటివేషనల్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ప్రాధాన్యత ఇస్తూ క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. నేటి సమాజంలో యువత తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని అన్నారు. జీవితంలో తీసుకునే నిర్ణయాల సమయంలో ఏర్పడే గందరగోళమే ఇందుకు ప్రధాన కారణమని తెలిపారు. మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడే తాము తీసుకున్న నిర్ణయంపై స్పష్టత ఏర్పడుతుందని, ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు అనేక సమస్యలకు దారి తీస్తాయని చెప్పారు. తల్లిదండ్రులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, వారిని ఇబ్బందులకు గురిచేసేలా ప్రవర్తించకూడదని సూచించారు. నిత్య సాధన ద్వారా మనసును అదుపులో ఉంచుకునే విధానాన్ని అలవర్చుకోవాలని, వన్ నెస్ ట్రీట్మెంట్ ద్వారా ఎంత పెద్ద సమస్యనైనా పరిష్కరించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. కృతజ్ఞత భావాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని, తమకు సహకరించిన ప్రతి ఒక్కరి పట్ల అదే భావంతో మెలగాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, మానసిక స్థైర్యం మరింత బలపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జాఫర్, సుదర్శన్ రెడ్డి, సీఆర్పీ మల్లన్న, రాధిక, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ కు సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం శాఖ , మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్, వైస్ చైర్మన్ గా ఎన్నికైన తమ్మినేని నవీన్ ను సోమవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి వజ్జా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఏదలాపురం మున్సిపాలిటీ పరిధి 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా ఎన్నికై, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ తెల్లారిపల్లి తన ఇంటి వద్ద కాంగ్రెస్ నాయకులు ఘనంగా శాలువా పూలమాలలతో సన్మానించి, కేక్ కట్ చేపిచ్చారు . ఈ సందర్భంగా వజ్జా శ్రీనివాసరావు మాట్లాడుతూ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా అనుక్షణం కష్టపడి గెలిచినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం కాంగ్రెస్ నాయకులు కొంకా స్వరూప్ చౌదరి, రాయల శ్రీనివాసరావు, కుంకు శ్రీను,మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పెద్ది నాగేశ్వరరావు, తోటకూరి నాగేశ్వరరావు,రామారావు, ఇంటూరి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, జయకర్, దారావత్ శీను, నరసింహారావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ గా అర్ద సుధాకర్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 16 ఫిబ్రవరి : వికారాబాద్ పట్టణ రాజకీయాల్లో తాజా పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకార్ రెడ్డికి వైస్ చైర్మెన్ పదవి దక్కడం పార్టీ శ్రేణుల్లో ఆనందాన్ని నింపింది. పదేళ్ల పాటు కాంగ్రెస్ అధికారంలో లేకపోయిన కఠిన పరిస్థితుల్లో కూడా పార్టీ క్యాడర్‌ను చురుకుగా, ఐక్యంగా నిలబెట్టడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. రాజకీయంగా క్లిష్టమైన సమయంలోనూ కార్యకర్తలకు ధైర్యం చెప్పుతూ, పార్టీ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ కాంగ్రెస్‌కు పట్టణంలో బలమైన పునాది ఏర్పరచారు. వికారాబాద్ నియోజకవర్గంలో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో పట్టణ ప్రాంతం నుంచి కాంగ్రెస్ పార్టీకి మంచి మెజారిటీ రావడంలో సుధాకార్ రెడ్డి శ్రమ స్పష్టంగా కనిపించింది. ఓటర్లతో నేరుగా మమేకమవుతూ, ఇంటింటికీ చేరుకుని పార్టీ సిద్ధాంతాలను వివరించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. ఆయనకు యువతలో విశేష ఆదరణ ఉండటం కూడా పార్టీకి బలంగా మారింది. యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి, వారిలో చైతన్యం కల్పించడంలో ముందుండే నాయకుడిగా





ఆయన గుర్తింపు పొందారు. కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా అధ్యక్ష పదవిని ఆశించినప్పటికీ, అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి పార్టీ క్రమశిక్షణను పాటించడం ద్వారా తనవిధేయ తనుచాటుకున్నారు.. వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు విజయాన్ని సాధించి హ్యాట్రిక్ కొట్టిన నాయకుడిగా సుధాకార్ రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం, సమస్యల పరిష్కారంలో చురుకుదనం, పార్టీ పట్ల నిబద్ధత–ఈ లక్షణాలే ఆయనను వైస్ చైర్మెన్ పదవికి అర్హుడిగా నిలబెట్టాయని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఆయన నాయకత్వంలో వికారాబాద్ పట్టణ అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

## చైర్మన్ బస్వం వైస్ చైర్మన్ అందేమోహన్

### ఇద్దరి మధ్య కుదిరిన సయోధ్య

### క్యాంపులో కాంగ్రెస్ పెద్దల జోక్యం...

### ఎమ్మెల్యే శంకర్ జోక్యంతో సద్దుమణిగిన వివాదం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 16: షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, వైస్ చైర్మన్ గా అందే మోహన్ లను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఇద్దరి మధ్య పదవుల పంపకాన్ని సయోధ్యపరిచి వివాదాన్ని కనుమరుగు చేసింది. చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందని గత రెండు రోజుల నుండి ఉత్కంఠ నెలకొంది. ఈరోజు ఉదయం నేరుగా క్యాంపు స్థావరానికి వెళ్లిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇద్దరి మధ్య కొన్ని కారణాలతో సయోధ్య కుదిరించారు. ఈ నేపథ్యంలో బస్వం చైర్మన్ గా, అందే మోహన్ వైస్ చైర్మన్ గా రాజీ కుదిరింది. మొత్తానికి టీ కప్పులో తుఫాను చిలరేగిన వివాదం సునాయాసంగా క్లియర్ అయింది. కాంగ్రెస్ పార్టీ అగ్గనూరు వంశంపై మరోసారి ప్రేమ కురిపించింది. క్యాంపు స్థావరంలో కౌన్సిలర్లు అందరూ విక్టరీ చూపిస్తూ ఓ చిత్రాన్ని విడుదల చేశారు. ఇందులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విక్టరీ సింబల్ సదరు నాయకుల చేత చూపించారు. ప్రస్తుతానికి తాజా రాజకీయ ముఖచిత్రం ఇదే..

## రంగాపూర్ శివాలయంలో భక్తులకు అన్నదానం చేసిన కల్వకోల్ సుదర్శన్ గౌడ్

### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 16: షాద్నగర్ నియోజక వర్గం పరిధిలోని నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని శివాలయంలో ఆదివారం శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షలు విరమించిన భక్తుల కోసం శివాలయంలో సోమవారం భక్తులకు కల్వకోల్ సుదర్శన్ గౌడ్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓ సామాన్య కార్యకర్తకు "మేయర్ పీఠం"



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 16 నేటి శుభోదయ: ఒక సామాన్య కార్యకర్తను "మేయర్ పీఠం" పై కూర్చోబెట్టడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి,నిజామాబాద్ ఎన్నికల ఇన్చార్జి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ భవన్లో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ఎన్నికైన బీసీ వర్గానికి చెందిన కూరగాయల ఉమారాణిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు.2005 సంవత్సరంలో నిజామాబాద్ ఇన్చార్జిగా ఉన్నప్పుడు మేయర్ పీఠాన్ని హస్తా గతం చేసుకున్నాం మళ్లీ 20 ఏళ్ల తర్వాత అదే బాధ్యతతో వచ్చి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను క్లీన్ స్వీప్ చేయడం గర్వంగా ఉందని ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ రెండేళ్ల ప్రజా పరిపాలనకు నిదర్శనమని,ఇది కేవలం ఎన్నికలు కావని ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఇచ్చిన తీర్పు అని ఆయన అభివర్ణించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పుగా ఆయన అభివర్ణించారు.ఆదిలాబాద్ నుండి గద్వాల వరకు,పరిగి నుండి కోదాడ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 90% మున్సిపాలిటీలు,కార్పొరేషన్లు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం సంతోషకరంగా ఉందని,అలాగే ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు మాత్రం అభివృద్ధి వైపే నిలిచారని ఎద్దేవ చేశారు.పెరుగుతున్న పట్టణీకరణకి అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు వేలకోట్ల బడ్జెట్ కేటాయిస్తున్నామని వెల్లడించారు.సమస్యలు ప్రభుత్వ దృష్టికి వచ్చిన 24 గంటల్లోనే పరిష్కారం చూపుతున్నామని,గత పది సంవత్సరాల పాలనకు తమకున్న తేడా ఇదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారులు,బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,నూతనంగా గెలుపొందిన మేయర్ ఉమారాణి,డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారూ.

## అభివృద్ధిలో వెనుకంజ-అవినీతిలో ముందంజ

### జగ్గంపేట నియోజకవర్గంలో సుమారు 200 కోట్ల అవినీతి

### పాటంశెట్టి సూర్యచంద్ర -ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి



కాకినాడ జిల్లా, జగ్గంపేట ఫిబ్రవరి 16 నేటి శుభోదయ : ఎన్నికల ముందు గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి తేడా చూపిస్తామని ప్రతిమహిళలకు ప్రతి నెల 1500, నిరుద్యోగులకు ప్రతి నెల 3000 నిరుద్యోగ భృతి, ఎస్సీ ఎస్టీ బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ మొదలగు అనేక రకాల వాగ్దానాలు నెరవేర్చకపోవడంతో పాటు జగ్గంపేట నియోజకవర్గంలో జగ్గంపేట ఎన్నికల ప్రచార సభలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, కిర్లంపూడి సభలో గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గార్లతో కూటమి ప్రభుత్వం గెలిచిన వెంటనే ఏలేరు ఆధునికరణకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని,ఏలేరు నదిపై శృంగరాయునిపాలెం కృష్ణవరం బ్రిడ్జి నిర్మిస్తామని, మల్లవరం ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని, కిర్లంపూడి గండేపల్లి గోకవరం మండల కేంద్రాలలో డిగ్రీ కళాశాలలు మంజూరు చేయించి భవనాలు నిర్మిస్తామని, గోకవరంలో ఫైర్ స్టేషన్ మంజూరు చేస్తామని, గోకవరం మండలానికి సత్య సాయి డ్రింకింగ్ వాటర్ పునర్నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని ఇంకా మరెన్నో ఎన్నికల హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత రెండు బడ్జెట్లు పూర్తి అయ్యినా మూడో బడ్జెట్లో కూడా నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరమని ఎన్నికల హామీలు నెరవేర్చడంలో జ్యోతుల నెహ్రూ గారు విఫలమయ్యారని, మట్టి ఇసుక తోలకాలలో సఫలమయ్యారని సుమారు 200 కోట్ల రూపాయలు మట్టి ఇసుక అక్రమ రవాణా ద్వారా అవినీతి జరిగిందని సూర్యచంద్ర ఆరోపించారు. నిజాయితీగా పనిచేసే వారికి నిధులు మంజూరు జరుగుతాయని అవినీతి అక్రమాలు చేసేవారికి గట్టిగా మాట్లాడే అవకాశం, ప్రశ్నించే అవకాశం ప్రభుత్వంలో చాలా తక్కువ ఉంటుందని సూర్యచంద్ర తెలిపారు.అవినీతి రహిత జగ్గంపేట నియోజకవర్గ సాధన కోసం, అభివృద్ధితో కూడిన ఆదర్శ జగ్గంపేట నియోజకవర్గ సాధన కోసం శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారు కృషి చేయాలని సూర్యచంద్ర కోరారు. 2029లో మీ కుమారుడు మీరు ఎమ్మెల్యేలుగా గెలవడం కోసం చేసే ప్రయత్నాల కంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి నిరంతర ప్రయత్నం చేయాలని సూర్యచంద్ర ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలతోనూ, సామాజిక వేత్తలతోను కలిసి అవినీతి నిర్మూలన కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నికల హామీల అమలు కోసం పోరాట కార్యాచరణ ఏర్పాటు చేయడం జరుగుతుందని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కలిసిన నూతన కౌన్సిలర్లు

### నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 16 : షాద్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ లుగా ఎన్నికైన నందారం అశోక్,వాని పాండురంగ రెడ్డి,అరిఫా బేగం (అద్దుఅజాజ్) మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాండ్ర వెంకట్ రెడ్డి,పోమాల్ పల్లి సర్పంచ్ భూపాల్ రెడ్డి,భాను శర్మ,దినేష్ సాగర్, రామ్ నగర్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం... ఎంతో పుణ్యకార్యం

### ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే శ్రీరామచంద్రనాయక్



మహబూబాబాద్,ఫిబ్రవరి16: **(నేటి శుభోదయ):** అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అలాంటిది పది మందికి పంచి పెట్టడమే మహాదానమని ప్రభుత్వ చీఫ్ విఫ్, ఎమ్మెల్యే శ్రీరామచంద్ర నాయక్ అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని ఆయన పేర్కొన్నారు. కురవి భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పండుగ సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా కురవిలో శ్రీ వీరభద్ర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో పుణ్యమైందని అన్నారు. ఓ సంస్థను స్థాపించి... గత 10 సంవత్సరాలుగా విజయవంతంగా అన్నదానం నిర్వహించడం ఆషామాషీ కాదన్నారు., ఎంతో సేవా తత్పరరత ఉన్నవారికే అది సాధ్యం అవుతుందన్నారు. కురవి శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు చరిత్రలో ఓ మైలురాయి అని అభివర్ణించారు. ప్రతి ఒక్కరూ సంపాదనలో కొంత దానధర్మాలకు కేటాయించాలని సూచించారు. అన్నింటికంటే దైవ కార్యంలో నిమగ్నులవ్వడం కొందరికే వీలవుతుందని, అ కొందరిలో శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రతినిధులు అందిస్తున్న సేవ ఆదర్శప్రాయమన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన, హాజరైన ప్రముఖులను ఈ సందర్భంగా సేవా సమితి ప్రతినిధులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ తాము కేవలం నిమిత్త మాత్రులమేనని, అంతా దైవానుగ్రహమేనని తెలిపారు. బంధుమిత్రుల, దాతల సహకారం



తమలో సేవాభావాన్ని పెంచిందన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కె. రవీందర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎస్.సత్యనారాయణ, ఆలయ మాజీ చైర్మన్ మేకల దామోదర్ రెడ్డి, ఉత్సవ కమిటి సభ్యులు కాసుల మల్లికార్జున్, డి. జనార్దన్ రెడ్డి, శ్రీ వీరభద్రసేవా సమితి అధ్యక్షుడు షాబాద్ వెంకటేశం, ప్రధానకార్యదర్శి కాసుల వినోద్, కాసుల శ్వేత, శకుంతల, నర్రా దేవేందర్, విజయ్ భారతి, కొండూరు వినోద్ కుమార్, సంజన, విశ్వనాథం, విజయ, సంధ్య, శ్యామ్, అండాలు, రాణి, కాసుల రమణ, స్రవంతి, కాసుల మల్లికార్జున్, స్వాతి, కాసుల చంద్రుడు, లక్ష్మీ, మౌనిక, నర్రా సాయి, కిషోర్, శివాని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్ నగర్ బి బ్లాక్ హనుమాన్ ఆలయంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. మహా శివరాత్రి సందర్భంగా హఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ బి బ్లాక్ హనుమాన్ ఆలయంలో ప్రాంగణంలోగల శివాలయంలో ఆదివారం రోజు రాత్రి స్వామివారి కళ్యాణం ను ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉపవాస దీక్షల అనంతరం సోమవారం రోజున మధ్యాహ్నం ఆలయము వద్ద ప్రజల కి అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్త మహాశయులు, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ను సన్మానించిన

### మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్



నేటి శుభోదయ వికారాబాద్ 16 ఫిబ్రవరి : వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ను మరియు వైస్ చైర్పర్సన్ ను ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సత్య భారతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల. శ్రీనివాస్ ముదిరాజ్ మరియు వైస్ చైర్మన్ మల్లేషం మరియు డైరెక్టర్లు సురేష్, రమేష్ నాయక్, పాపి రెడ్డి, వట్టం నర్సిములు తదితరులు కలిసిమున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ను ఘనంగా సన్మానించారు

## నూతనంగా ఎన్నుకోబడిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం,వైస్ చైర్మన్ అందేమోహన్ లకు శుభాకాంక్షలు

### శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 16: షాద్‌నగర్ పట్టణ అభివృద్ధిలో నూతన పాలకవర్గం చురుకైన పాత్ర పోషించాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆకాంక్షించారు.షాద్ నగర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది.షాద్‌నగర్ పురపాలక సంఘంలో నూతన పాలకవర్గం ఘనంగా కొలువుదీరింది.సోమవారం జరిగిన ఎన్నిక ప్రక్రియలో మున్సిపల్ చైర్మన్‌గా బసవేశ్వర్, వైస్ చైర్మన్‌గా అందె మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు మున్సిపల్ కార్యాలయంలో పదవీ బాధ్యతలను స్వీకరిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి షాద్‌నగర్ నియోజకవర్గ స్థాయి నేతలు, పట్టణ ప్రముఖులు పురప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కార్యాలయం ప్రాంగణమంతా కార్యకర్తల కోలాహలం, బాణసంచా సందడితో పండుగ వాతావరణం నెలకొంది. నూతనంగా ఎన్నికైన చైర్మన్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్‌లకు ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. షాద్‌నగర్ పట్టణ అభివృద్ధిలో నూతన పాలకవర్గం చురుకైన పాత్ర పోషించాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు

## నిజామాబాద్ కార్పొరేషన్ లో కాంగ్రెస్,బీఆర్ఎస్,ఎంఐఎం ఒకటయ్యాయి

### త్వరలోనే ఈ ఫలితాలను తిరగరాస్తాం ఎంపీ ధర్మపురి అరవింద్ ధ్వజం...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 16 నేటి శుభోదయ: నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్,డిప్యూటీ మేయర్ ఎన్నికల వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒకటయ్యాయని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మండిపడ్డారు.బిజెపిని దెబ్బతీసేందుకు సిద్ధాంతాలను పక్కనపెట్టి మూడు పార్టీలు అనైతిక పొత్తు పెట్టుకున్నాయని ఆయన ధ్వజమెత్తారు.సోమవారం మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..అధికార కాంగ్రెస్ పార్టీ తీరును రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు.ఫోన్ టాపింగ్,ఫార్ములా ఈ కారు రేస్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల కుటుంబాన్ని ముఖ్యమంత్రి ఎందుకు కాపాడుతున్నారని అరవింద్ ప్రశ్నించారు.ఒకవైపు విమర్శలు చేస్తూనే మరోవైపు టిఆర్ఎస్ అభ్యర్థులను కాంగ్రెస్ వాహనాల్లో ఎక్కించుకొని తీసుకొని రావడం వెనుక ఉన్న పర్వం ఏమిటి అని ఆయన నిలదీశారు.ఎంఐఎం పార్టీ కాంగ్రెస్కు ఎందుకు మద్దతు ఇచ్చిందో ప్రజలు సమాధానం చెప్పాలన్నారు.ఈ ఎన్నికల ప్రక్రియలో కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించారని ఎంపీ ఆరోపించారు.కొందరు పోలీసులు రాజకీయ రంగు పూసుకొని మరీ పని చేశారని విమర్శించారు.టిఆర్ఎస్ అభ్యర్థిని కాంగ్రెస్ వ్యాన్ లో కూర్చోబెట్టి తీసుకొని రావడంలో పోలీసుల హస్తం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని విమర్శించారు.

## మహాశివరాత్రి వేడుకల్లో కాశిశ్వర అన్నపూర్ణ ఆలయంలో అభిషేకం చేసిన గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 16 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని నందిగామ మండల బుగ్గోనీగూడ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా కాశిశ్వర అన్నపూర్ణ



ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య దంపతులు స్వయంగా పాల్గొని స్వామివారికి అభిషేకం నిర్వహించారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన హోమ కార్యక్రమం అనంతరం అభిషేకం నిర్వహించి ప్రత్యేక ఆరతులు సమర్పించారు. గ్రామ , ప్రజల సుఖసంతోషాల ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు భజన భక్తులు గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీపీకి ఏడాదికి రెండు ఇంజెక్షన్లు చాలు

## శాస్త్రవేత్తల పరిశోధనల్లో సత్ఫలితాలు : లాన్సెట్

న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: రక్తపోటు (బీపీ) నియంత్రణకు ఇక రోజూ మాత్రలు వేసుకోవాల్సిన అవసరం ఉండక పోవచ్చు. ఏడాదికి రెండు ఇంజెక్షన్లు చేయించు కుంటే చాలు, ఇవి సమీప భవిష్యత్తులో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ దిశగా శాస్త్రవేత్తల పరిశోధనలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ప్రముఖ మెడికల్ జర్నల్ 'లాన్సెట్' ఓ వ్యాసం ప్రచురించింది. దాని ప్రకారం అమెరికాకు చెందిన రోష్ అండ్ అల్నైలమ్ ఫార్మాస్యూటికల్స్ ఆర్ఎన్ఏ టెక్నాలజీతో జిలెబెసిరన్ అనే ఇంజెక్షన్‌ను అభివృద్ధి చేసింది. ప్రస్తుతం మూడో దశ ట్రయల్స్‌లో ఉంది. ఇది బీపీకి ప్రధాన కారణమైన, కాలేయం నుంచి ఉత్పత్తి అయ్యే యాంజియోటెన్సినోజెన్ అనే ప్రొటీన్‌కు అడ్డుకట్ట వేస్తుంది. ఒక ఇంజెక్షన్ చేస్తే 6 నెలల పాటు సమర్థంగా పనిచేసినట్టు పరిశోధనల్లో గుర్తించారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా లో నూతనముగా ఎన్నికైన పాలకవర్గాలకు అభినందనలు తెలిపిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో ఎన్నికైన కొత్త చైర్మన్ లకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన అభినందనలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని, పారదర్శకతతో ప్రజా సమస్యలను పరిష్కరించాలని, పట్టణాలలో మౌలిక వసతుల విస్తరణ, పారిశుద్ధ్యం తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. కోటి ఆశలతో మిమ్మల్ని గెలిపించిన ప్రజల మనోభావాలను గౌరవించాలని కొత్తగా ఎన్నికైన మున్సిపాలిటీల చైర్ పర్సన్ లకు, కొలువుదీరిన పాలకవర్గానికి మంత్రి తుమ్మల తన శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిష్టియానా చౌంగ్తు కి కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ ఎల్టి అసోసియేషన్



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ కృస్టినా ల్యాబ్ టెక్నీషియన్ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసినయూనియన్ నాయకులు క్రిష్టినా కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ల్యాబ్ టెక్నీషియన్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆమె దృష్టకి తీసువాచ్చమని వీటిలో ప్రధానంగా గ్రేడ్ -2 నుండి గ్రేడ్ -1 పదోన్నతి విషయంలో జరుగుతున్నా విషయాన్ని ఆమె దృష్టికి తేగా వెంటనే సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని వారు వివరించారు. దానితో పాటు అనేక అపరిష్కృత సమస్యలను ఆమె దృష్టికి తీసుకు వెళ్ళమని ఉన్నాయని వాటి పట్ల ఆమె సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు ముఖ్యంగా జనవరి నెల చివరిలో పదవి విరమణ చేసిన ల్యాబ్ టెక్నీషియన్ రత్తయ్య గ్రేడ్ -1 నుండి గ్రేడ్ -2 ప్రమోషన్ పొందే విషయంలో ఆమె ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పదోన్నతి పొందినందుకు సహకరించారని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిట్టా ప్రవీణ్ కుమార్, విజయభాస్కర్, ఎన్ సి రాజేందర్, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ఎస్ ఎస్‌కు శ్రీకృష్ణదేవరాయ సేవా రత్న జాతీయ పురస్కారం





కడప, నేటి శుభోదయ ::: పరిధిలోని బ్రహ్మంగారి మఠం తోటపల్లి గ్రామంలోని శ్రీ అచలానంద ఆశ్రమంలో ఘనంగా రాయల జాతీయ మహాకవి సమ్మేళనం, శ్రీకృష్ణదేవరాయ సేవారత్న జాతీయ పురస్కార ప్రధాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ అల్లం రంగనాయకులు, అధ్యక్షులు బొల్లు రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సభకు మాజీ రాజ్యసభ సభ్యులు ఎన్ తులసి రెడ్డి, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటెరు శ్రీనివాసులు రెడ్డి, అలాగే విరజానంద స్వామి తదితర విశిష్ట అతిథులు హాజరయ్యారు. కవుల సమక్షంలో స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ఎస్ ఎస్‌కు శ్రీకృష్ణదేవరాయ సేవారత్న జాతీయ పురస్కారం అందజేయబడింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ ఎస్ ఎస్ మాట్లాడుతూ భవిష్యత్తులో దేశీయ గోవుల స్వచ్ఛమైన గోమూత్రానికి పాలకంటే అధిక ధర లభించే అవకాశముందని తెలిపారు. ప్రస్తుతం తన పరిశోధనలో భాగంగా దేశీయ గోమూత్రంతో తయారు చేస్తున్న ఔషధాలు వ్యవసాయ రంగంలో మంచి ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో గోమూత్రం ఆధారంగా మరిన్ని వ్యవసాయ మరియు పర్యావరణ అనుకూల ఔషధాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా, డాక్టర్ ఆర్ ఎస్ ఎస్ రచించిన "చీని, బత్తాయి, నిమ్మ" పుస్తకాన్ని వేదికపై ఉన్న ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు నిర్వహించిన

### - భూక్య శంకర్ నాయక్

### సేవాలాల్ పై అపరిమిత భక్తి- పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి



మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి-16 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి లంబడి తండ లో సద్గురు శ్రీ సంపత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు భూక్య శంకర్ విస్లావత్ రాజు, నగవ తిరుపతి జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి పోలీస్ అధికారి డిసిపి రామ్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి మాట్లాడుతూ హిందు ధర్మానికి, బంజారా సమాజ అభివృద్ధి కోసం జన్మించిన మహానుభావుడు, బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ అని ఆయన చిత్రపటానికి పూలమాలలు పెట్టి నివాళులు అర్పించారు. సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడుస్తూ భక్తిని ప్రదర్శించారు. అలాగే సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆరాధ్య దైవమే కాక, వారి సంక్షేమం, అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు. బంజారా సమాజానికి ఆయన చేసిన సేవ దేవునితో సమానం. ఆయన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన మహనీయుడు అని తెలిపారు. అనంతరం అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను మనందరం ఆదర్శంగా తీసుకోవడం, ఆయన బోధనలను మన జీవితంలో అనుసరించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఆయన చూపిన మార్గాన్ని మనం పాటిస్తే సమాజం అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. అనంతరం మహిళలు వారి సాంప్రదాయాలకు అనుగుణంగా పాటలు పాడుతూ నృత్య ప్రదర్శన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి, అంతర్గం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్,భూక్య శంకర్ నాయక్, ఇస్లావత్ రాజు, నాగవత్ తిరుపతి, నాగవత్ శ్రీనివాస్, లౌడియా గణేష్,బానోతు సురేష్, లౌడియా హనుమంత్, సమూనాయక్, బాధవత్ రాజు నాయక్,, అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్, ఎంపీడీవో గాంభీరావుపేట తిరుపతి, ఎంపీ ఓ బైరి వేణుమాధవ్, అంతర్గాం సర్పంచ్ ఆంబోతు రవి నాయక్, బామ్లా నాయక్ తండ సర్పంచ్ బాదావత్ అంజి నాయక్,భూక్యా శంకర్ నాయక్, ఇస్లావత్ రాజు నాయక్, అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి, బ్రాహ్మణపల్లి లంబాడీ తండా బంజారా యూత్, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# కమ్మ పేద విద్యార్థుల్ని ఆదుకుంటాం

### శేర్లింగంపల్లి శాసనసభ్యులు పీఏసీ చైర్మన్ కమ్మ సేవా సంఘం సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆరెక పూడి గాంధీ.





ఏన్కూరు,(నేటి శుభోదయ):: కమ్మ కుటుంబంలోని పేద విద్యార్థులకు చేయూత నందిస్తూ సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని శేర్లింగంపల్లి శాసనసభ్యులు, కమ్మ సంఘం సేవా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెక పూడి గాంధీ అన్నారు. ఏన్కూర్ మండల కేంద్రంలోని కమ్మవారి కళ్యాణ మండపం ఏసి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెద్ద సిటీ



తో సమానంగా ఏన్కూర్ కమ్మ కళ్యాణ మండపాన్ని నిర్మించి ఎంతో అందంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఇదే పట్టుదలతో కమ్మ సామాజిక వర్గం ఐక్యమై అన్ని రంగాల్లో ముందుకు ఉండాలని కోరారు. కమ్మ సమాజం అందరూ చేకూరి కాశయ్య ను స్మరించుకుంటూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.కమ్మ ప్రజల కోసం అనేక పోరాటాలు చేసి జీవితాన్ని త్యాగం చేశారని, అన్ని పార్టీల్లో కమ్మ సామాజిక వర్గం రాజకీయంగా ముందు ఉన్నారని తెలిపారు. కొందరు స్వార్థపరులు విభేదాలు సృష్టించి స్వలాభం కోసం ప్రాకులాడే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. కమ్మ పేద విద్యార్థుల ఆదుకోవడం కోసం ఎప్పుడూ ముందు ఉంటామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.... కమ్మ



వారి సంక్షేమం అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహనీయులు చేకూరి కాశయ్య ను స్మరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కమ్మ సామాజిక వర్గం రాజకీయపరంగా ఏ పార్టీలో ఉన్నప్పటికీ అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరారు. ముందుగా శేర్లింగంపల్లి శాసనసభ్యులు గాంధీ, తాత మధుకు కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. తాతా మధు, ఆరె క పూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమంత్రాల నడుమ కమ్మవారి కళ్యాణ మండపం ఏసీ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి అప్పారావు, కమ్మ సంఘం సేవా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి పాతూరి వెంకటేశ్వరరావు, పాండురంగారావు పిన పాక ప్రభాకర్, తాళ్లూరి జీవన్ కుమార్, మేడ ధర్మారావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మణుగూరు ఖమ్మం సంఘం సెక్రటరీ తోటకూర సతీష్, షాద్నగర్ కమ్మ సేవా సమితి కోశాధికారి వట్టి కొండ ఏ రయ్య, జుజూరి శ్రీనివాసరావు, గుత్తా వెంకటేశ్వరరావు, మాదినేని అశోక్, పొన్నం హరికృష్ణ , ఎండ్రాతి మోహన్ రావు, వడ్లమూడి రమణ, జూలూరుపాడు కమ్మ సంఘం నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, కమ్మ సంఘం పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపల్ పీఠం హస్తం కైవసం

### చైర్‌పర్సన్‌గా సామినేని సుజాత, వైస్ చైర్మన్‌గా కోన ధని కుమార్ ఎన్నిక హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎక్స్ అఫీషియో ఓటు వినియోగం

ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. పట్టణ ప్రథమ పౌరురాలిగా సామినేని సుజాత, వైస్ చైర్మన్‌గా కోన ధని కుమార్ ఎన్నికయ్యారు. సోమవారం మధిర ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొని తన ఎక్స్ అఫీషియో ఓటును వినియోగించుకున్నారు.

### ముందుగా అభినందనల వెల్లువ

అంతకుముందు, మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు వారిని అభినందించిన ఆయన, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి కౌన్సిలర్లతో కలిసి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు.

### ప్రమాణ స్వీకారం ఎక్స్ అఫీషియో ఓటు

ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో



నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం జరిగిన ప్రక్రియలో భట్టి విక్రమార్క తన ఎక్స్ అఫీషియో ఓటును వేశారు. మెజారిటీ సభ్యుల మద్దతుతో చైర్‌పర్సన్ పదవికి సామినేని సుజాత, వైస్ చైర్మన్ పదవికి కోన ధని కుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నవీన్ బాబు అధికారికంగా ప్రకటించారు.

### అభివృద్ధికి బాటలు వేస్తాం : భట్టి

ఎన్నిక అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర



మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చూస్తామని, ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాలని కౌన్సిలర్లకు సూచించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి,సంక్షేమం, ప్రజల అచంచల విశ్వాసం

### మున్సిపల్ తీర్పుతో విపక్షాల నోళ్లు మూత మున్సిపల్ పోరులో కాంగ్రెస్ 'క్లీన్ స్వీప్' ఇది ప్రజా తీర్పునకు నిదర్శనం మధిర మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: "రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు ఉంచిన నమ్మకమే ఈ మున్సిపల్ ఎన్నికల విజయం" అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం మధిరలో ఏర్పాటు



చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కాంగ్రెస్ కేవలం గ్రామీణ పార్టీయేనని బురద చల్లిన వారికి ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టు" అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం చారిత్రాత్మక విజయమని కొనియాడారు. అసెంబ్లీ, పార్లమెంటు, పంచాయతీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఓటర్లు భారీ మెజారిటీని కట్టబెట్టారని, విజయం అందించిన ప్రతి ఓటరుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమన్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర మంత్రిమండలి సమిష్టిగా పనిచేస్తూ అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సమతూకంతో ముందుకు తీసుకెళ్ళి, అర్బన్ సెంటర్లను అభివృద్ధి బాట పట్టించారని భట్టి పేర్కొన్నారు.

### 2047 విజన్ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ

తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదిగేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. "మా పోటీ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతోనే. 2047 విజన్ డాక్యుమెంట్ ద్వారా తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మారుస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు.

### ఉద్యోగాల కల్పనే లక్ష్యం

పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, పారిశ్రామికీకరణ ద్వారా భారీగా ఉద్యోగ అవకాశాలు సృష్టించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన వివరించారు. విస్తరిస్తున్న పట్టణాలను అభివృద్ధి చేయడానికిమున్సిపల్ శాఖ బాధ్యతలను స్వయంగా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం "ప్యూర్ - క్యూర్ - రేర్" విధానంతో ముందుకు సాగుతున్నారు. మున్సిపల్ పరిపాలనలో జవాబుదారీతనం పెంచడానికి మరియు పౌరులకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ప్యూర్ - క్యూర్ - రేర్" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వర్ రావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రామనాథం, మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోన దని కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ, నూతనంగా గెల్చిన కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## సందీప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



నేటి శుభోదయ వికారాబాద్ 16 ఫిబ్రవరి : వికారాబాద్ పట్టణంలోని ప్రసిద్ధ బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర సందర్భంగా ఆలయానికి భారీగా తరలివచ్చిన భక్తులకు పండ్ల వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది. ఉపవాస దీక్షలు నిర్వహిస్తూ రాత్రంతా జాగరణలో పాల్గొన్న భక్తులకు శక్తి, ఉత్సాహం కలిగించే విధంగా పండ్లను పంపిణీ చేయడం సేవా భావానికి నిదర్శనంగా మారింది. ఈ కార్యక్రమాన్ని సందీప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. ట్రస్టు సభ్యులు భక్తులకు సక్రమంగా పండ్లు అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసి, కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. మహాశివరాత్రి వంటి ఆధ్యాత్మిక పర్వదినాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందించడం ట్రస్టు లక్ష్యంగా కొనసాగుతోంది. సందీప్ చారిటబుల్ ట్రస్టు గతంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనసులను గెలుచుకుంది. ఆహార వితరణ, విద్యార్థులకు సహాయం, అవసరమైన వారికి చేయూత వంటి పలు సామాజిక కార్యక్రమాల ద్వారా సమాజంలో విశేష స్థానం సంపాదించింది. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ పండ్ల వితరణ కార్యక్రమం భక్తుల ప్రశంసలు అందుకుని, సేవే శ్రేష్ఠమైన పూజ అనే సందేశాన్ని అందించింది. ఈ కార్యక్రమం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక ఆనందంతో పాటు సేవా తృప్తి కలిగిందని నిర్వాహకులు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వైరా మండలం గన్నవరం గ్రామం నుండి కిన్నెర రాణి, తనకు ఇందిరమ్మ ఇంటికి సంబంధించి మొదటి విడత డబ్బులు జమ అయినట్లు, తదుపరి విడతల డబ్బులు జమకాలేదని, ఇప్పించుటకు కోరగా, హౌజింగ్ పిడి ని పరిశీలించి, తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మంచుకొండ, కోయచిలక గ్రామ రైతులు, తమకు రఘునాథపాలెం మండలం, మంచుకొండ, కోయచిలక రెవెన్యూ శివాయిగూడెం పరిధిలోగల సర్వే నెంబర్లు 174, 175, 362, 364/92 లలో గల స్వంత వ్యవసాయ భూములకు, వైకుంఠదామం, డంపింగ్ యార్డు లకు వెళ్లే దారిని, అట్టి భూమితో సంబంధం లేని వ్యక్తి నిరోధిస్తున్నట్లు, తమకు న్యాయం చేయాలని కోరగా, తహశీల్దార్ ను తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కొణిజర్ల నుండి సయ్యద్ లాల్ బి కొనిజర్ల మండలం, గుండ్రాతిమడుగు రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 421/1/లూ లో 2 ఎకరాల భూమి తన పేరున ఉన్నట్టు, అట్టి భూమిలో 1 ఎకరం తన పెద్ద అమ్మాయికి బహుమానంగా రిజిస్ట్రేషన్ చేయించినట్టు, మిగిలిన ఎకరం భూమిని తన చిన్న అమ్మాయికి బహుమానంగా రిజిస్ట్రేషన్ చేయాలని మీ సేవ కేంద్రానికి వెళ్ళగా, అట్టి భూమి అసైన్డ్ భూమిగా చూపిస్తుందని, అట్టి దానిని పిఓపి నుండి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహశీల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ గోపాలపురం గ్రామం నుండి ఎస్ కె. రజియా, తనకు ఇల్లు లేదని, భర్త ఆక్సిడెంట్ అయి, ఇబ్బందుల్లో ఉన్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు చేయగా, హౌజింగ్ పిడి కి పరిశీలించి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోని 7 కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్లు

**హైదరాబాద్, నేటి శుభోదయ :::**

**మంచిర్యాల కార్పొరేషన్.**

మేయర్ - మధుకర్ (కాంగ్రెస్),డిప్యూటీ మేయర్ - రమ్య మహేశ్ (కాంగ్రెస్).

**నిజామాబాద్ కార్పొరేషన్.**

మేయర్ - ఉమారాణి ( కాంగ్రెస్ ), డిప్యూటీ మేయర్ - సల్మా తహసీన్ ( ఎంఐఎం ).

**రామగుండం కార్పొరేషన్.**

మేయర్ - మహంకాళి స్వామి (కాంగ్రెస్),
డిప్యూటీ మేయర్ - పాతిపెల్లి ఎల్లయ్య (కాంగ్రెస్).

**కొత్తగూడెం కార్పొరేషన్.**

మేయర్ - మూడ్ గణేశ్ (సీపీఐ), డిప్యూటీ మేయర్ - సిరిపురపు లలిత కుమారీ (కాంగ్రెస్).

**నల్గొండ కార్పొరేషన్.**

మేయర్ - ముర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్),
డిప్యూటీ మేయర్ - మహమ్మద్ అష్రఫ్ అలీ అమర్.

**మహబూబ్‌నగర్ కార్పొరేషన్.**

మేయర్ - గుమల్ మమత (కాంగ్రెస్),
డిప్యూటీ మేయర్ - సురేందర్ రెడ్డి (కాంగ్రెస్).

**కరీంనగర్ కార్పొరేషన్.**

మేయర్ - కొలగాని శ్రీనివాస్ ( బీజేపీ ),
డిప్యూటీ మేయర్ - సునీల్ రావు ( బీజేపీ ) లను ఎన్నుకున్నారు.

# తెలుగు సాహిత్యానికి విశేష సేవచేసిన శ్రీకృష్ణదేవరాయలు

**ఇల్లెందులో ఘనంగా శ్రీ కృష్ణదేవరాయల జయంతి**



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: విజయనగర సామ్రాజ్యమును పరిపాలించిన చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు కళాపోషణకు నిలువెత్తు రూపమని,తెలుగు సాహిత్యానికి ఆయన విశేష కృషి చేశారని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందు లో సోమవారం శ్రీకృష్ణదేవరాయల జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ తుళువ వంశానికి చెందిన శ్రీకృష్ణదేవరాయలు 16వ శతాబ్దంలో 20 సంవత్సరాల పాటు విజయనగర సామ్రాజ్యాన్ని సమర్థవంతంగా పరిపాలించి అత్యంత ప్రసిద్ధి చెందిన పాలకుడుగా పేరు పొందారని అన్నారు. కళలు, సాహిత్యం మరియు సైనిక విస్తరణకు కృషి చేస్తూ శ్రీకృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లారని అన్నారు. ఆయన ఆస్థానంలో అల్లసాని పెద్దన్న, తెనాలి రామకృష్ణుడు వంటి ఎనిమిది మంది గొప్ప కవులు (అష్టదిగ్గజాలు) ఉండేవారని, ఆయన పాలనలో తెలుగు సాహిత్యం స్వర్ణయుగాన్ని చూసిందని అన్నారు. కళింగ గజపతుల నుండి ఉదయగిరి దుర్గాన్ని జయించడం ఆయన ప్రతిష్టాత్మక విజయం అని, సుదీర్ఘ పోరాటం ద్వారా విజయనగర సామ్రాజ్యాన్ని విస్తరింప చేశారని,ఆయన కాలంలో సాహిత్యానికి, సంగీతానికి విశేష ఆదరణ లభించిందని తెలియజేశారు. స్వయంగా పరిపాలకుడైన శ్రీకృష్ణదేవరాయలు తెలుగులో 'ఆముక్తమాల్యద', సంస్కృతంలో ' జాంబవతి కల్యాణం ' వంటి గ్రంథాలను రచించారని, 'అభినవభోజ' , 'ఆంధ్ర పితామహ' , 'సాహిత్య సమరాంగణ సార్వభౌమ' అను బిరుదులను పొందారని స్పష్టం చేశారు. హంపిలో శ్రీ విఠల స్వామి దేవాలయం, హజార రామస్వామి దేవాలయలను విస్తరించి ఎన్నో గోపురాలను నిర్మించారని, తిరుమల లోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఎన్నో కానుకలు సమర్పించారని అన్నారు. శ్రీకృష్ణదేవరాయలు 1509 ఫిబ్రవరి 4వ తేదీ నుండి 1529 అక్టోబర్ 17వ తేదీ వరకు విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించారని తెలిపారు. దేశంలోని అన్ని భాషల్లోనూ తెలుగు అతి శ్రేష్టమైనదని, శ్రీకృష్ణదేవరాయలు రచించిన 'ఆముక్తమాల్యద' గ్రంథంలో గల ప్రసిద్ధి చెందిన పద్యంలోని నాలుగవ పాదం 'దేశభాషలందు తెలుగు లెస్స' తెలుగు ప్రజల విశేష ఆదరణ పొందిందని అన్నారు. ఈ సమావేశంలో శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి విశేషాలను వక్తలు వివరించారు.

# పట్టుదలతో దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యత**

**రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా నుండి ఎంపికైన దివ్యాంగ విద్యార్థుల బృందాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: పట్టుదలతో ముందడుగు వేసి దివ్యాంగ విద్యార్థులు అన్ని క్రీడా విభాగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. దివ్యాంగ చిన్నారుల రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో పాల్గొనేందుకు ఖమ్మం జిల్లా నుండి వివిధ క్రీడా విభాగాలలో ఎంపికైన దివ్యాంగ విద్యార్థుల బృందానికి సోమవారం కలెక్టర్ లో జిల్లా కలెక్టర్ అభినందించారు. వారి బస్సు ప్రయాణానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడా పోటీలు దోహదపడతాయని, ఎందులోను మేము ఎవరికి తక్కువ కాదని, ఎల్లప్పుడూ అన్ని రకాల ఆటల పోటీలలో పాల్గొంటూ ఉండాలని అన్నారు. హైదరాబాదులో జరుగుతున్న రాష్ట్రస్థాయి దివ్యాంగ చిన్నారుల ఆటల పోటీలకు ఖమ్మం జిల్లా తరుపున అండర్14, అండర్ 16 విభాగంలో 20 మంది వివిధ పోటీలకు హాజరవుతున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మానసిక వైకల్యం, అంధత్వం, బధిరత్వం, శారీరక అంగవైకల్యం మొదలగు కేటగిరీలలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహిస్తారని వివరించారు. జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ బాజోజు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 20 మంది దివ్యాంగ చిన్నారుల బృందానికి సహాయకులుగా ఐదుగురు ఐఆర్పిలు, ఇద్దరూ స్పెషల్ ఎడ్యుకేటర్లు, ఇద్దరు కేర్ గివర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు వెళ్ళుతున్నారని వెల్లడించారు. క్రీడా పోటీలలో పథకాలు సాధించి విజేతలుగా నిలవాలని, ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు కలెక్టర్ మనోధైర్యం కల్పించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి కష్టపడి ఆడితే క్రీడల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. క్రీడలతో పాటు విద్యలో రాణించాలని, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడ ముఖ్యమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో దీక్షా రైనా, ఇన్చార్జి డిఈవో శ్రీనివాసరావు, ఎఎస్పి భాను ప్రకాష్, డిఎస్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలి**

**రబీ సీజన్ ధాన్య సేకరణకు పూర్తి ఏర్పాట్లు చేయాలి**

**జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు, రబీ ధ్యానం కొనుగొలు, రోడ్డు భద్రత పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజలకు అందించే వైద్యసేవలు, రబీ ధాన్యం సేకరణ, వేసవిలో త్రాగునీటి చర్యలు, రోడ్ సేఫ్టీ పనుల పురోగతి, గ్రామ పంచాయతీ భవనల నిర్మాణాలు, జిల్లా అధికారుల హాజరు లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు మెరుగు పరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. గైర్హాజరు, విధులందు నిర్లక్ష్యాన్ని సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాలలో గ్రామ పంచాయతీలకు భవనాలు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. ఇజిఎస్ లో భవనాల నిర్మాణం చేపట్టవచ్చుని, ఈ దిశగా మంజూరు పొందేందుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా కార్యాచరణ చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. హ్యాండ్ పంప్ ల మరమ్మత్తులు, నీటివనరుల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. రబీ సీజన్ దిగుబడి అంచనాలకు తగ్గట్టు కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టికి పెట్టుకొని, సమస్యలను అధిగమించాలన్నారు. గత ధాన్య సేకరణలో ఎదురైన సమస్యలు అధిగమించడానికి పరిష్కార చర్యలతో సిద్దంగా ఉండాలన్నారు. మిల్లర్లకు కొనుగోలుపై ముందే అవగాహన కల్పించాలని, సమస్యలుంటే ముందుగానే పరిష్కరించాలని అన్నారు. ధాన్య కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రమాద ప్రాంతాల్లో రోడ్డు భద్రతా పనులు వేగవంతం చేయాలని, ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ ఆధారంగా గుర్తించిన ప్రధాన 30 బ్లాక్ స్పాట్ లలో స్పీడ్ కంట్రోల్ కు రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్లపై లైన్ మార్కింగ్ తదితర పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష లో జడ్పీ సీఈఓ దీక్షా రైన, ఆర్ అండ్ బీ ఎస్ఈ యాకుబ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. చందునాయక్, జిల్లా పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, డిపివో రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ సీఎం చంద్రబాబుతో మంత్రి తుమ్మల భేటీ

**పునర్విభజనలో ఆంధ్రాలో కలిసిన 5 గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడానికి సహకరించాలని కోరిన మంత్రి తుమ్మల**

**తిరుమలలో తెలంగాణ రాష్టానికి 5 ఎకరాల స్థలం కేటాయింపుకు విజ్ఞప్తి**

**ఖమ్మంలో టీటీడీ దేవస్థానం నిర్మాణానికి సహకరించండి**

**తెలుగు రాష్ట్రాల మధ్య సమన్వయంతో సాగుదాం**

**ఖమ్మం జిల్లా పెద్దవాగు మరమ్మత్తుల కోసం అయ్యే ఖర్చులో 85 శాతం నిధులను విడుదల చేయాలని మంత్రి అభ్యర్థన**

**సత్తుపల్లి కొవ్వూరు రైల్వే లైన్, పెనుబల్లి అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి కృషి చేయండి**

**భద్రాచలం ముంపు బారిన పడకుండా నిర్మించిన కరకట్టకి సంబంధించి ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భాగానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరిన మంత్రి తుమ్మల**



అమరావతి, ఖమ్మం, నేటి శుభోదయ :::తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి ఖమ్మం జిల్లాకు సంబంధిచిన సాగునీటి వసతులు, భక్తులు మరియు ప్రజల సౌకర్యానికి సంబంధించిన పలు కీలక విజ్ఞప్తులు చేసారు. రాష్ట్ర పునర్విభనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం మండలానికి ఆనుకుని ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అయిదు గ్రామపంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి వివరించారు. యేటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామపంచాయతీలు భౌగోళికంగా తెలంగాణ ప్రాంతాల మధ్యలో ఉండటం వల్ల ప్రజలు పరిపాలనా పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ గ్రామాలు గోదావరి నది, అటవీ ప్రాంతాల మధ్య ఉండటంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంక్లేవ్‌లా మారిపోయాయని, జిల్లా కేంద్రాలకు చేరుకోవడానికి ప్రజలు దాదాపు 8 గంటలు ప్రయాణించాల్సి వస్తోందని మంత్రి పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, పన్నులు, పరిపాలనా అనుసంధానం లోపం, భద్రతా సమస్యలు వంటి అంశాలు స్థానిక గిరిజన ప్రజల జీవన విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయని వివరించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి సంబంధించిన భూభాగాల్లో కొంత భాగం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉండటం వల్ల దేవస్థానం పరిపాలనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, భక్తులకు మెరుగైన సేవలు అందించాలంటే ఈ గ్రామాల విలీనం అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఈ చర్య కీలకమని తెలిపారు. అదే విధంగా, ఖమ్మం జిల్లాలోని పెద్దవాగు సాగునీటి ప్రాజెక్ట్ శాశ్వత మరమ్మత్తులు అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మొత్తం 16,000 ఎకరాలకు సాగునీరు అందుతుండగా, అందులో సుమారు 13,640 ఎకరాలు (85.25 శాతం ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, 2,360 ఎకరాలు (14.75 శాతం ) తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి అని తెలిపారు. ప్రాజెక్ట్ శాశ్వత పునరుద్ధరణకు సుమారు రూ.92.20 కోట్ల వ్యయం అంచనా వేయబడిందని, రెండు రాష్ట్రాలకు లబ్ది చేకూరుతున్న నేపథ్యంలో ఖర్చును 85:15 నిష్పత్తిలో భరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సాగు, జీవనాధారం ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడి ఉన్నందున తక్షణ ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ పరిధిలో గోదావరి వరద రక్షణ కరకట్టలోని 3వ స్లూయిస్ వద్ద గోడ దెబ్బతిన్న విషయం కూడా మంత్రి ప్రస్తావించారు. భద్రాచలం పట్టణాన్ని వరదల నుంచి రక్షించేందుకు నిర్మించిన ఈ రక్షణ గోడలో జరిగిన ఈ నష్టం భవిష్యత్తులో భారీ ప్రమాదానికి దారితీయొచ్చని పేర్కొన్నారు. కరకట్టలోని ఆ భాగం విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లడంతో నిర్వహణలో సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పటికే తెలంగాణ ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని మంత్రి తెలిపారు. తక్షణ సాంకేతిక పరిశీలన చేసి తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, రెండు రాష్ట్రాల సమన్వయంతో శాశ్వత పునరుద్ధరణ చర్యలు ప్రారంభించాలని కోరారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి అవసరమైన భూమి గుర్తింపు పూర్తైందని, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పనులు ప్రారంభించేందుకు అనుమతి ఇవ్వాలని మంత్రి కోరారు. స్థానిక భక్తుల దీర్ఘకాలిక ఆశయాన్ని నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. తిరుమలలో తెలంగాణ భక్తుల కోసం ప్రత్యేక యాత్రికుల భవనం నిర్మాణానికి సుమారు 5 ఎకరాల భూమి కేటాయించాలని మంత్రి ప్రతిపాదించారు. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో వసతి కొరతను తగ్గించి భక్తులకు సౌకర్యవంతమైన దర్శన అనుభవం కల్పించేందుకు ఈ ప్రాజెక్ట్ ఉపయోగపడుతుందని తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం పెంపొందిస్తే సాగునీరు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాలు మరియు మౌలిక వసతుల విస్తరణలో వేగవంతమైన పురోగతి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సత్తుపల్లి కొవ్వూరు రైల్వే లైన్, పెనుబల్లి అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ ప్రతిపాదనలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## జె.ఈ.ఈ మెయిన్స్ ఫలితాలలో తొలి అడుగులోనే విజయదుంధుభి మ్రోగించిన స్టెమ్‌స్పార్క్ కాలేజ్ విద్యార్థులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక శ్రీనగర్ కాలనిలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు జె.ఈ.ఈ. మెయిన్స్ ఫలితాలలో అద్భుతమైన ప్రతిభతో అత్యధిక పర్సంటైల్ సాధించి విజయదుంధుభి మ్రోగించారు. స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే జె.ఈ.ఈ. మెయిన్స్ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే పవన్‌సాయి వెంకట్ 97.80 పర్సంటైల్ సాధించి విజయఢంకా మ్రోగించడం జరిగింది. 97.80 పర్సంటైల్‌తో పాటు, జ్ఞానశ్రీ (95), నాగ కార్తికేయ (93), తరుణ్‌సాయి (91) పర్సంటైల్‌తో పాటు మరెంతో మంది విద్యార్థులు అత్యధిక పర్సంటైల్స్ సాధించడం జరిగింది. ఈ సంధర్భంగా స్టెమ్‌స్పార్క్ కాలేజ్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు అత్యధిక పర్సంటైల్స్ సాధించిన విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్జ్వల భవిష్యత్‌కు వారి లక్ష్యాలను సాధించడానికి స్టెమ్‌స్పార్క్ కాలేజ్ ఒక వారధిగా ఉంటుందని తెలియజేసారు. జె.ఈ.ఈ. మెయిన్స్, అడ్వాన్స్, ఎంసెట్ వంటి ప్రతిష్ఠాత్మక పోటీ పరీక్షలలో విజయాలను సాధించి ఐ.ఐ.టి., యన్.ఐ.టి మరియు ప్రతిష్ఠాత్మక ఇంజనీరింగ్ కాలేజీలలో అత్యధిక సీట్లు సాధించడమే లక్ష్యంగా తక్కువ మంది విద్యార్థులతో అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీని సమకూర్చి నిరంతర పర్యవేక్షణతో అత్యద్భుతమైన ఫలితాల సాధనకు కృషి చేస్తున్నామని తెలియచేశారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# కొత్త వరవడి షురూ

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల సర్పంచ్, మునిసిపల్ , కార్పొరేషన్ ఎన్నికలలో ఓడిపోయిన అభ్యర్థులు తాము ఇచ్చిన డబ్బులను తిరిగి రాబట్టుకుంటున్నారు. ఓటర్ లిస్ట్ లో పట్టుకుని ఇంటింటికి తిరిగి తమ ఓటు వేశారో లేదో ప్రమాణం చేయించుకొని ఓటు వేయనట్లయితే డబ్బులు తిరిగి తీసుకుంటున్నారు. కొందరు వారిచ్చిన డబ్బులను వస్తువులను తిరిగి ఇవ్వటానికి నిరాకరిస్తున్నారు. కొందరైతే స్వచ్ఛందంగానే తిరిగి ఇస్తున్నారు. మరి కొందరు ఓడిన నాయకులు నయానో భయానో ఓటర్ల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసుకుంటున్నారు. మరికొందరైతే చచ్చినోడికి వచ్చినంతే అని ఓటర్లు ఇచ్చిన దాంతో సంతృప్తి చెందుతున్నారు. కొందరు ఓటర్లు డబ్బులు తమకు డబ్బులు ఎందుకు ఇచ్చారు అని ఎందుకు తీసుకుంటున్నారని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు . ఓడిపోయినంత మాత్రాన డబ్బులు ఇవ్వాల్సిన అవసరం ఉందా అసలు నాకు ఎందుకు డబ్బులు ఇచ్చారు, పరలోభ పెట్టారని విమర్శిస్తున్నారు. ఓటర్లు తెలివి మీరారు నాయకులు తెలివి మీరారు ఏది ఏమైనాప్పటికీ భవిష్యత్ కాలంలో ఓడిపోయే నాయకుల దగ్గర నుంచి తీసుకుని డబ్బులు ఓటర్ తప్పకుండా ఇవ్వాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఓటర్ అత్యాశకు పోయి అందరి దగ్గర తీసుకుంటే ఓడిన వారికి తిరిగివాల్సిన కొత్త సంప్రదాయం మొదలైంది నాయకులకు ఓటర్లకు చెంపపెట్టు కనువిప్పు. (ఏ. ఆర్. రామారావు ఖమ్మం).

## ఖమ్మం నిజాంపేట రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహా శివరాత్రి ఉత్సవం



ఖమ్మం, నేటి శుభోదయ ::: శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి, శ్రీ భక్త ఆంజనేయ స్వామి వారి దేవస్థానం, రాతిదర్వాజ సెంటర్, నిజాంపేటలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘ బహుళ చతుర్దశి, ఆదివారం మహా శివరాత్రి పర్వదినం వైభవంగా జరిగింది. భక్తజనుల ఉత్సాహంతో కూడిన ఈ ఉత్సవంలో వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం 4 గంటలకు ప్రారంభమైన రుద్రాభిషేకం మధ్యాహ్నం 12 గంటల వరకు ఆధ్యాత్మిక భక్తి సౌరభంతో జరిగింది. ఉదయం 10 గంటల తర్వాత రుద్ర హోమం, భస్మాభిషేకం, బిల్వార్చన, విశేష పూజలు భక్తుల ఆకర్షణను ఆకర్షించాయి. సాయంత్రం 7 గంటలకు శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారికి శాంతి కళ్యాణం ఘనంగా జరిగింది. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో స్వామి వారికి చేసిన అభిషేకం ఉత్సవానికి ముగింపు దశలో తోడేటి లింగరాజు యాదవ్ మాట్లాడుతూ కార్యక్రమాలు చాలా బాగజరిగాయి భక్త బృందం ప్రతినిధులు ఈ ఉత్సవం స్థానిక భక్తులకు ఆనందకరమని, స్వామి కృప కోసం డివిజన్ ప్రజలకు పిలుపునీచారు. ఈ క్రమంలో చంద్రశేఖర్ శాస్త్రి, తోడేటి లింగరాజు యాదవ్, టీ మల్లికార్జున్, ఆలూరి శ్రీనివాస్, చంద్రకాణి రాము, బి నరేష్, ఏ అశోక్, వేల్పుల మహేష్, నరేందర్, కనకం శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి రుద్రాభిషేకం





ఖమ్మం, నేటి శుభోదయ ::: వాసవి క్లబ్ శివాలయం రాష్ట్ర అధ్యక్షులు, రామకృష్ణ, సెక్రటరీ శ్రీహరి ట్రెజరర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో, మహాశివరాత్రి రుద్రాభిషేకం చాలా గొప్పగా సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షులు కడ వెండి శ్రీనివాస్ విచ్చేసి, శివరాత్రి గురించి చక్కగా వివరించారు. వాసవి క్లబ్ శివాలయం స్టేట్ వారు అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ ను బాగా చేస్తున్నారని, ఈ సంవత్సరం అంతర్జాతీయ అధ్యక్షులు సిద్ధా ప్రకాష్ రావు, విక్టరీ హిస్టరీ పేరుతో కోట్ల రూపాయల కార్యక్రమాల్ని, భారతదేశం మరియు 23 దేశాల్లో కార్యక్రమాలు చేపట్టారని, ఖమ్మం భద్రాద్రి జిల్లా గవర్నర్ చారు గుండ్ల శ్రీనివాస్ చక్కగా కార్యక్రమాలను, చేయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ మోహన్ దాస్, జోన్ చైర్మన్ దాస శ్రీనివాసరావు, ఓంకార్, సెక్రెటరీ పుల్లరావు, జిల్లా జెడ్.సి విశ్వనాథం, పొలా హరనాథ్, మరియు కోడుమూరి మోహన్ రావు, రాయపూడి ఫణి రాజ్ కుమార్, రామకృష్ణ, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ చైర్మన్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, సి.ఓ చైర్మన్ గోళ్ళ రాధాకృష్ణ, ఐ.పి.సి కడవెండీ గుప్తా పాల్గొన్నారు. వల్లాల యుగేందర్ సేఠ్టి, సత్య సాయి బాబా సభ్యులు మరియు అధిక సంఖ్యలో మహిళలు, పాల్గొన్నారు.

## శివరాత్రి వేళ ధ్యానలింగేశ్వరుని కృపకు భక్తుల సందడి



నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ) ఫిబ్రవరి 16.: భీంగల్ పట్టణ ప్రాంతంల్లో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు సోమవారం శ్రీ ధ్యాన లింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో ఉపవాసాలు విరమించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఈ ఆలయనికి శతాబ్దల చరిత్ర ఉందని ఆలయ అర్చకులు తెలిపారు. సుమారు నాలుగు వందల సంవత్సరల ప్రాచీనత కలిగిన ఈ క్షేత్రంలో దండ కారణ్యం మార్గంలో సంచరించిన శ్రీ రామచంద్రుడు మార్గమధ్యలో లింగ ప్రతిష్ఠాపన చేసినట్టు చరిత్ర పరిశోధకులు పేర్కొన్నారు. అదే లింగంని పోలి ఉన్న ఈ ధ్యాన లింగేశ్వర ఆలయంలో ఉందని చరిత్రకారులు తెలిపారు. రజకార్ కాలంలో శిథిలావస్థకు చేరిన ఆలయన్ని, తరువాత భక్తుల సహకారంతో పునరుద్ధరించి, కోరిన కోరికలు తీర్చే పవిత్ర క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ ధ్యానం చేసిన భక్తుల మనోభిలషలు నెరవేరుతయని విశ్వాసంతో ప్రతి సంవత్సరం భారీగా భక్తులు తరలివస్తున్నారు. అయితే భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో తగిన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం, దాతలు సహకరించాలని ఆలయ అర్చకులు విజ్ఞప్తి చేశారు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.గాంధీజీ చూపిన అహింసా మార్గంలో 14 ఏళ్ల పాటు మహోద్యమాన్ని నడిపి దేశంలోని అన్ని పార్టీలను మెప్పించి,ఒప్పించి చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర కొనియాడారు.ప్రజల చిరకాల కోరికను నెరవేర్చడమే కాక తొలి ముఖ్యమంత్రిగా సుపరిపాలన అందించి తెలంగాణను అన్ని రంగాలలో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దిన దార్శనికులు కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర తన ప్రకటనలో పేర్కొన్నారు.మిషన్ కాకతీయ పథకాన్ని చేపట్టి చెరువులు,కుంటలను పునరుద్ధరించి భూగర్భ జలాల మట్టాలను పెంచారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మింపజేసి తెలంగాణను ఆకుపచ్చగా, సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన మహానేత కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర శ్లాఘించారు.మిషన్ భగీరథ ద్వారా ప్రజలందరికి పరిశుభ్రమైన తాగునీరందించారని, రైతుబంధు,రైతుబీమా పథకాలను కేసీఆర్ రూపొందించి విజయవంతంగా అమలు చేసి ఐక్యరాజ్యసమితి (యుఎన్వో),ఎంఎస్ స్వామినాథన్ వంటి సుప్రసిద్ధ శాస్త్రవేత్తల ప్రశంసలు అందుకున్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.దళితబంధు ప్రవేశపెట్టి ఎస్సీల జీవితాలలో వెలుగులు నింపారని,ఎస్టీల రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచిన బహుజనుల పక్షపాతి కేసీఆర్ అని ఎంపీ వద్దిరాజు ప్రస్తుతించారు.దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయులు భారతరత్న డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని నెలకొల్పడమే కాక, అధునాతనంగా నిర్మించిన సచివాలయానికి ఆయన పేరు పెట్టి గౌరవించారని ఎంపీ వద్దిరాజు చెప్పారు.అన్ని వర్గాల వారికి కార్పోరేట్ స్థాయిలో ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యనందించేందుకు పెద్ద సంఖ్యలో గురుకులాలు నెలకొల్పిన వైతాళికులు చంద్రశేఖర రావు అని ఎంపీ రవిచంద్ర వివరించారు.కేసీఆర్ మార్గదర్శనంలో కేటీఆర్ ఐటీ,ఫార్మా రంగాలతో పాటు హైదరాబాద్ నగరాన్ని ప్రగతిపథాన పరుగులు పెట్టించారని, హరీష్ రావు వైద్యాన్ని అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువ చేశారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తెలంగాణ ఏర్పాటుకు ముందు హైదరాబాద్ నుంచి ఐటీ రంగం ఎగుమతులు కేవలం 57 వేల కోట్ల రూపాయలు మాత్రమే గాక,2023-24 నాటికి 2లక్షల72వేల76 కోట్లకు 299% శాతం పెరగడం కేసీఆర్ పాలనాదక్షతకు ప్రబల నిదర్శనమని ఎంపీ వద్దిరాజు తెలిపారు.ఫార్మా ఉత్పత్తుల ఎగుమతులు 2019-20లో 34,800 కోట్ల రూపాయలు కాగా,2023-24 నాటికి 36,893 కోట్ల రూపాయలకు చేరుకున్నాయని చెప్పారు.తలసరి ఆదాయం 2014-15లో 1,24,104 రూపాయలు కాగా,2024-25 నాటికి 3,87,000 రూపాయలకు చేరుకోవడం కేసీఆర్ ఘనతే అని ఎంపీ రవిచంద్ర వివరించారు. మహనీయులు భారతరత్న డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ చూపిన రాజ్యాంగ స్ఫూర్తితో రాష్ట్రాన్ని సాధించడమే కాక పదేళ్లు సుపరిపాలన అందించి అన్ని రంగాలలో బంగారుమయంగా తీర్చిదిద్దిన కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని ఎంపీ రవిచంద్ర కీర్తించారు.మహనీయులు కేసీఆర్ ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకుంటూ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.

## పార్వతి పరమేశ్వర కళ్యాణం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 16 ఫిబ్రవరి : పరమేశ్వరుడి గుట్ట వికారాబాద్ మండలంలోని పులుసుమామిడి గ్రామ పరిధిలో ఉన్న పరమేశ్వరుడి గుట్టపై మహాశివరాత్రి సందర్భంగా ఘనంగా నిర్వహించిన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవంలో వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఈ కళ్యాణోత్సవం భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. గ్రామస్తులు, పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పార్వతీ పరమేశ్వరుల దివ్య కళ్యాణాన్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణాన్ని నిర్వహించగా, భక్తులు హారతులు సమర్పించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేదిగా, సమాజంలో శాంతి, ఐక్యతకు దోహదపడేదిగా పేర్కొన్నారు. పరమేశ్వరుడి కటాక్షంతో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా పరమేశ్వరుడి గుట్ట భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.



## పార్వతీ పరమేశ్వర కళ్యాణంలో పట్టువస్త్రాలు సమర్పించిన అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ) ఫిబ్రవరి 16.: సిరికొండ మండల కేంద్రంలోని దట్టమైన అడవుల్లో వెలిసిన శ్రీ పర్వత వర్ధిని సహిత లోంక రామలింగేశ్వర స్వామి మహాక్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఏర్పాట్లతో ముస్తాబైంది. ఈ మహాక్షేత్రంలో మొదటి రోజు స్వామి వారి శివ కళ్యాణం కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారయణ కళ్యాణ మహోత్సవనికి సంబంధించిన పట్టువస్త్రాలు, కొంత నగదును సమర్పించారు అని మండల బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాజేశ్వర్, జిల్లా నాయకులు నక్క రాజేశ్వర్, రాజేశ్వర్, రంజిత్, తాళ్ళ శ్రీనివాస్, మహేందర్, ఆలయ కమిటీ సభ్యులు దాసరి మారుతి, ఆలయ ప్రధాన అర్చకులు దండల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతరాం

శ్రీకాళహస్తి.ఫిబ్రవరి 16: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబరు వైద్యం శాంతారాం దంపతులు శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి విచ్చేశారు.వారికి శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి స్వాగతం పలికారు.అనంతరం ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, పాలకమండలి సభ్యులు కొప్పర్ల నాగరాజు, తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,శ్రీకాళహస్తి నాయి బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ డి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి

నంద్యాల, ఫిబ్రవరి 16 :- ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై మొత్తం 100 దరఖాస్తులు స్వీకరించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమా మహేశ్వరి తదితర శాఖల అధికారులు పాల్గొని ప్రజల అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ, ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖలకు సరైన విధంగా కేటాయించాలని సూచించారు. నిర్ణీత సేవా ప్రమాణాల గడువు (ఎస్ఎల్ఏ) దాటి పోకుండా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పరిష్కరించిన అర్జీలపై అర్జీదారుల సంతృప్తి స్థాయిని కూడా సమీక్షిస్తున్నట్లు తెలిపారు. అలాగే రీఓపెన్ అయ్యే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం అందించాలన్నారు.

### రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 34 అర్జీల స్వీకరణ

భూసంబంధిత సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్స్‌ను ఏర్పాటు చేసినట్లు డీఆర్ఓ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని చెప్పారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 34 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో అడంగల్ సవరణలకు సంబంధించినవి -8, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి - -3, అసైన్డ్ భూములు, భూఆక్రమణలకు సంబంధించినవి - 4, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్‌కు సంబంధించినవి - 17, సర్వే, రీ-సర్వేకు సంబంధించినవి - 2 అన్ని దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరిస్తామని డిఆర్ఓ స్పష్టం చేశారు.

## ఆలయ విమాన గోపురానికి ఘనంగా పాగాలంకరణ

శ్రీశైలం / నంద్యాల,ఫిబ్రవరి 16 :- శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మల్లికార్జున స్వామివారికి ఆలయ విమాన గోపురంపై పాగాలంకరణ ఘనంగా నిర్వహించారు. లింగోద్భవ సమయానికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం వైభవంగా జరిగింది.చీరాల వాస్తవ్యులు పృథ్వి వెంకటేశ్వర్లు సంతతి పృథ్వి సుబ్బారావు భక్తిశ్రద్ధలతో 365 రోజుల పాటు ప్రతిరోజూ ఒక మూర చొప్పున నేత నేసి సిద్ధం చేసిన పాగాను స్వామివారికి సమర్పించారు. ఆలయ సాంప్రదాయ పద్ధతులనుసరించి సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ పాగాలంకరణ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఈ సందర్భంగా భక్తులు ఏకస్వరంతో శివనామస్మరణ చేస్తూ క్షేత్రాన్ని మార్మోగించారు. అనంతరం నాగలకట్ట సమీపంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్ల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రమణీయంగా, కమనీయంగా, నయనానందకరంగా జరిగిన ఈ కల్యాణ మహోత్సవాన్ని దర్శించేందుకు అశేష భక్తజన వాహిని తరలివచ్చింది. సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలు భక్తులకు కన్నుల పండుగగా నిలిచాయి. ఈ ఉత్సవ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తిక్, దేవస్థానం బ్రహ్మోత్సవాల చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్.ఎస్. చంద్రశేఖర్ ఆజాద్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి అమ్మవార్ల రథోత్సవం వైభవంగా నిర్వహణ



శ్రీశైలం / నంద్యాల, ఫిబ్రవరి 16 :- శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి అమ్మవార్ల రథోత్సవం భక్తి శ్రద్ధల మధ్య వైభవోపేతంగా, కనుల పండుగగా నిర్వహించబడింది. వేలాది మంది భక్తులు పాల్గొని "హర హర మహాదేవ" నినాదాలతో క్షేత్రాన్ని మార్మోగించారు. ఉత్సవ మూర్తులైన స్వామి అమ్మవార్లను ప్రత్యేక అలంకరణలతో రథంపై ప్రతిష్టించి ఆలయ ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగించారు. అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. ముందుగా సంప్రదాయాన్ని అనుసరించి రథోత్సవానికి ముందుగా రథాంగపూజ, రథాంగహోమం, రథాంగబలి కార్యక్రమాలు ఆగమశాస్త్ర విధానానుసారం నిర్వహించబడ్డాయి. రథాంగబలి కార్యక్రమంలో వసంతంతో నింపిన గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, కుంభం (అన్నం రాశి)లను సాత్వికబలిగా సమర్పించడం జరిగింది. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను రథంపైకి వేంచేబు చేయించి వేదఘోషాలు, మంగళవాయిద్యాలు, శివనామస్మరణల మధ్య రథోత్సవం ప్రారంభమైంది. భక్తులు హారతులతో, జైజైధ్వనులతో స్వామి అమ్మవార్లను దర్శించుకునున్నారు. ఈ రథోత్సవ దర్శనం వలన సర్వపాపాలు తొలగిపోతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని శాస్త్రోక్త విశ్వాసం. రథోత్సవాన్ని పురస్కరించుకొని రథాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. బంతి, చామంతి, గులాబీలు, కాగడాలు, కనకాంబరాలు, చాందిని, గ్లాడియోలస్, కార్నియా, ఆస్టర్స్ తదితరంగా మొత్తం 11 రకాల సుగంధ పుష్పాలతో రథాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. రాత్రివేళ వెలుగుల కాంతుల్లో రథం మరింత ఆకర్షణీయంగా కనువిందు చేసాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి రథోత్సవ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రథోత్సవ మార్గమంతా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగించబడింది. ట్రాఫిక్‌ను సమర్థవంతంగా మళ్లిస్తూ భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ వివిధ శాఖల మధ్య సమన్వయం చేస్తూ సేవా కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. భక్తులకు అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదాల పంపిణీ, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా సూచనలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ రథోత్సవం శ్రీశైల క్షేత్ర మహిమను మరింత చాటిచెప్పింది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని దైవానుగ్రహం పొందారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో చేపట్టిన విస్తృత ఏర్పాట్లతో ఉత్సవం విజయవంతంగా ముగిసింది.

# రోదసిలో నిఘా యుద్ధం!

## అంతరిక్షంలో ఉపగ్రహాలతో దేశాల నిఘా యుద్ధం
## వైరి దేశాల శాటిలైట్లపై దృష్టి సారించిన వైనం



జేమ్స్‌బాండ్ సినిమాల్లో హీరో అలవోకగా ఖండాలన్నీ చుట్టేస్తుంటాడు. చట్టవ్యతిరేక, విద్రోహ సంస్థల గుట్టుమట్లు రట్టుచేసి భారీ ఉపద్రవాలను అడ్డుకుంటాడు. శత్రువుల రహస్య స్థావరాలను నేలమట్టం చేస్తుంటాడు. ఈ నిఘా పోరు 21వ శతాబ్దపు వాస్తవిక ప్రపంచంలో భూమిని దాటేసి ఏకంగా అంతరిక్షానికి చేరింది! ఇంతకాలం నేలల తేమ శాతం, అతివృష్టి, అనావృష్టి, భూకంపాలు తదితరాలపై అధ్యయం చేస్తూ వచ్?చన ఉపగ్రహాలు నిఘా కార్యకలాపాల్లో తలమునకలు అవుతున్నాయి. వైరి దేశాల ఉపగ్రహాలపై కన్నేస్తున్నాయి. ఏ సమయంలో ఏ దేశంపై ఎందుకు తిరగాడుతున్నాయో కూపీ లాగుతున్నాయి. ప్రధాన దేశాలన్నీ దాదాపుగా ఇదే బాటపట్టడంతో ఇప్పుడు అంతరిక్షంలో సరికొత్త శాటిలైట్ నిఘా యుద్ధానికి తెర లేచింది. బెంగళూరుకు చెందిన దిగంతర సంస్థ ఒకటి ఇటీవల ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్?కకు చెందిన స్టార్‌లింక్ శాటిలైట్ల జాడను విజయవంతంగా కనిపెట్టడం తెలిసిందే. హైదరాబాద్‌కు చెందిన అజిస్టా స్పేస్ సంస్థ ఏకంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం( ఐఎస్ఎస్) ఎప్పుడు, ఎక్కడ తిరుగుతోందో కనిపెట్టి ఔరా అనిపించింది. వీటిని ఒకరకంగా ఇతర ఉపగ్రహాలపై నిఘా ఘటనలుగానే చెప్పొచ్చు. శత్రు ఉపగ్రహాల జాడను కనిపెట్టేందుకు సరికొత్త 'స్పేస్ సిచ్యువేషనల్ అవేర్‌నెస్' (ఎస్ఎస్ఏ) పరిజ్ఞానం ఇప్పుడు కీలకంగా మారింది. రెండు ఉపగ్రహాలు పొరపాటున ఢీకొనే ఆస్కారాన్ని తప్పించడమే గాక వాటి సిగ్నళ్లను జామ్ చేయడం, శాటిలైట్‌ను ధ్వంసం చేయడాన్ని నిలువరించడం కోసం ముందు ప్రత్యర్థి ఉపగ్రహాలు ఎక్కడున్నాయో కనీసం పక్కాగా తెలిసి ఉండాలి. ఈ కారణంగా కూడా నింగిలో నిఘా నేత్రాన్ని తెరవాల్సిన అనివార్యత దేశాలకు ఏర్పడిందని ఇండియన్ స్పేస్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) ఏకే భట్ అన్నారు. ఈ నేపథ్యంలో 'స్పైయింగ్ ఇన్ స్కై' ఇప్పుడిక ఎంతమాత్రమూ సైన్స్‌ఫిక్షన్ స్థాయికి పరిమితం కాలేదు. భూమిపై జేమ్స్‌బాండ్ చేసి పనినే ఇప్పుడు ఆకాశంలో కృత్రిమ ఉపగ్రహాలు విస్తృతస్థాయిలో చేయబోతున్నాయి. ఇందులో ఆధిపత్యం ఎవరితో భవిష్యత్తులో తేలిపోనుంది.

### ఎవరు గమనిస్తున్నారో తెలిసుండాలి

"కమ్యూనికేషన్, సైనిక, పౌర, పరిశోధనావసరాల కోసం ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నా అవి రహస్య పనులనూ చేస్తున్నాయి. ఇతర దేశాల ఉపగ్రహాలు భారత్‌లోని ఏఏ భూభాగాలపై ఎందుకు తిరుగుతున్నాయో కచ్?చతంగా మనకు తెల్సి ఉండాల్సిందే. ఇది నిఘా, వ్యూహాత్మక ఆపరేషన్లకు అత్యంత కీలకం. అందుకే శత్రు దేశాల ఉపగ్రహాలపై నిఘా పెట్టాల్సిన అవసరం ఏర్పడింది" అని అజిస్టా స్పేస్‌లో స్పేస్‌క్రాఫ్ట్ ఇంజనీరింగ్ విభాగ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ భరత్ సింహా రెడ్డి చెప్పారు. "ఉక్రెయిన్--రష్యా యుద్ధం మొదలు ఆపరేషన్ సిందూర్‌దాకా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధ్?దలకు కీలక సమాచారం ఉపగ్రహాల నుంచే అందింది. కమ్యూనికేషన్స్, ఇంటెలిజెన్స్, నేవిగేషన్, టార్గెట్ ఇలా అన్ని విభాగాలను పటిష్టంచేయడంలో శాటిలైట్లే కీలక పాత్ర పోషించాయి" అని దిగంతర సీఈఓ, వ్యవస్థాపకులు అనిరుధ్ శర్మ అన్నారు.

### సామర్థ్యాన్ని పెంచుకుంటున్న భారత్

స్పేస్ సిచ్యువేషనల్ అవేర్‌నెస్ (ఎస్ఎస్ఏ)లో ప్రైవేట్ భాగస్వాములను ప్రోత్సహిస్తూ భారత్ అంతర్జాతీయ నిఘా సామర్థ్యాన్ని పెంచుకుంటోంది. ఏటా ఆరు నుంచి పది ఉపగ్రహాలను తయారు చేసేలా అజిస్టా సంస్థ కొత్త ఎలక్ట్రో--ఆప్టికల్ పేలోడ్ తయారీ కర్మాగారాన్ని నిర్మిస్తోంది. ఇది 2027 ద్వితీయార్థంలోపు ప్రారంభం కావచ్చు. శత్రువులు ప్రయోగించే క్షిపణుల జాడను శాటిలైట్ ద్వారా గుర్తించే కొత్త ఉపగ్రహాన్ని 2027లోపు ప్రయోగిస్తామని ఈ సంస్థ తెలిపింది. అంతరిక్షంలో అర్లీ వార్?నంగ్ సిస్టమ్‌ను ఇది మరింత పటిష్టపరచనుంది. సాంప్రదాయకంగా భూతలంపై రాడార్ వ్యవస్థలు, ఆకాశంలో చక్కర్లు కొట్టే నిఘా విమానాలకు తోడుగా ఇప్పుడు అంతరిక్షంలోనూ నిఘా ఉపగ్రహాల రాకతో భారత రక్షణ వ్యవస్థ మరింత పటిష్టం కాబోతోంది.

# దేశంలో 40% మందిలో ఫ్యాటీ లివర్!

## విస్మయకర గణాంకాలు బయటపెట్టిన లాన్సెట్ నివేదిక



స్పెషల్ డెస్క్: దేశంలో కాలేయ సంబంధిత సమస్యలతో బాధపడే వారి సంఖ్య ప్రమాదకర స్థాయిలో పెరుగుతోంది. దాదాపు 40 శాతం మంది భారతీయులు ప్రస్తుతం ఫ్యాటీ లివర్ (కొవ్వు పేరుకుపోయిన కాలేయం) సమస్యను ఎదుర్కొంటున్నారని తాజా అధ్యయనం వెల్లడించింది. భారతీయులలో తక్కువ బరువు ఉన్నప్పటికీ పొత్తికడుపు భాగంలో ఎక్కువగా కొవ్వు పేరుకుపోయి ఉంటోందని.. ఇది శరీరంలో ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తోందని నివేదిక పేర్కొంది. మద్యపానం అలవాటు లేని వారిలోనూ ఈ వ్యాధి కనిపిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.

### అధ్యయనంలో తేలిన అంశాలివీ..

లాన్సెట్ (ఆగ్నేయాసియా) జర్నల్‌లో ప్రచురితమైన ఫెనోమ్ ఇండియా అధ్యయనం ప్రకారం.. దేశవ్యాప్తంగా 2023 డిసెంబర్ నుంచి 2024 జూన్ మధ్య 27 నగరాల్లో జరిపిన పరిశోధనలో సుమారు 38.9 శాతం మందిలో ఆల్కహాల్‌తో సంబంధం లేని మెటబాలిక్ డిస్‌ఫంక్షన్-అసోసియేటెడ్ స్టీటోటిక్ లివర్ డిసీజ్ (ఎంఏఎస్ఎల్‌డీ) ఉన్నట్లు తేలింది. కాలేయం గట్టిపడటం లేదా మచ్చలు పడటం (ఫైబ్రోసిస్) ముప్పు సాధారణ వ్యక్తుల్లో 1.7% మందిలో ఉంది. ఇప్పటికే ఎంఏఎస్ఎల్‌డీ సమస్య ఉన్నవారిలో లివర్ ఫైబ్రోసిస్ 6.3 శాతం మందిలో.. అంటే దాదాపు 4 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. మొత్తంగా 2.4 శాతం మందిలో ఫైబ్రోసిస్ లక్షణాలు కనిపించాయి.

### సైలెంట్ కిల్లర్..

గతంలో నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్‌గా పిలిచే ఈ సమస్యను ఇప్పుడు ఎంఏఎస్-ఎల్‌డీగా పిలుస్తున్నారు. ఆందోళనకరమైన విషయం ఏమిటంటే ఈ సమస్య ఉన్న వారిలో చాలా మందికి తమ కాలేయం దెబ్బతింటోందనే విషయం ప్రాథమిక దశలో తెలియదు. ఈ వ్యాధి కాలేయాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఎంఏఎస్ఎల్‌డీ కాలేయాన్ని మాత్రమే ప్రభావితం చేయదు. టైప్--2 డయాబెటిస్, గుండెజబ్బులు, మూత్రపిండాల సమస్యలకు దారితీస్తోంది. దేశ జనాభాలో గణనీయమైన శాతం మందిలో లివర్ ఫైబ్రోసిస్ లక్షణాలు కనిపిస్తున్నాయి. ఇది కాలేయం గట్టిపడే (స్కారింగ్) ప్రక్రియకు ప్రారంభ దశ. దీన్ని గమనించకుండా నిర్లక్ష్యం చేస్తే అది కాలక్రమేణా కాలేయం పూర్తిగా దెబ్బతినే సిర్రోసిస్ లేదా ప్రాణాంతక కాలేయ కేన్సర్‌కు దారితీసే ప్రమాదాన్ని పెంచుతుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. దేశ జనాభా విస్తృతిని, వేగంగా పెరుగుతున్న మధుమేహం, స్థూలకాయం కేసులను పరిగణనలోకి తీసుకుంటే ఫ్యాటీ లివర్ రోగుల స్థాయి ఆందోళనకరమని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. మధుమేహం, స్థూలకాయం, రక్తపోటు వంటి జీవక్రియ సంబంధిత సమస్యలే ఫ్యాటీ లివర్‌కు ప్రధాన మూలాలని పరిశోధకులు స్పష్టం చేశారు. సరైన జీవనశైలి, పౌష్టికాహారం, క్రమం తప్పకుండా వ్యాయామంచేయడం ద్వారా దీనిని నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.



# ఆల్'ఇంటి'యా రేడియో!

వన్స్ అ పాన్ ఏ టైమ్ రేడియో అంటే... ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ కాదు. మన కుటుంబసభ్యురాలు! ?ద్దుటే సుప్రభాతంతో నిద్ర లేపి, ప్రపంచంలో, దేశంలో ఏ మూలన ఏం జరుగుతుందో చెప్పి, బుర్ర హీటెక్కి పోకుండా చల్లని పాటలు వినిపించి... ఒక్కటా రెండా... రేడియో అంటే అంతులేని అపురూపమైన జ్ఞాపకాల సంపద....

### ఆకాశవాణి--రజని

మన ఆకాశవాణిని జనరంజకం చేసిన వారిలో బాలాంత్రపు రజనీకాంతరావు ఒకరు. ఆకాశవాణిలో స్వరకర్తగా, గీతరచయితగా, సంచాలకునిగా పలు బాధ్యతలు నిర్వహించారు. లలిత సంగీతాన్ని ఆకాశవాణి వేదికగా జనరంజకం చేశారు. 1947 ఆగస్ట్ 15 భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అర్ధరాత్రి, ప్రధాని నెహ్రూ ప్రసంగం తరువాత రజని రచించి, స్వర పరిచిన 'మాదీ స్వతంత్రదేశం' ప్రసారం అయింది.

99%: ఆకాశవాణిగా ప్రసిద్ధమైన ఆల్ ఇండియా రేడియో (ఏఐఆర్) ప్రపంచంలో అతి పెద్ద ప్రసార సంస్థలలో ఒకటి. 23 భాషలలో, 179 మాండలికాలలో మన దేశంలోని 99 శాతం మందికి చేరువైంది.

ఆకాశవాణి -- ఆధ్యాత్మికం -- ఉషశ్రీ

రామాయణ, భారత, భాగవతాలను ఆకాశవాణి వేదికగా సామాన్యులకు చేరువ చేశారు ఉషశ్రీ. భగవద్గీత, సుందరకాండలను అందరికీ అర్థమయ్యేలా చెప్పారు. ఆయన నిర్వహించిన 'ధర్మసందేహాలు' కార్యక్రమం చాలా జనాదరణ పొందింది. పౌరాణికాలకు సంబంధించి ఎంత జటిలమైన విషయాన్ని అయినా సులభంగా అర్థమయ్యేలా చెప్పడంలో ఆయనకు ఆయనే సాటి.

1923: బాంబే రేడియో క్లబ్ కార్యక్రమాలతో 1923లో ప్రసారాలు ప్రారంభమయ్యాయి. మొదటి న్యూస్ బులెటిన్ జనవరి 19, 1936లో ప్రసారం అయింది.

ఆకాశవాణి--మహానటి

మహానటి సావిత్రి సమర్పించిన జనరంజని ప్రత్యేక కార్యక్రమం 1979లో ఉగాది రోజున ప్రసారం అయింది.

సిగ్నేచర్ ట్యూన్ శివరంజని

శివరంజని రాగం ఆధారంగా వాల్టర్ కౌప్‌మన్ ఆల్ ఇండియా రేడియో సిగ్నేచర్ ట్యూన్‌ను స్వరపరిచారు. వయోలిన్‌పై వాయించారు.

జనం మెచ్చిన జనరంజని

శ్రోతలు కోరిన పాటల కార్యక్రమం 'జనరంజని' అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమాలలో ఒకటి. ఆదివారాలు, పండగ రోజుల్లో ప్రత్యేక జనరంజని

కార్యక్రమాలు ప్రసారమయ్యేవి.




బారిష్టర్ పార్వతీశం రాకతో రేడియో నవ్వింది!

మొక్క పాటి ప్రసిద్ధ హాస్య నవల 'బారిస్టర్ పార్వతీశం' ఆకాశవాణిలో అత్యంత ప్రజాదరణ పొందిన నాటకాల్లో ఒకటి.

రేడియోలో వేటూరి

విజయవాడ కేంద్రం ద్వారా ప్రసారమైన వేటూరి సంగీత రూపకం 'సిరికాకొలను చిన్నది' అద్భుతమైన ఆడియో నాటిక. ఈ సంగీతక రూపకానికి పెండ్యాల నాగేశ్వరరావు సంగీతం అందించారు.

థీమ్ 2026

ఈ సంవత్సరం 'వరల్డ్ రేడియో డే' థీమ్...'రేడియో అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్: ఏఐ ఈజ్ ఏ టూల్, నాట్ ఏ వాయిస్'

# భారత్ 'రుద్ర' రూపం

## పాకిస్తాన్‌పై మరో విజయం
## 61 పరుగులతో టీమిండియా గెలుపు
## ఇషాన్ కిషన్ మెరుపు బ్యాటింగ్
## 'సూపర్-8'కు భారత్ అర్హత



'విక్రమార్కుడు మళ్లీ వెనక్కి వెళ్లి ఆ శవాన్ని భుజాన వేసుకొని మళ్లీ నడక సాగించాడు... చందమామ కథలో బేతాళ ప్రశ్నకు విక్రమార్కుడు సరైన సమాధానం ఇవ్వగానే బేతాళుడు మళ్లీ చెట్టెక్కటం... 'బేతాళ పంచ విశతి'లో మళ్లీ మళ్లీ ఇదే దృశ్యం, ఇదే సంవాదం... భారత్, పాకిస్తాన్ మధ్య వరల్డ్ కప్‌లో మ్యాచ్ అంటే దీనికి సరిగ్గా సరిపోతుంది! ఐసీసీ టోర్నీలో ఇరు జట్ల మధ్య మ్యాచ్ తేదీ ప్రకటనతో హడావిడి మొదలు... ప్రత్యక్షంగా మైదానంలో చూడాలనుకునే అభిమానుల ఏర్పాట్లు ఒక వైపు... ప్రసారకర్తల ప్రకటనలు మరోవైపు... వ్యాఖ్యాతలు, విశ్లేషకుల తీవ్ర చర్చ... మ్యాచ్ సమీపిస్తున్న కొద్దీ ఎన్నో కథలు, కథనాలు, వివాదాలు... ఈ మ్యాచ్ లేకపోతే క్రికెట్ లేదన్నట్లుగా ఏమార్పు... ఒక రకమైన యుద్ధ వాతావరణం... ఇరు జట్ల బలాబలాల మధ్య ఉన్న అంతరం గురించి అందరికీ తెలుసు... ఫలితం ఎలా రావచ్చో కూడా అంచనాకు రావచ్చు... అయినా సరే మ్యాచ్ గురించి హంగామా... చివరకు ఎప్పటిలాగే భారత్‌దే విజయం.

పిచ్ బ్యాటింగ్‌కు తగినంత అనుకూలంగా లేదు... బంతి ఆగుతూ నెమ్మదిగా వస్తోంది. భారత్ ఇన్నింగ్స్ రెండో అర్ధభాగంలో ఇది కనిపించింది కూడా. కానీ ఆరంభంలో ఇషాన్ కిషన్ చూపించిన దూకుడు పిచ్‌ను లెక్కలోకి తీసుకోవాల్సిన అవసరం లేకుండా చేసింది. మిగతా జట్టంతా కలిసి ఎక్స్‌ట్రాలు సహా 80 బంతుల్లో 98 పరుగులు రాబడితే... ఇషాన్ ఒక్కడే మిగిలిన 40 బంతుల్లో 77 పరుగులు చేసి మ్యాచ్‌లో అసలు తేడా ఏంటో చూపించాడు. టి20 వరల్డ్ కప్‌లో పాకిస్తాన్‌పై అత్యధిక స్కోరు నమోదు చేసిన తర్వాత ప్రత్యర్?థని నిలువరించడం భారత్‌కు ఏమాత్రం కష్టం కాలేదు. ఆరుగురు బౌలర్లు కనీసం ఒక్క వికెట్ అయినా పడగొట్టగా, సమష్టి ప్రదర్శనతో పాక్‌ను టీమిండియా కుప్పకూలి?చంది. ఐదు ఓవర్ల లోపే టాప్--4 వికెట్లు కోల్పోయిన పాక్ కోలుకోలేకపోయింది. అసలు పాకిస్తాన్ తమకు ఏమాత్రం పోటీ కాదన్నట్లుగా నిరూపిస్తూ భారత్ ఏకపక్షంగా ఘన విజయం అందుకుంది.



కొలంబో: టి20 ప్రపంచకప్‌లో పాకిస్తాన్‌పై భారత్ తమ ఆధిక్యాన్ని మరింత పెంచుకుంది. ఇప్పటి వరకు 7--1తో పైచేయి ఉండగా ఇప్పుడు ఎనిమిదోసారి పాక్‌ను విశ్వవేదికపై మట్టికరిపించింది. భారత్ ముందు పాక్ ఏమాత్రం నిలవలేకపోవడంతో ఊహించిన ఫలితమే వచ్?చంది. ఆదివారం జరిగిన గ్రూప్ 'ఏ' మ్యాచ్‌లో భారత్ 61 పరుగుల తేడాతో పాకిస్తాను చిత్తు చేసింది. టి20ల్లో పాక్‌పై భారత్‌కు ఇదే అతి పెద్ద విజయం. టాస్ గెలిచి పాకిస్తాన్ ఫీల్డింగ్ ఎంచుకోగా... ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఇషాన్ కిషన్ (40 బంతుల్లో 77; 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగగా, సూర్యకుమార్ యాదవ్ (29 బంతుల్లో 32; 3 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. పాక్ బౌలర్లలో సయీమ్ అయూబ్ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం పాకిస్తాన్ 18 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూలింది. ఉస్మాన్ ఖాన్ (34 బంతుల్లో 44; 6 ఫోర్లు, 1 సిక్స్) మినహా అంతా విఫలమయ్యారు. వరుసగా మూడో విజయంతో భారత్ 'సూపర్ ఎయిట్స్'కు అర్హత సాధించింది. అహ్మదాబాద్‌లో బుధవారం జరిగే తమ చివరి లీగ్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో భారత్ తలపడుతుంది. ఆసియా కప్ తరహాలోనే తమ నిర్ణయాన్ని కొనసాగిస్తూ ఈ మ్యాచ్‌లో కూడా పాక్ కెపట?టన్ సల్మాన్ ఆఘాకు భారత సారథి సూర్యకుమార్ 'షేక్ హ్యాండ్' ఇవ్వలేదు. భారత్ చేతిలో భారీ ఓటమితో పాకిస్తాన్ 'సూపర్--8' అవకాశాలపై తీవ్ర ప్రభావం పడింది. బుధవారం నమీబియాతో జరిగే మ్యాచ్‌లో పాకిస్తాన్ తప్పనిసరిగా గెలిస్తేనే 'సూపర్--8' దశకు అర్హత సాధిస్తుంది. పాకిస్తాన్ ఓడిపోతే అమెరికా 'సూపర్--8'కు చేరుతుంది.



### అభిశేక్ మళ్లీ డకౌట్...

పార్ట్ టైమ్ స్పిన్నర్ సల్మాన్ వేసిన తొలి ఓవర్లో వరుసగా మూడు బంతులు పరుగు తీయలేకపోయిన అభిశేక్ శర్మ (0) తర్వాతి బంతికి భారీ షాట్‌కు ప్రయతి?నంచి వెనుదిరిగాడు. టోర్నీలో అతనికి ఇది వరుసగా రెండో డకౌట్. అయితే ఇషాన్ చెలరేగిపోవడంతో జట్టు దూసుకుపోయింది. షాహీన్ అఫ్రిది ఓవర్లో వరుసగా 6, 4 కొట్టిన అతను అబ్రార్ ఓవర్లోనూ 6, 4 కొట్టాడు. పవర్‌ప్లేలో భారత్ 52 పరుగులు చేసింది. అనంతరం అబ్రార్ ఓవర్లో వరుసగా మూడు ఫోర్లు కొట్టిన ఇషాన్ 27 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత కూడా దూకుడుగా ఆడిన ఇషాన్‌ను ఎట్టకేలకు 9వ ఓవర్లో పాక్ అవుట్ చేయగలిగింది. ఆ సమయంలో భారత్ స్కోరు 88 అయితే ఇషాన్ ఒక్కడే 76 బాదడం విశేషం! మరోవైపు తిలక్ వర్మ (24 బంతుల్లో 25; 2 ఫోర్లు, 1 సిక్స్) ఇన్నింగ్స్ కాస్త తడబడుతూనే సాగింది. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ అతను ఒకే స్కోరు (25) చేశాడు. తిలక్, పాండ్యా (0)లను అయూబ్ వరుస బంతుల్లో అవుట్ చేశాడు. ఈ దశలో సూర్య, శివమ్ దూబే (17 బంతుల్లో 27 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) కూడా పిచ్ అనుకూలంగా లేకపోవడంతో జాగ్రత్తగా ఆడారు. ఐదో వికెట్‌కు వీరిద్దరు 38 పరుగులు జోడించేందుకు 34 బంతులు పట్టాయి. అఫ్రిది వేసిన చివరి ఓవర్లో దూబే, రింకూ సింగ్ (11 నాటౌట్) కలిసి 2 ఫోర్లు, సిక్స్‌తో 16 పరుగులు రాబట్టారు. భిన్నమైన యాక్షన్‌తో తీవ్ర చర్చను రేకెత్తించిన ఉస్మాన్ తారిఖ్ (1/24) 2 ఫోర్లు మాత్రమే ఇచ్చి అందరికంటే మెరుగైన బౌలింగ్ ప్రదర్శన చేశాడు.

### ఉస్మాన్ ఖాన్ మినహా...

తొలి ఓవర్ నాలుగో బంతికి ఫర్హాన్ (0) అవుట్ కావడంతో మొదలైన పాక్ పతనం వేగంగా సాగింది. బుమ్రా వేసిన తర్వాతి ఓవర్లో అయూబ్ (6), సల్మాన్ (4) వెనుదిరగ్గా, అక్షర్ తన తొలి ఓవర్లోనే బాబర్ ఆజమ్ (5)ను బౌల్డ్ చేశాడు. పవర్‌ప్లేలో జట్టు స్కోరు 38/4కు చేరింది. ఉస్మాన్ ఒక్కడే కాస్త పోరాడుతూ కొన్ని చక్కటి షాట్లు ఆడాడు. అయితే 57 బంతుల్లో 103 పరుగులు చేయాల్సిన స్థితిలో ఉస్మాన్‌ను అక్షర్ అవుట్ చేయడంతో పాక్ గెలుపు ఆశలు కోల్పోయింది. చివర్లో షాహిన్ అఫ్రిది (19 బంతుల్లో 23 నాటౌట్; 2 ఫోర్లు, 1 సిక్స్) కొన్ని పరుగులు సాధించినా లాభం లేకపోయింది. గత మ్యాచ్ ఆడిన తుది జట్టులో భారత్ రెండు మార్పులు చేసింది. అనారోగ్యం నుంచి కోలుకున్న అభిశేక్...సామ్సన్ స్థానంలో రాగా, అర్ఈ?షదీప్‌కు బదులుగా అదనపు స్పిన్నర్ కుల్దీప్‌ను మేనేజ్‌మెంట్ ఎంచుకుంది.

### స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: ఇషాన్ కిషన్ (బి) అయూబ్ 77; అభిశేక్ (సి) అఫ్రిది (బి) సల్మాన్ 0; తిలక్ (ఎల్బీ) (బి) అయూబ్ 25; సూర్యకుమార్ (సి) అయూబ్ (బి) తారిఖ్ 32; పాండ్యా (సి) బాబర్ (బి) అయూబ్ 0; దూబే (రనౌట్) 27; రింకూ (నాటౌట్) 11; అక్షర్ (సి) అయూబ్ (బి) అఫ్రిది 0; ఎక్స్‌ట్రాలు 3; మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 175.

వికెట్ల పతనం: 1-1, 2-88, 3-126, 4-126, 5-159, 6-175, 7-175.

బౌలింగ్: సల్మాన్ 2-0-10-1, షాహిన్ అఫ్రిది 2-0-31-1, సయీమ్ అయూబ్ 4-0-25-3, అబ్రార్ 3-0-38-0, షాదాబ్ 1-0-17-0, నవాజ్ 4-0-28-0, తారిఖ్ 4-0-24-1.

పాకిస్తాన్ ఇన్నింగ్స్: ఫర్హాన్ (సి) రింకూ (బి) పాండ్యా 0; అయూబ్ (ఎల్బీ) (బి) బుమ్రా 6; సల్మాన్ (సి) పాండ్యా (బి) బుమ్రా 4; బాబర్ (బి) అక్షర్ 5; ఉస్మాన్ (స్టంప్డ్) ఇషాన్ కిషన్ (బి) అక్షర్ 44; షాదాబ్ (సి) దూబే (బి) తిలక్ 14; నవాజ్ (సి) దూబే (బి) కుల్దీప్ 4; ఫహీమ్ (సి) రింకూ (బి) వరుణ్ 10; అఫ్రిది (నాటౌట్) 23; అబ్రార్ (ఎల్బీ) (బి) వరుణ్ 0; తారిఖ్ (బి) పాండ్యా 0; ఎక్స్‌ట్రాలు 4; మొత్తం (18 ఓవర్లలో ఆలౌట్) 114.

వికెట్ల పతనం: 1-0, 2-6, 3-13, 4-34, 5-73, 6-78, 7-78, 8-97, 9-97, 10-114.

బౌలింగ్: పాండ్యా 3-1-16-2, బుమ్రా 2-0-17-2, అక్షర్ 4-0-29-2, వరుణ్ 3-0-17-2, కుల్దీప్ 3-0-14-1, తిలక్ 2-0-11-1, రింకూ 1-0-9-0.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620